మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల	మంగళవారం	20.10.2026	సంపుటి : 01	సంచిక : 291	పేజీలు : 12	వెల : 2/-
RAJANNA SIRICILLA	TUESDAY	20.10.2026	Volume : 01	Issue :291	Pages : 12	Cost : 2/-

Wanted Reporters
తెలుగు రాష్ట్రాల్లో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph:9440032006

పాఠకులకు ప్రకటనకర్తలు
శ్రేయోభిలాషులకు
విజయ దశమి
శుభాకాంక్షలు

నేడు దసరా పర్వదినం సందర్భంగా
పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు
(21 అక్టోబర్ బుధవారం) సంచిక వెలువడదు ..
(పునర్దర్శనం గురువారం) ఎడిటర్

పారిశ్రామికాభివృద్ధికి

శాంతిభద్రతలే కీలకం!

- ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానం కావాలి
- ఫ్యూచర్ సిటీలో పోలీస్ కమిషనరేట్ ప్రారంభం
- రూ.200 కోట్లతో ఎన్ఐయూఎం నూతన ప్రాంగణం
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్,అక్టోబర్ 19 : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణే ప్రధానమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ విధానాల్లో చిత్తశుద్ధి, ఆధునిక పోలీసు వ్యవస్థ సమర్థంగా పనిచేస్తేనే ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించగలమని తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పనిచేస్తోందని పేర్కొన్నారు.సోమవారం భారత్ ఫ్యూచర్ సిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, వేగవంతమైన పోలీసు సేవలు అందించడమే కమిషనరేట్ ప్రధాన లక్ష్యమని వివరించారు. **ఆధునిక సాంకేతికతతో పోలీసు సేవలు**కృత్రిమ మేధ, సైబర్ నేరాల దర్యాప్తు, డిజిటల్ ఆధారాల విశ్లేషణ, మహిళల భద్రత వంటి అంశాలపై మిగతా2లో...

ఎల్‌నినోపై అప్రమత్తంగా

ఉండాలి!

- తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు
- అక్రమ నీటి మోటార్ల తొలగింపు.. తాగునీటి అవసరాలకే బోరుబావుల అనుమతులు

హైదరాబాద్,అక్టోబర్ 19 : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీరు, విద్యుత్ కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. జిల్లాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంపై సోమవారం సీనియర్

మిగతా2లో...

ప్రాణహిత జలాల కోసం కవిత పోరుబాట!

వివరాలు 2లో

అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక దసరా

- ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 19 : అధర్మంపై ధర్మం, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, మిగతా2లో...



కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలి

- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

2లో

కేసీఆర్ ఫామ్‌హౌస్ వివాదం..

ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ నోటీసులు!

కొండపోచమ్మ సాగర్ నీటి మళ్లింపుపై ఆరోపణలు

సామాజిక మాధ్యమాల్లో పోస్టులు తొలగించాలని డిమాండ్

2లో

2లో

సింగరేణి అధికారులకు వేతనాల పెంపు.. దసరా కానుక!

- 1,800 మంది అధికారులకు ప్రయోజనం.. అక్టోబర్ జీతాల నుంచే అమలు

ప్రజావాణి
తెలుగు డైలీ

ఉక్రెయిన్‌తో ఘర్షణకు చెక్!

మాస్కో,అక్టోబర్ 19 :
రష్యాఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకున్నట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించా యి. ఉక్రెయిన్‌తో వివాదంపై చర్చించి, రష్యాకు అనుకూలమైన శాంతి ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో వచ్చే నెలలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో త్రైపాక్షిక సమావేశం నిర్వహించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదించినట్లు సమాచారం.అక్టోబర్ 9న ట్రంప్‌తో జరిగిన ఫోన్ సంభాషణలో పుతిన్ ఈ ఆలోచనను ప్రస్తావించినట్లు నివేదిక పేర్కొంది. నవంబర్ 18, 19 తేదీల్లో చైనాలోని షెన్‌జెన్‌లో జరగనున్న ఆసియాపసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు సందర్భంగా ఈ చర్చలు నిర్వహించే అవకాశాన్ని రష్యా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అయితే, ఈ సమావేశానికి ట్రంప్ ఇంకా అధికారికంగా అంగీకరించలేదు. చైనా కూడా ట్రంప్ పాల్గొంటే అభ్యంతరం ఉండబోదని సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం.ఈ ప్రతిపాదనపై ఉక్రెయిన్, అమెరికాయూరోపియన్ దేశాల మిత్రపక్షాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా శాంతి చర్చల్లో ఉక్రెయిన్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.మరోవైపు, రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల్లో గణనీయమైన పురోగతి సాధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు.
అయితే, త్రైపాక్షిక సమావేశం ఖరారైందా, దాని ద్వారా ఒప్పందం కుదురుతుందా అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

కేసీఆర్ ఫామ్‌హౌస్ వివాదం..

హైదరాబాద్, 19 : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫామ్‌హౌస్‌కు కొండపోచమ్మ సాగర్ నీటిని మళ్లించారంటూ వస్తున్న ఆరోపణలపై రాజకీయ వివాదం ముదురుతోంది. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణలకు బీఆర్ఎస్ న్యాయ విభాగం నోటీసులు జారీ చేసింది.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, న్యాయ విభాగం ఇన్‌ఛార్జి సోమ భరత్ కుమార్ ఈ నోటీసులు పంపించినట్లు సమాచారం. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఇప్పటికే ఓ తెలుగు దినపత్రిక యాజ మాన్యానికి, సంపాదకుడికి నోటీసులు పంపించినట్లు పార్టీ వెల్లడిం చింది.సంబంధిత ఆరోపణలతో తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో చేసిన పోస్టులను వెంటనే, బేషరతుగా తొలగించాలని, ఆరోపణలను ఉపసం హరించుకో వాలని ముగ్గురు కాంగ్రెస్ నేతలను బీఆర్ఎస్ న్యాయ విభాగం కోరింది. సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించ బోమని హెచ్చరించింది.నోటీసులకు స్పందించక పోతే పరువునష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేసింది. కాంగ్రెస్ నేతల స్పందన, ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు తదుపరి పరిణామాల్లో కీలకం కానున్నాయి.

పారిశ్రామికాభివృద్ధికి శాంతిభద్రతలే కీలకం!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని సీఎం తెలిపారు. ఇప్పటికే 210 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది కృత్రిమ మేధ వినియోగంపై ప్రత్యేక శిక్షణ పూర్తి చేశారని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ విస్తరణకు అనుగుణంగా పోలీసు జోన్లు, డివిజన్లు, మహిళా పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

రూ.200 కోట్లతో ఎన్ఐయూఎం ప్రాంగణం భారత్ ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాల స్థలంలో సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఎన్ఐయూఎం నూతన ప్రాంగణాన్ని నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. 2028 జూన్ 2 నాటికి నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యావరణహితంగా, నెట్‌జీరో లక్ష్యంతో ఈ ప్రాంగణాన్ని రూపొందించనున్నారు. భవనాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు, సౌరశక్తితో నీటిని వేడి చేసే సదుపాయాలు, ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయనున్నారు.

పట్టణ పాలనపై పరిశోధనలు.. అధికారులకు శిక్షణ ఈ ప్రాంగణంలో పట్టణ పాలన, ఆర్థిక వనరుల సమీకరణ, మౌలిక సదుపాయాలు, పట్టణ రవాణా, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు తదితర అంశాలపై పరిశోధనలు చేపట్టనున్నారు. కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు సామర్థ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. శిక్షణార్థులు, పరిశోధకులు, నిపుణుల కోసం 122 నివాస గదులను నిర్మించనున్నారు. ఎన్ఐయూఎం ఇప్పటివరకు 6,000 మందికి పైగా ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ అందించిందని సీఎం తెలిపారు. పట్టణాల అభివృద్ధి, ప్రణాళికల రూపకల్పన, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి రంగాల్లో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026' ఏర్పాట్లను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు హాజరయ్యేలా అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు చేయాలని సూచించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, నిర్దేశిత గడువుకు ముందే పనులు పూర్తి చేయాలని, నవంబర్ నెలాఖరులోగా సమ్మిట్ ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. తెలంగాణలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం, పారిశ్రామికాభివృద్ధికి భరోసా ఇవ్వడం, ఆధునిక పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షణీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం వివరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి!

(మొదటి పేజీ తరువాయి)

ఐఏఎస్ అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో పరిస్థితులను సమీక్షించారు.రాష్ట్రంలో వ్యవసాయ, గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా కొనసాగుతోందని, పరిశ్రమలకు విద్యుత్ కోతలు విధించడం లేదని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు. అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదాద్రి థర్మల్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక నిఘా స్థానిక నీటి వనరుల నుంచి అక్రమంగా మోటార్లతో నీటిని తోడటం వల్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడుతోందని అధికారులు వివరించారు. హైదరాబాద్‌లో నల్లాలకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడే వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హైడ్రా తదితర సంస్థల సహకారంతో అక్రమ మోటార్లను తొలగిస్తున్నట్లు వెల్లడించారు.

తాగునీటి అవసరాలకే బోరుబావుల తవ్వకాలు హైదరాబాద్‌లో నిబంధనల ప్రకారం తాగునీటి అవసరాలకే కొత్త బోరుబావుల తవ్వకాలకు అనుమతించాలని అధికారులు స్పష్టం చేశారు. నిర్మాణ పనుల కోసం కొత్త బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వవద్దని సూచించారు. ఇప్పటికే ఉన్న బోరుబావులను తాగునీటి అవసరాల కోసం మరింత లోతుగా తవ్వేందుకు నిబంధనల మేరకు అనుమతిస్తామని తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణ పనులకు శుద్ధి చేసిన మురుగునీటిని ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు.రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల మట్టం తగ్గుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇతర జిల్లాల్లోనూ తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎల్‌నినో ప్రభావంపై త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించడంతో పాటు మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ప్రాణహిత జలాల కోసం కవిత పోరుబాట!

నవంబర్ నెలాఖరులోగా కాఫర్
డ్యాం పనులు ప్రారంభించాలి
కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కవిత డిమాండ్

కన్నెపల్లి,అక్టోబర్ 19: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కాఫర్ డ్యాం నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరులోగా ప్రారంభించాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాణహిత నది నీటిని రైతులకు ఉపయోగపడేలా మళ్లించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత, అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజీ సమస్యను సాకుగా చూపకుండా రైతులకు సాగునీరు అందించే ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు. సుమారు రూ.25 కోట్లతో నెలన్నర రోజుల్లో కాఫర్ డ్యాం పనులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వం నవంబర్ నెలాఖరులోగా పనులు ప్రారంభించకపోతే కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేపడతామని కవిత హెచ్చరించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించి, సాగునీటి కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

యెమెన్‌లో హౌతీల క్షిపణి దాడి.. 53 మంది మృతి!

(మొదటి పేజీ తరువాయి)

యెమెన్‌లో ప్రభుత్వ బలగాలు, హౌతీ తిరుగుబాటుదారుల మధ్య ఇటీవలి కాలంలో ఘర్షణలు తీవ్రతరమయ్యాయి. గతంలో కొనసాగిన కాల్పుల విరమణ ఒప్పందం విచ్ఛిన్నం కావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. తాజా దాడితో ప్రాంతంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి.

అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక దసరా

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.దసరా పండుగ ధైర్యం, ధర్మం, సత్యం, ఐక్యత, ఆత్మవిశ్వాసం వంటి విలువలను నేర్పుతుందని సీఎం పేర్కొన్నారు. అహంకారం, అసూయ, ద్వేషం, అన్యాయం వంటి ప్రతికూల భావాలను విడిచిపెట్టి ప్రేమ, కరుణ, సోదరభావం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిషాసురుడిపై దుర్గాదేవి సాధించిన విజయం, రావణుడిపై శ్రీరాముడి గెలుపు ధర్మానికి ఉన్న శక్తిని చాటిచెబుతాయని తెలిపారు. తెలంగాణలో జమ్మిచెట్టును పూజించడం, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు అందించి ఆశీర్వాదాలు తీసుకోవడం వంటి సంప్రదాయాలు ప్రకృతిని గౌరవించడం, పెద్దలను ఆదరించడం నేర్పుతాయని పేర్కొన్నారు.ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందం, సంతోషం, ఐశ్వర్యం నింపాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అభివృద్ధి, విజయాలు కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలి

- ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి,అక్టోబర్19 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రజలందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. సోమవారం తన సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా పండుగ సందేశాన్ని అందించారు.రైతుల శ్రమకు తగిన ఫలితం అందించడం, మహిళలకు సాధికారత కల్పించడం, యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి జగన్మాత ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దీవెనలతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రజలందరికీ మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎల్‌నినో పరిస్థితులపై అధ్యయనానికి కేబినెట్ ఉపసంఘం

హైదరాబాద్:అక్టోబర్ 19 : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను సమీక్షించి, వాటిని ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలను సూచించేందుకు తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షత వహించనున్నారు. సభ్యులుగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దాసరి అనసూయ (సీతక్క), వాకిటి శ్రీహరి వ్యవహరించనున్నారు.ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, తాగునీటి కొరత, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ప్రభావాన్ని అంచనా వేయడం, ముందస్తు చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సింగరేణి అధికారులకు వేతనాల పెంపు.. దసరా కానుక!

హైదరాబాద్,అక్టోబర్ 19: సింగరేణి అధికారులకు ప్రభుత్వం దసరా కానుక అందించింది. కోల్‌ఇండియా తరహాలో ఎగ్జిక్యూటివ్ క్యాడర్ ఈ-1 నుంచి ఈ-7 వరకు పనిచేస్తున్న సుమారు 1,800 మంది అధికారులకు వేతన సవరణ చేస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి పర్సనల్ డైరెక్టర్ గౌతమ్ పోట్రు సోమవారం ఈ ఉత్తర్వులు విడుదల చేశా రు. సవరించిన ప్రాథమిక వేతనాలు 2017 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు పరిగణిం చనుండగా, ఆర్థిక ప్రయోజనాలు 2026 సెప్టెంబర్ 25 నుంచి వర్తించనున్నాయి. పెరిగిన వేతనా లను అక్టోబర్ నెల జీతాల నుంచే చెల్లించనున్నారు. కొత్త వేతన స్కేల్ ప్రకారం ఈ-1 క్యాడర్ ప్రాథ మిక వేతనం రూ.40 వేల నుంచి రూ.60 వేలకు, ఈ-2 క్యాడర్ రూ.50 వేల నుంచి రూ.70 వేలకు, ఈ-3 క్యాడర్ రూ.60 వేల నుంచి రూ.80 వేలకు, ఈ-4 క్యాడర్ రూ.70 వేల నుంచి రూ.90 వేలకు, ఈ-5 క్యాడర్ రూ.80 వేల నుంచి రూ.లక్షకు, ఈ-6 క్యాడర్ రూ.90 వేల నుంచి రూ.1.20 లక్షలకు పెరగనుంది. ఈ నిర్ణయంతో సింగరేణి అధికారులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరనుంది.

భూ వివాదాల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భూముల వివరాల్లో ఉన్న లోపాలను సరిచేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.భూముల పునఃసర్వే ద్వారా దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నారాయణపురం గ్రామంలో 906 మంది రైతులకు 1,600 ఎకరాలకు పైగా భూమిపై హక్కులు కల్పించినట్లు వివరించారు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల పరిధిలో 15 గ్రామాలకు చెందిన 2,400 మంది రైతులకు 3,450 ఎకరాలకు సంబంధించి భూమి హక్కు పత్రాలు అందించినట్లు తెలిపారు.రైతులకు బ్యాంకు రుణాలు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా భూమి రికార్డులను క్రమబద్ధీకరించాలని అధికారులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

ఇప్పాయిపల్లిలో ఘనంగా సామూహిక కుంకుమార్చన

పరిగి /కుల్కచర్ల అక్టోబర్ 19(ప్రజావాణి)వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన ఏంకంటి నరసమ్మ బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. నంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చనలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం, పండుగ శోభ సంతరించుకుంది.

హాజరైన ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బొలుసని భీమిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేరి

రాంరెడ్డి, కృష్ణారెడ్డి దొర, కుల్కచర్ల ప్రభుత్వ వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్, స్థానిక సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, ఉప సర్పంచ్ వడ్డే లక్ష్మమ్మ వెంకటయ్య పాల్గొన్నారు.

అలాగే మాజీ ఎంపీటీసీలు మాలే కృష్ణయ్య గౌడ్, ఆనందం పట్లోళ్ల వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, కుమ్మరి స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, కుల్కచర్ల మాజీ

కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, అచ్చనోళ్ల శ్రీనివాస్ గౌడ్, బాల్ రెడ్డి, జి. ఆనంద్, రఘుగౌడ్, నీల రాఘవేందర్, మధు, జగన్, శ్రీనివాస్, మల్లేష్, బాలయ్య, రామచంద్రయ్య, శంకర్, గ్రామ ఉద్యోగ బృందం, వివిధ పార్టీల నాయకులు, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

- కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలి
- కేజీకేఎస్ 69వ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్

కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రజావాణి):కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో సంఘం 69వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి మంద నాగేశ్వరరావు, పెద్దగౌడ్ అర్వపల్లి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండం కరుణాకర్ సంఘం జెండాను ఆవిష్కరించారు.

గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించొద్దు

1957 అక్టోబర్ 19న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గార్లలో ఏర్పాటైన కల్లుగీత కార్మిక సంఘం అనేక పోరాటాలు నిర్వహించి పలు విజయాలు సాధించిందని కొండం కరుణాకర్ గుర్తుచేశారు. అయినప్పటికీ గీత కార్మికుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని, ప్రభుత్వాలు వారి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.రాష్ట్ర బడ్జెట్‌లో కల్లుగీత కార్పొరేషన్‌కు రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతం రూ.2 వేలుగా ఉన్న గీత కార్మికుల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాలని, ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచడంతోపాటు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. 50 ఏళ్లు నిండిన గీత కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నీరా పరిశ్రమలను ఏర్పాటు చేయాలి

నీరా, తాటి ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. నందనవనం ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, నెక్లెస్ రోడ్డులో మూసివేసిన నీరా కేఫ్‌ను వెంటనే పునఃప్రారంభించాలని కోరారు. కల్లుగీత సొసైటీలను బలోపేతం చేసి క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించాలని, సొసైటీ సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించి, గీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని అన్నారు. కల్లులోని పోషక విలువలు, ఔషధ గుణాలపై ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మద్యం దుకాణాల్లో 25 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి, ఆ అవకాశాన్ని గీత కార్మిక సొసైటీలకే కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, కల్లు దుకాణాలపై ఎక్సైజ్ దాడులను అరికట్టి గీత కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బుల్లికొండ పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి మల్ల వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి బోడపట్ల శ్రీను, అర్వపల్లి వెంకటేశ్వర్లు, అర్వపల్లి వెంకన్న, పెద్ద వెంకటేశ్వర్లు, అర్వపల్లి కృష్ణమూర్తి, మంద రాంబాబు, పరసగాని వీరబాబు, మంద నాగేశ్వరరావు, అర్వపల్లి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు

- లైసెన్సులు లేని టపాసుల దుకాణాలపై ఫైర్ సేఫ్టీ తనిఖీలు
- ఎస్ఐ సుబ్బారామిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో తనిఖీలు.. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు

నేరేడుచర్ల, ప్రజావాణి బ్యూరో అక్టోబర్ 19నేరేడుచర్ల మున్సిపాలిటీలో దసరా పండుగ సందర్భంగా జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలపై ఫైర్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించారు. లైసెన్సులు లేకుండా టపాసుల విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీ ఎస్ఐ సుబ్బారామిరెడ్డి తన సిబ్బందితో కలిసి నేరేడుచర్లలో తనిఖీలు నిర్వహించారు.

అనుమతులు లేకుండానే విక్రయాలా

నేరేడుచర్లలో బాణసంచా దుకాణాలకు సంబంధించి ఫైర్ శాఖ నుంచి లైసెన్సులు జారీ కాలేదని గతంలో వివరణ కోరినప్పుడు సంబంధిత అధికారి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జనావాసాల మధ్య టపాసుల విక్రయాలు ఎలా జరుగుతున్నాయనే ప్రశ్నలు తలెత్తాయి. తాజాగా ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టడంతో

దుకాణాల అనుమతులు, భద్రతా ఏర్పాట్ల అంశం మరోసారి చర్చనీయాంశమైంది.

ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలి

బాణసంచా విక్రయాల సమయంలో అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉన్నందున నిబంధనల ప్రకారం భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలి. జనావాసాల మధ్య దుకాణాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో పరిసర ప్రాంతాల ప్రజల భద్రతపై ఆందోళ

నలు వ్యక్తమవుతున్నాయి.ఫైర్ సేఫ్టీ అధికారుల తనిఖీలతో పాటు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ తదితర సంబంధిత శాఖల అధికారులు కూడా దుకాణాల అనుమతులు, లైసెన్సులు, భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీరాంనగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

శేరిలింగంపల్లి, అక్టోబర్19(మన సమగ్ర ప్రజావాణి):-అభయాంజనేయ స్వామి దేవాలయం మరియు శ్రీరాంనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల్లో శ్రీరాంనగర్ డివిజన్ (బిఆర్ఎస్) పార్టీ ఇన్‌ఛార్జ్ సానె విజయ్ కుమార్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ,ముఖ్యంగా శ్రీరాంనగర్ డివిజన్ ప్రజలందరికీ వారు హృదయపూర్వక దసరా మరియు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక

ప్రతీక అయిన బతుకమ్మ తల్లి దీవెనలు, దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంనగర్ కాలనీ అధ్యక్షులు బట్టి బాలగౌడ్,జనరల్ సెక్రటరీ దిడ్డిగం రాజేందర్ గుప్తా,వర్కింగ్ ప్రెసిడెంట్ రవికిరణ్,ఆలయ జనరల్ సెక్రటరీ రంజిత్ సాగర్,కాలనీ వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, అబ్దుల్ నబీ,సలహాదారులు (అడ్వైజర్లు) పోరెడ్డి కొండల్ రెడ్డి,దుర్గయ్య, నరసింహాచారి,హరి,నాగరాజు గుప్తా, ప్రసాద్ తదితరులతో పాటు కాలనీవాసులు,ఆలయ కమిటీ సభ్యులు మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మంచాల గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

- మంచాల గ్రామంలో విశ్వకర్మ యూత్, కురుమ సంఘం, చండీశ్వర యూత్, మణికంఠ యూత్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు .

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంచాల మండలం అక్టోబర్ 19 (ప్రజావాణి) : మహిళలు, చిన్నారులు వివిధ రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడుతూ మహిళలు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరమ్మ ఆశీస్సులతో మంచాల గ్రామం ప్రజలు సుభిక్షంగా ఉండాలని. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మహిళలు, చిన్నారులు ప్రార్థించారు.ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని గౌరమ్మకు పూజలు చేశారు. బతుకమ్మకు వీడ్కోలు చెప్పారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

శ్రీ దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ నియోజకవర్గం:-(ప్రజావాణి) ఇంచార్జ్ మదు సుదన్ నారాయణఖేడ్ పట్టణం మంగళ్ పేట్ లోనీ దుర్గామాత ఆలయంలో మరియు వెంకటాపూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన శ్రీ దుర్గా మాత అమ్మవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ బక్షిరామ్ మండల యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు కేశన్న, సత్యం సెట్ సాయిలు, మల్గొండ, అల్లమయ్య,జ్ఞానేశ్వర్ ముదిరాజు, పండరి, లింగయ్య, చింటూ, నాని, రాహుల్ తదితరులు ఉన్నారు.

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ -- భవానీ మాత ఆలయ పూజా కార్యక్రమంలో పాల్గొన్న

- జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్

ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 19 సంగారెడ్డి జిల్లాభక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఆలయ పూజా కార్యక్రమం కల్హేర్ మండలం కృష్ణాపూర్ మెట్టికుంట తాండలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ -- భవానీ మాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ పాల్గొని అమ్మవారిని, సంత్ సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించగా, తాండవాసులు, గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు, భవానీ మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, తాండ నాయకులు, పెద్దలు, తాండవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.జై సంత్ సేవాలాల్ మహారాజ్ జై భవానీ మాత! ప్రజాసేవే లక్ష్యంగా... ప్రజలతోనే జీ ఎం ఆర్ ప్రయాణం!

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

- సంబంధిత అధికారులకు కలెక్టరే ట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ ఆదేశం

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, అక్టోబర్ 19:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

వృద్ధాప్యంలో ఆదుకోవడం లేదని వృద్ధురాలి అర్జీ

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ చాంద్ బీ తన వృద్ధాప్యంలో కుమారులు, కుమార్తె తన బాగోగులు పట్టించుకోవడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఏవో బండి ప్రకాష్, సంబంధిత సంక్షేమ శాఖ అధికారికి అర్జీని పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఖాళీ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు

రామగుండం మండలం గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన కొమ్మ చందు యాదవ్ తనకు సంబంధించిన సమస్యను ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు కేసులో ఉన్న ఇంటి నంబర్ 7-1-166/1 పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని జంగిలి రాజిరెడ్డి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపిస్తూ దరఖాస్తు సమర్పించారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రామగుండం తహసీల్దార్‌కు అర్జీని పంపించారు.

పత్తి పంట నష్టంపై విచారణ జరపాలని వినతి

జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన కుంటూరి రాజయ్య తన రెండెకరాల 20 గుంటల పత్తి పంటకు ఎస్కే రెడ్డి కంపెనీకి చెందిన బయో పెస్టిసైడ్ పిచికారీ చేసిన అనంతరం పంట దెబ్బతిన్నదని ఫిర్యాదు చేశారు. పంట నష్టంపై విచారణ జరిపించి, తనకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఏవో, జిల్లా వ్యవసాయ అధికారికి దరఖాస్తును పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఈ సందర్భంగా బండి ప్రకాష్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ పవన్ కుమార్, ఈ సెక్షన్ పర్యవేక్షకులు విజయ్, సి సెక్షన్ పర్యవేక్షకులు కోటేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతి.. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

- జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్

ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 19 సంగారెడ్డి జిల్లాసంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల కేంద్రంలో కొద్ది రోజుల క్రితం జరిగిన విషాదకర ఘటనలో ప్రమాదవశాత్తు చెరువులో పడి ఒకే కుటుంబానికి చెందిన మటూరు నరసింహ రెడ్డి, కృష్ణవేణి, సంగమేశ్వర రెడ్డి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ హృదయ విదారక ఘటనతో ఆ కుటుంబంలో నెలకొన్న విషాదాన్ని తెలుసుకున్న జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి మనోధైర్యం అవసరమని మచ్చేందర్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన సానుభూతిని తెలియజేశారు.ప్రజలకు కష్టసమయాల్లో అండగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న జీ ఎం ఆర్ ఫౌండేషన్ తరఫున బాధిత కుటుంబాన్ని పరామర్శించడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ పరామర్శ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సాగర సంగం గౌరవ అధ్యక్షులు, కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, మానూర్ సర్పంచ్ సిద్దారెడ్డి, రానాపూర్ సర్పంచ్ సంగారెడ్డి, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్,పీరెడ్డి, రాంరెడ్డి,మారుతి, మాణిక్రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, విఠల్ రెడ్డి,నరసింహ రెడ్డి, నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

- కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషితో పంచాయతీ రాజ్ రహదారుల నిర్మాణానికి రూ.174.325 కోట్లు మంజూరు.

హుజూర్నగర్ అక్టోబర్ 19 (ప్రజావాణి)సూర్యాపేట జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల ప్రత్యేక చొరవ, కృషి తో రెండు నియోజకవర్గాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ 174 కోట్ల 32 లక్షల 50 వేల నిధులను మంజూరు చేసింది.దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు మారుమూల గ్రామాలు, గిరిజన తండాలను ప్రధాన రహదారులతో అనుసంధానం జరగనుంది.13 మండలాల్లో 54 పనుల ద్వారా 156.95 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయి.

2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఆర్ఆర్ పథకం కింద ఈ పనులను చేపట్టేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిశోర్ జీవో లు 558, 559 జారీ చేశారు.

కోదాడనియోజకవర్గంలోని 6 మండలాల్లో 9 రహదారి పనులకు రూ.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 25.40 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాల్లో 45 రహదారుల నిర్మాణానికి రూ.144.325 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 131.55 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కోదాడ నియోజక వర్గంలో మండలాల వారీగా మంజూరైన పనులు:

అనంతగిరి మండలంలో...మీట్యా తండా నుంచి వసంతాపురం సీఏడీ రోడ్డు వరకు 1.10 కిలోమీటర్లకు రూ.1.30 కోట్లు, పాలారం నుంచి పాలేరు వాగు వరకు 1.30 కిలోమీటర్ల రహదారికి రూ.1.50 కోట్లు మంజూరయ్యాయి.

చిలుకూరు మండలంలో...

శివాజీ ఫీల్డ్స్ నుంచి హుజూర్‌నగర్ ఆర్అండ్‌బీ రోడ్డు మీదుగా హనుమాన్ ఆలయం, జానకీనగర్ తండా వరకు 2 కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, చిలుకూరు నుంచి ఆర్లగూడెం వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు కేటాయించారు.

కోదాడ మండలం లో...

కూచిపూడి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కాపుగల్లు మీదుగా మాతంగమ్మ చెరువు వరకు కిలోమీటరు రహదారి అభివృద్ధికి రూ.1.30 కోట్లు మంజూరయ్యాయి.

మునగాల మండలంలో...

కలకోవ నుంచి నారాయణగూడెం వరకు 3 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.3.45 కోట్లు మంజూరయ్యాయి.

మోతె మండలంలో... నామవరం నుంచి తిమ్మాపురం వరకు 5 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.5.75 కోట్లు కేటాయించారు.

నడిగూడెం మండలంలో...

వల్లాపురం నుంచి శ్రీరంగాపురం వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు,సిరిపురం--వల్లాపురం బీటీ రోడ్డు నుంచి శ్రీరంగాపురం వరకు 4.20 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు మంజూరయ్యాయి.

హుజూర్ నగర్ నియోజక వర్గంలో మండలాల వారీగా మంజూరైన పనులు:

చింతలపాలెం మండలంలో...

శోభనాద్రిగూడెం ఆర్అండ్‌బీ సెంటర్ నుంచి అడ్లూరు--పీక్లానాయక్ తండా రోడ్డు మీదుగా పాత పీక్లానాయక్ తండా వరకు 2.50 కిలోమీటర్లకు రూ.2.65 కోట్లు, చింతలపాలెం నుంచి చింత్రియాల ఆర్అండ్‌బీ రోడ్డు మీదుగా కొత్తగూడెం తండా వరకు 0.35 కిలోమీటర్లకు రూ.38 లక్షలు మంజూరయ్యాయి.

హుజూర్‌నగర్ మండలంలో...

బూరుగడ్డ నుంచి హుజూర్‌నగర్ వరకు 4 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.20 కోట్లు, బూరుగడ్డ నుంచి కొత్త మంగాపురం మీదుగా గౌండ్లగడ్డ వరకు 4.50 కిలోమీటర్ల మెటల్ రోడ్డుకు రూ.3.225 కోట్లు, బూరుగడ్డ నక్కగండి నుంచి బేతవోలు వరకు 5 కిలోమీటర్లకు రూ.5.30 కోట్లు, మర్రిగూడెం నుంచి బూరుగడ్డ వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.60 కోట్లు మంజూరయ్యాయి.

మఠంపల్లి మండలంలో...

హనుమంతులగూడెం నుంచి చెన్నాయిపాలెం వరకు 4 కిలోమీటర్లకు రూ.5.20 కోట్లు, యాతవాకిళ్ల నుంచి అల్లీపురం వరకు 5 కిలోమీటర్లకు రూ.5.20 కోట్లు, పెదవీడు - అవిరేనికుంట తండా రోడ్డు నుంచి లాలి తండా రోడ్డు వరకు కిలోమీటరుకు రూ.1.10 కోట్లు, మంచ్యాతండా నుంచి దుబ్బలగట్టు వరకు 2 కిలోమీటర్లకు రూ.2.10 కోట్లు మంజూరయ్యాయి.

చెన్నాయిపాలెం బ్రిడ్జి నుంచి వాగొడ్డు తండా వరకు 3 కిలోమీటర్లకు రూ.3.30 కోట్లు, మంచ్యాతండా నుంచి లిఫ్ట్ రోడ్డు వరకు 3 కిలోమీటర్లకు రూ.3.20 కోట్లు, చెన్నాయిపాలెం నుంచి గుండ్లపాడు వరకు 4 కిలోమీటర్లకు రూ.4.30 కోట్లు కేటాయించారు.

అలాగే కాల్వపల్లి తండా నుంచి ఆర్ఏ మైసమ్మ దేవాలయం వరకు 4.50 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.65 కోట్లు, కాల్వపల్లి తండా నుంచి పెదవీడు వరకు 3 కిలోమీటర్లకు రూ.3.10 కోట్లు, బక్కలచ్చు తండా నుంచి వ్యవసాయ భూముల వరకు 2 కిలోమీటర్లకు రూ.2.10 కోట్లు, యాతవాకిళ్ల నుంచి చెన్నాయిపాలెం వరకు 4 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.4.20 కోట్లు మంజూరయ్యాయి.

మేళ్లచెరువు మండలంలో...

మేళ్లచెరువు రోడ్డు నుంచి ఎర్రగట్టు తండా మీదుగా ఎర్రగట్టు వరకు 6 కిలోమీటర్లకు రూ.6.20 కోట్లు, రామాపురం నుంచి కోదాడ--రేవూరు పీడబ్ల్యూడీ రోడ్డు మీదుగా యతిరాజాపురం తండా వరకు 3.90 కిలోమీటర్లకు రూ.4.10 కోట్లు మంజూరయ్యాయి.

కోదాడ--రేవూరు పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి మంగలికుంట తండా మీదుగా యతిరాజాపురం తండా వరకు 3.50 కిలోమీటర్లకు రూ.3.70 కోట్లు, వేపలమాధారం నుంచి మఠంపల్లి రోడ్డు వరకు 7 కిలోమీటర్లకు రూ.8.50 కోట్లు కేటాయించారు.

నేరేడుచర్ల మండలంలో...

దిర్శించర్ల నుంచి ఎల్‌బీ నగర్ వరకు 4 కిలోమీటర్లకు రూ.4.20 కోట్లు, మేడారం నుంచి అన్నారం వరకు 4 కిలోమీటర్లకు రూ.4.60 కోట్లు, మేడారం నుంచి దాచారం వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.70 కోట్లు, లాల్ లక్ష్మీపురం నుంచి పెంచికలదిన్నె వరకు 2.90 కిలోమీటర్లకు రూ.3 కోట్లు కేటాయించారు.

ఎల్లారం నుంచి దాచారం వరకు 3.50 కిలోమీటర్లకు రూ.3.60 కోట్లు, హుజూర్‌నగర్ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి నర్సయ్యగూడెం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.20 కోట్లు, పెంచికలదిన్నె నుంచి ఫతేపురం వరకు 0.60 కిలోమీటర్లకు రూ.70 లక్షలు మంజూరయ్యాయి.

పెంచికలదిన్నె గుడి నుంచి సోమారం వరకు 2.50 కిలోమీటర్లకు రూ.2.60 కోట్లు, సోమారం నుంచి ఉట్లపల్లి వరకు 2 కిలోమీటర్లకు రూ.2.70 కోట్లు, సోమారం నుంచి తక్కెళ్లపాడు వరకు 4 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, కల్లూరు నుంచి సోమారం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.20 కోట్లు, పాత ఫతేపురం రోడ్డు నుంచి చిల్లేపల్లి మేజర్ వరకు 0.60 కిలోమీటర్ల బీటీ రోడ్డుకు రూ.65 లక్షలు మంజూరయ్యాయి.

గరిడేపల్లి మండలంలో...

తాళ్లమల్కాపురం నుంచి జెర్రిపోతులగూడెం వరకు 4 కిలోమీటర్లకు రూ.4.80 కోట్లు, ముత్యాలనగర్ నుంచి కాచవారిగూడెం మీదుగా హుజూర్‌నగర్ బైపాస్ వరకు 3.80 కిలోమీటర్లకు రూ.4 కోట్లు, కట్టవారిగూడెం నుంచి జెర్రిపోతులగూడెం వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.55 కోట్లు కేటాయించారు.

సర్వారం నుంచి కీతవారిగూడెం వరకు 3.50 కిలోమీటర్లకు రూ.4.25 కోట్లు, సర్వారం ఎస్సీ కాలనీ నుంచి రాజుల కాలువ వరకు కిలోమీటరుకు రూ.1.10 కోట్లు, సర్వారం నుంచి తేకులవాగు వరకు 2.50 కిలోమీటర్లకు రూ.3.10 కోట్లు మంజూరయ్యాయి.

సర్వారం నుంచి లింగగిరి రోడ్డు మీదుగా జిల్లెలగడ్డ వరకు కిలోమీటరుకు రూ.1.15 కోట్లు, కొండాయి గూడెం నుంచి పర్రెడ్డిగూడెం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.40 కోట్లు, పర్రెడ్డిగూడెం సంఘ బంధం బిల్డింగ్ నుంచి సీతారాంపురం వరకు 2 కిలోమీటర్లకు రూ.2.40 కోట్లు కేటాయించారు.

పాలకీడు మండలంలో...

నర్లింగులగూడెం నుండి లిఫ్ట్ వరకు 1.80 కిలోమీటర్లకు రూ.2.30 కోట్లు, మీగడంపహాడ్ తండా నుంచి మంచ్యాతండా లిఫ్ట్ వరకు 1.50 కిలోమీటర్లకు రూ.1.70 కోట్లు, రాఘవాపురం నుంచి చెన్నాయిపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు వరకు 3.60 కిలోమీటర్లకు రూ.4.32 కోట్లు మంజూరయ్యాయి.

పల్లెలకు ప్రధాన రహదారులతో అనుసంధానం

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో మంజూరైన రహదారి పనులు పూర్తయితే గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ముఖ్యంగా గిరిజన తండాలు, మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రాకపోకలు సులభతరం కానున్నాయి.

రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, గర్భిణులు, రోగులు అత్యవసర వైద్య సేవలు పొందేందుకు ఈ రహదారులు ఉపయోగపడనున్నాయి.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల కృషితో వచ్చిన ఈ నిధులు పల్లె ప్రజల ప్రయాణాలను సులభతరం చేయడంతో పాటు కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల గ్రామీణ అభివృద్ధికి బలమైన పునాది వేయనున్నాయి.

సీఐటీయూపై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు సరికాదు.
- ఆరోపణలు నిరూపిస్తే బహిరంగ చర్చకు సిద్ధం.
- సీఐటీయూ ఆర్జీ టూ బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్.

గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి,అక్టోబరు 19సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజిరెడ్డి,యూనియన్ నాయకత్వంపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆర్జీ టూ బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ చేస్తున్న పోరాటాలను ఓర్వలేకనే కొందరు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోమవారం ఆర్జీ టూ ఏరియాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలనే లక్ష్యంతో తుమ్మల రాజిరెడ్డి నాయకత్వంలో సీఐటీయూ పలు ఉద్యమాలు చేపట్టిందని ప్రవీణ్ కుమార్ వివరించారు.కార్మికులకు కొత్త క్వార్టర్లు నిర్మించాలా...?సొంతింటి పథకం కల్పించాలా...? అనే అంశంపై బ్యాలెట్ ద్వారా అభిప్రాయ సేకరణ నిర్వహించి, కార్మికుల ఆకాంక్షలను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ అంశంపై ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి,మంత్రులకు వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.సీఐటీయూ చేసిన నిరంతర పోరాటాల ఫలితంగానే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంతింటి పథకంపై ప్రకటన చేశారని ఆయన తెలిపారు.ఈ పరిణామాన్ని కొందరు జీర్ణించుకోలేక యూనియన్ నాయకత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు.కార్మికుల ప్రయోజనాల కోసం ప్రజాప్రతినిధులతో చర్చలు జరపడాన్ని అమ్ముడుపోవడంగా చిత్రీకరించడం సరికాదన్నారు.సీఐటీయూ కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పడిందంటూ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు.ఆరోపణలు చేస్తున్న వారికి వాటిని నిరూపించే ధైర్యం ఉంటే బహిరంగంగా ప్రెస్‌మీట్ నిర్వహించి ఆధారాలతో వెల్లడించాలని సవాల్ విసిరారు.ఈ దుష్ప్రచారంపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ప్రచారానికి పాల్పడిన వారితో పాటు వాటిని సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, పరువు నష్టం దావా వేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూపై చేసే నిరాధార ఆరోపణలను కార్మికులు విశ్వసించరని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ అధ్యక్షుడు బానోతు వినయ్,ఓసీపీ త్రి పిట్ కార్యదర్శి రాంప్రసాద్, వినేష్,సాంబారావు, వకీల్‌పల్లి పిట్ కార్యదర్శి తిరుపతి,రాజశేఖర్,శ్రవణ్, రాజేష్,జగదీష్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం కావాలి

- యువత, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్‌ది నిర్లక్ష్య వైఖరి
- ఫామ్-18 ద్వారా పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి: బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, అక్టోబర్ 19 (ప్రజావాణి):వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

యువత, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటి అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గ్రూప్-1, పోలీస్ నియామకాలు, డీఎస్సీ, జీవో 46, జీవో 29 వంటి అంశాల్లో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల నిధుల విడుదలలో జాప్యం కారణంగా పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగులకు పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రైతును రాజు చేసిన ఘనత కేసీఆర్‌దే

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి, రైతుకు అనుకూలంగా పలు కార్యక్రమాలు చేపట్టారని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, యాసంగి వ్యవసాయంపై రైతులు ఆందోళన చెందే పరిస్థితులు కల్పించిందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, రైతుల సంక్షేమం కోసం మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు అన్నారు.

ఫామ్-18 నమోదుపై గ్రామాల్లో విస్తృత ప్రచారం

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ శ్రేణులు గ్రామాలవారీగా కార్యాచరణ చేపట్టాలని నాయకులు సూచించారు. గరిడేపల్లి, గడ్డిపల్లి, కల్మలచెరువు సహా మండలంలోని అన్ని గ్రామాలు, తండాల్లో డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులను గుర్తించి ఫామ్-18 ద్వారా ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు.
మహిళా పట్టభద్రులు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువతకు ఓటు నమోదు ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న పట్టభద్రులు సైతం తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటర్లుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ప్రతి గ్రామంలో క్రియాశీలక యువకులను భాగస్వాములను చేసి అర్హులైన పట్టభద్రులను సంప్రదించాలని, ఫోన్ ద్వారా ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కొప్పుల సైదిరెడ్డి, సురేష్ బాబు, మన్యం శ్రీనివాస్ రెడ్డి, కేఎల్ఎన్ రెడ్డి, కీతా రామారావు, సర్పంచులు మాశెట్టి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్, బొల్లెపల్లి రామనాథం, సుధాకర్ నాయక్, మన్సూర్ అలీ, పెండెం ధనయ్య గౌడ్, రామ్ సైదులు, పెండెం వెంకట రాములు, కర్నాటి నాగిరెడ్డి, పెండెం వీరయ్య, తేలపాటి నరేష్, గుగులోతు నీలాహేమ్లా నాయక్, ఆనంద్ బాబు, పిడమర్తి అంజి, దాసరి ఆంజనేయులు, ప్రధాని సైదులు, నరేందర్ నాయక్, పిల్లి అంజయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కొత్తపల్లి సొసైటీ పదవికి మండలంలో పెరిగిన పొలిటికల్ హీట్

- సుమారు.60 ఏళ్ల చరిత్రలో తొలిసారి కొత్తపల్లి వాసికి సొసైటీ చైర్మన్ పీఠం దక్కేనా?
- సామాజిక న్యాయం ప్ర కారం కొత్తపల్లి సొసైటీ చైర్మన్ పదవి ఎస్సీ వర్గానికి కేటాయించాలని విజ్ఞప్తులు.
- కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేసులో పుప్పాల హనుమంతు పేరు ప్రధానంగా తెరపైకి.
- పోచారం శ్రీనివాస్ రెడ్డి నిర్ణయంపైనే కొత్తపల్లి సొసైటీ భవితవ్యం.

కోటగిరి/ప్రజావాణి:- నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని కొత్తపల్లి సొసైటీ నామినేటెడ్ చైర్మన్ పదవి ఎంపిక రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.ఈ సొసైటీ చైర్మన్ పదవి కోసం కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యావంతుడు,రిటైర్డ్ బీహెచ్ఈఎల్ ఇంజనీర్ పుప్పాల హనుమంతు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.సొసైటీ పరిధిలోని 11 గ్రామాలకు చెందిన దళిత సామాజిక వర్గ నాయకులు,ప్రజలు ఏకతాటిపైకి వచ్చి హనుమంతు అభ్యర్థిత్వానికి ఏకగ్రీవంగా మద్దతు తెలుపు తున్నారు.సుమారు 60 సంవత్సరాల క్రితం ఏర్పాటైన కొత్తపల్లి సొసైటీకి ఇప్పటివరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి చైర్మన్ కాకపోవడం గమనార్హం.ఈసారి ఎలాగైనా తమ ప్రాంత వాసి కే చైర్మన్ పదవి దక్కాలని గ్రామస్థులు బలంగా కోరుకుంటునట్లు వెల్లడవుతోంది.ఉమ్మడి కోటగిరి మండలంలో ఉన్నటువంటి నాలుగు సొసైటీల్లో ఇప్పటికే ఎత్తొండ సొసైటీ చైర్మన్‌గా ఓసీ వర్గానికి చెందిన నాయకులు బాధ్యతలు చేపట్టగా కోటగిరి సొసైటీ చైర్మన్ పదవిని మైనారిటీ సామాజిక వర్గానికి కేటాయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.అలాగే పోతంగల్ సొసైటీ చైర్మన్ పదవిని బీసీ సామాజిక వర్గానికి కేటాయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం ప్రకారం కొత్తపల్లి సొసైటీ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని పలువురు మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇటీవల కొత్తపల్లిలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో నిలబడిన అభ్యర్థి విజయం కోసం హనుమంతు సొంత ఖర్చులతో ముందుండి పనిచేసిన విషయం గమనార్హం.ఇటీవల సొసైటీ పరిధిలోని సంఘ సభ్యులు,ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ఆయన పోచారం శ్రీనివాసరెడ్డిని కలసి చర్చించగా పోచారం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.గడిచిన కొన్ని నెలలుగా చైర్మన్ పదవిపై నెలకొన్న సందిగ్ధత మధ్య హనుమంతు పేరు బలంగా వినిపిస్తుండటంతో స్థానికంగా రాజకీయ వేడి పెరిగింది. విద్యావంతులు,రిటైర్డ్ ఉద్యోగస్థులు,స్థానికులైన హనుమంతుకు చైర్మన్ పీఠం దక్కితే సొసైటీ కి మరింత మేలు జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సంపూర్ణ ఆశీస్సులు పుప్పాల హనుమంతుకు మెండుగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.స్థానిక మండల ప్రముఖ నాయకుల చొరవ, లభిస్తున్న బలమైన నాయకత్వ సహకారంతో హనుమంతు ఎన్నిక లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

కుమ్మరిపల్లిలో ఘనంగా చిన్న జీయర్ స్వామి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర

రాయికల్; అక్టోబర్ 19 (ప్రజావాణి)రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు సోమవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, వేద పండితులు మరింగంటి రామగోపాలాచార్యులు, రాజోజి సాయిరాంచారి ఆధ్వర్యంలో ఈ యాత్ర జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోకకల్యాణం జరగాలని, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం, ధర్మపాలకులు రక్షించబడాలని శ్రీరామ తత్వం, నామాన్ని అందరికీ చేర్చడం కోసం కొనసాగుతున్న ఈ శ్రీరామ హృదయ కలశ యాత్ర కుమ్మరిపల్లికి రావడం అదృష్టమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి కలశంలో శ్రీరామ నామాన్ని పలికిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, కొడిమ్యాల శేఖర్, రవి, శేఖర్, హరీష్, మనోజ్, సాయి, అజయ్, బాలు, నరేష్, శ్రీధర్, సుమ, లావణ్య, తేజ, సుష్మ, జ్యోతి, రజిత, సుజాత, లక్ష్మి, లత, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి వేళ ప్రజలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుభాకాంక్షలు!

- ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి.. ప్రజల జీవితాల్లో విజయాలు నిండాలి

కూకట్‌పల్లి అక్టోబర్ 19 (ప్రజావాణి): విజయానికి, ధర్మానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ హృదయ పూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.దుర్గమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని, ఆశలను నింపాలని పేర్కొన్నారు.రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.దసరా పండుగ సమాజంలో ఐకమత్యం, సోదరభావం, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, శాంతి, సంతోషాలు నిండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య విజయదశమి పండుగను ఘనంగా జరుపుకోవాలని మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

ఆడేపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం
- ఉపాధి హామీ పథకం కింద పనులు
- ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారం

చింతలమానేపల్లి (ప్రజావాణి): ఆడేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఉపాధి హామీ పథకం కింద రూ.5 లక్షల వ్యయంతో మంజూరైన పనులను మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు డుబ్బుల నానయ్య ప్రారంభించారు. ఎమ్మెల్సీ దండే విఠల్ సహకారంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడిపె సుగుణ, ఉపసర్పంచ్ మహేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజనగర్ తండాలో హైమాస్ లైట్ల ప్రారంభం

రాయికల్; అక్టోబర్ 19(ప్రజావాణి)రాయికల్ మండలంలోని రాజనగర్ తండాలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులతో మంజూరైన హైమాస్ లైట్ల ప్రారంభించారు.గ్రామ అభివృద్ధికి తమ నిధులు కేటాయించినందుకు ఎంపీ అరవింద్ కు రాజనగర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి నిధులను ప్రజా అవసరాలకు వినియోగిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని గ్రామస్థాయి బీజేపీ నాయకులు అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని బీజేపీ ఎస్టీ మోర్చా జగిత్యాల జిల్లా మీడియా కన్వీనర్ జలపతి నాయక్ గుగ్లావత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయక్ నాగావత్, చందూనాయక్ సభావత్, గంగారాం గుగ్లావత్, శీలా గ్రామ నాయకులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో ఘనంగా దుర్గా హోమం

మద్దూరు అక్టోబర్ 19, ప్రజా వాణి, మండలంలోని రేబర్తి గ్రామంలో శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ శ్రేయస్సును కాంక్షిస్తూ ఘనంగా దుర్గా హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని యూత్ సభ్యులు మాట్లాడుతూ రేబర్తి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని, ఎలాంటి ఆపదలు, అనారోగ్యాలు దరిచేరకుండా అమ్మవారి చల్లని చూపు గ్రామంపై ఎల్లవేళలా ఉండాలని కోరుతూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మంగళవారం, అక్టోబర్ 20, 2026
మన సమర్థ ప్రజావాణి తెలుగు డైలీ

ఘనంగా దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆర్.డి. ఫణి కుమారి

● ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు -- ఆర్.డి. ఫణి కుమారి

కూకట్పల్లి : అక్టోబర్ 19(ప్రజావాణి)గిరిజన సంక్షేమ శాఖ వరంగల్ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరింగ్ అధికారి ఆర్.డి. ఫణి కుమారి దసరా, విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.డి. ఫణి కుమారి మాట్లాడుతూ, విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజల సంక్షేమం, సంతోషమే ఆకాంక్షగా ఆర్.డి. ఫణి కుమారి ఈ విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను, శుభాలను అందించాలని ఆకాంక్షిస్తూ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయదశమి పండుగల సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు

భూపాలపల్లి,అక్టోబర్ 19 (మన ప్రజావాణి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూహిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, జీవితంలో మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా సూచించారు.

లద్నూరులో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

మద్దూరు అక్టోబర్19, ప్రజా వాణి, మండలంలోని లద్నూరు గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు మావలాస్ యూత్, గ్రామ పెద్దల సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు, ఉపసర్పంచ్ బెడద శివ కుమార్, మాజీ సర్పంచులు జిడికంటి సుదర్శన్, సురేష్, వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దాసరి పద్మారెడ్డి, నాయకులు సిద్ధిరాజ్, బుసనమైన రాజు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రామాపురంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు

● అర్హులైన పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: బీఆర్ఎస్ నాయకులు

చిలుకూరు, అక్టోబర్ 19 (ప్రజావాణి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అక్కినేపల్లి జానకిరామాచారి, భట్టు శివాజీ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిగిడాల వీరయ్య, తిరిపిశెట్టి, కిరణ్, కట్టేకోల వెంకన్న, గన్నా కోటేష్ వర్మ,సాదే నాగేశ్వరరావు, షేక్ బాబా,దూదిపాళ్ళ.ధర్మరాజు,వేముల పుల్లారావు, రాయబారపు శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

చిట్కుల్ చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి సునీతా రెడ్డి

● పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ ప్రధాన పూజారి

చిలిపిచెడ్, అక్టోబర్ 18 మన ప్రజావాణి నియోజక వర్గం ప్రతినిధిమెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామ శివారులోని శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి శ్రీ చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మణ్, శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, అనిల్, దుర్గారెడ్డి, ధర్మారెడ్డి, ఎండి షాపియోద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి, ముకుందరెడ్డి, రాజిరెడ్డి, కిషన్ రెడ్డి, సుధాకర్, శంకరయ్య, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గండిలచ్చపేటలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

● అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

తంగళ్లపల్లి ప్రజావాణి అక్టోబర్ 19 మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో కొలువుదీరిన అమ్మవారిని బీఆర్ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులకు తీర్థప్రసాదాలు అందజేసి, అమ్మవారి కండువాలతో ఘనంగా సన్మానించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కమిటీ సభ్యులు తీసుకుంటున్న చొరవను నాయకులు అభినందించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యువజన నాయకుడు మోతె మహేష్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, పడిగేలా రాజు, అమర్ రావు, జగన్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, బల్లెపు ప్రశాంత్, పొన్నం శంకర్, జంగా శేఖర్తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మొలుగు ఆనంద్ రావు

● ప్రజల జీ వితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి.. రైతులు సుభిక్షంగా ఉండాలి

కూకట్పల్లి, అక్టోబర్ 19 (ప్రజావాణి):విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మొలుగు ఆనంద్ రావు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మొలుగు ఆనంద్ రావు మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషాలు నిండాలని, ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తే సమాజ ప్రగతికి పునాది అని పేర్కొంటూ, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దసరా పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐకమత్యం, సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కుటుంబం సంతోషంగా, సుభిక్షంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరూ విజయదశమి పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకుంటూ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

--- మొలుగు ఆనంద్ రావు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు

భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు

● పట్టణంలోని మండపాల్లో అమ్మవారిని దర్శించుకున్న
● మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:అక్టోబర్ 19దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని వివిధ మండపాల్లో కొలువుదీరిన అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామీణ ప్రాంతంలోని హనుమంతునిపేట గ్రామంలో నిర్వహించిన దేవి నవరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ, మండల భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

తాటిచెట్టుపై శ్వాస.. సమాజం కోసం ప్రయాస!

● అర్పణపల్లిలో అంబరాన్నంటిన కల్లుగీత కార్మిక సంఘం 69వ వేడుకలు!

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రజావాణి.ఆకాశాన్నంటేలే తాటిచెట్టుపై ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని, సమాజానికి ప్రకృతి ప్రసాదించిన అమృతాన్ని అందించే శ్రమజీవులు గౌడన్నలు. తమ హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవం కోసం ఆరు దశాబ్దాలుగా పోరాడుతున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ ఆవరణలో సొసైటీ అధ్యక్షులు గంధసిరి యాకన్న ఎర్రజెండాను ఆవిష్కరించి వేడుకలను ఉత్సాహంగా ప్రారంభించారు. అనంతరం గీత కార్మికులు ఎర్రటి జెండాలు చేతబూని, గగనతలం మార్మోగేలా నినాదాలు చేస్తూ తమ వృత్తి ఐక్యతను, శ్రామిక శక్తిని చాటారు. 69 ఏళ్ల పోరాట ప్రస్థానం -- రాష్ట్ర కమిటీ సభ్యులు బబ్బూరి ఉప్పలయ్య ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు బబ్బూరి ఉప్పలయ్య గీత కార్మికుల త్యాగాలను, సంఘం చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఆయన మాట్లాడుతూ...69 ఏళ్లుగా కల్లుగీత కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం మన సంఘం ఎన్నో త్యాగాలు చేసింది. అడవుల్లో, పల్లెల్లో చెట్లను నమ్ముకున్న కార్మికుడికి ఈరోజుకీ పూర్తిస్థాయి భద్రత కరువవడం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గీత కార్మికులను ఆదుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ముందు ఉంచిన 'న్యాయమైన డిమాండ్లు'! కార్మికుల సంక్షేమం కోసం కింది డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది:

1. రక్షణ గ్యారెంటీ ఎక్స్ గ్రేషియా: వృత్తి రీత్యా చెట్టుపై నుండి పడి అంగవైకల్యం పొందిన లేదా మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణమే భారీ ఎక్స్ గ్రేషియా అందించాలి.
2. కార్మిక పింఛన్లు: వృద్ధాప్యంలో చెట్టు ఎక్కలేని స్థితిలో ఉన్న ప్రతి గీత కార్మికుడికి గౌరవప్రదమైన జీవన భృతి (పెన్షన్) కల్పించాలి.
3. సొంతింటి కల - డబుల్ బెడ్‌రూమ్: సొంత ఇల్లు లేక అల్లాడుతున్న శ్రీకర్మలైన ప్రతి గీత కార్మిక కుటుంబానికి ప్రభుత్వ ఉచిత గృహ వసతి కల్పించాలి. ఈ వేడుక కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా గౌడ కులబాంధవుల ఆత్మీయ సమ్మేళనంగా మారింది. గౌడ సంఘం కుల పెద్దమనిషి గంధసిరి బుచ్చిరాములు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో... సార్ కొల్లా గంధం సంతోష్, గంధం శ్రీను, వెంకట్రాది, గంధసిరి వెంకన్న, విజేందర్, ఎల్లయ్య, గంగాపురపు వెంకన్న, సాంబయ్య, గంధసిరి యాదగిరి, నరేష్, కందల శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. యువకులు,గీత కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అర్పణపల్లి గ్రామంలో గీత కార్మికుల ఐక్యతను చాటారు.

పారిగాంలో పూల పండుగ సందడి.. సద్దుల బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు

● పారిగాం 5వ వార్డులో అంగరంగ వైభవంగా వేడుకలు
● తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలకు ముగింపు
● ఆటపాటలతో సందడి చేసిన ఆడపడుచులు
● సంప్రదాయబద్ధంగా గౌరమ్మకు వీడ్కోలు

సిర్పూర్ (టి), (ప్రజావాణి): మండలంలోని పారిగాం గ్రామం 5వ వార్డులో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ సంబరాలు చివరి రోజున ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గౌరమ్మకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా వీడ్కోలు పలికారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. మహిళల కోలాహలం, బతుకమ్మ పాటలతో 5వ వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. నిమజ్జన కార్యక్రమంతో తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలకు ఘనంగా ముగింపు పలికారు.

జూరాల కాల్వ నీళ్లురాక అందక ఎండిన పంటలు.. రైతన్నకు తీరని నష్టం!

- లక్ష్మీపల్లి, పెద్దదగడ గ్రామాల్లోఎండిపోయిన మినుములు.పంటలను
- పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి
- జూరాల కాల్వ నుంచి సాగునీరు అందక పంటలు ఎండిపోవడంతో రైతులుతీవ్రఆందోళన
- అధికారులనిర్లక్ష్యమా.. నీటి కొరతా? అన్న ప్రశ్నలు రైతాంగాన్ని వేధిస్తున్నాయి.

చిన్నంబావి ప్రజావాణి: అక్టోబర్ 19

జూరాల కాల్వ నుంచి సాగునీరు అందకపోవడంతో పొలాల్లో పచ్చగా కళకళలాడాల్సిన మినుములు,పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టాన్నిమిగిల్చాయి. లక్ష్మీపల్లి, పెద్ద దగడ గ్రామాల్లోఎండిపోయిన పంటలను మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించారు. పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

సాగునీరు లేక ఎండిన పంటలు.. రైతుల కళ్లల్లో కన్నీళ్లు!

రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి ఎంతో ఆశతో సాగుచేసినమినుములు, పంటలు నీరు అందక ఎండిపోవడం అన్నదాతలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. పంట చేతికొస్తుందని ఆశించిన సమయంలో సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. కష్టపడి సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండటంతోరైతులదిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

జూరాల కాల్వ నుంచి నీళ్లు ఎక్కడ?

సాగునీటి కోసం కాల్వలపైఆధారపడినరైతులకు సమయానికి నీరుఅందకపోవడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. పంటలకు కీలకమైన సమయంలో నీరు అందకపోవడంతో రైతుల శ్రమ, పెట్టుబడులు వృథా అవుతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సాగునీటి సరఫరా పరిస్థితినిపరిశీలించి, సాధ్యమైన చోట్ల నీటిని అందించే చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీసోమేశ్వరమ్మ.మాజీ మండల అధ్యక్షుడు గజ్జె ఈదన్న. వడ్డేమాన్ రామకృష్ణుడు. సంకటి మద్దిలేటి. సంపంగి మద్దిలేటి. చిన్న మారు సర్పంచ్ శంకర్. మాజీ సర్పంచ్ ఖాదర్. దేగ శేఖర్ యాదవ్. ఉల్పాల మహేశ్వర్ రెడ్డి. సుధాకర్ రెడ్డి లక్ష్మిపల్లి స్వామి. ఇటిక్యాల మహేష్. లక్ష్మీపల్లి .పెద్ద దగడ గ్రామ రైతులు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్-2 విజేతగా చింతల్ సింగం

- క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి
- క్రీడలకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది: ప్రభుత్వ విప్ విజయరమణారావు

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి అక్టోబర్ 19

సుల్తానాబాద్,క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణం మొదటి నుంచి క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని, క్రీడాకారులకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఆరో వార్డు కౌన్సిలర్, సామాజిక సేవకుడు భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్–2 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఫైనల్ మ్యాచ్‌తో ముగిసింది. ఈ పోటీల్లో సుల్తానాబాద్‌కు చెందిన చింతల్ సింగం జట్టు విజేతగా నిలవగా, ఎలిగేడు ఈగల్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.

ఫైనల్ మ్యాచ్ అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ విజయరమణారావు పాల్గొని విజేత జట్టు చింతల్ సింగంకు రూ.లక్ష నగదు ప్రోత్సాహక బహుమతితో

పాటు ట్రోఫీని అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన ఎలిగేడు ఈగల్స్ జట్టుకు రూ.50 వేల నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు మెమొంటోను అందించారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సహజంగా తీసుకోవాలని, అతివిశ్వాసం, అత్యుత్సాహం కారణంగా కొన్నిసార్లు ఓటములు ఎదురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తోందని తెలిపారు. సుల్తానాబాద్ నుంచి మరింత మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించేలా తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

అంతకుముందు ప్రభుత్వ విప్ విజయరమణారావుకు భాకం

సాయికిరణ్ ఆధ్వర్యంలోని నిర్వాహక బృందం ఘనస్వాగతం పలికింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, సామాజిక సేవకుడు దుగ్యాల సంతోష్ రావు, కౌన్సిలర్లు ఉట్ల వరప్రదీప్, తౌర్రి కొండ ప్రభాకర్, గాదాసు మంజుల, రవీందర్, చింతల రాజు, సిద్ధ తిరుపతి, అమీర్‌శెట్టి తిరుపతి, అమీర్‌శెట్టి రాకేష్, బీజేపీ నాయకుడు కందునూరి కుమార్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు కుమార్, కిషోర్, న్యాతరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా నిలిచి.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సొంత నిధులతో ఆర్థిక సహాయం చేసిన

- మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్

ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 19 సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్: పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో, ఆర్థిక ఇబ్బందులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయలేని నిరుపేద కుటుంబానికి నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్ అండగా నిలిచారు. ఈరోజు నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు మన్సూన్‌పూర్‌లో నివసిస్తున్న పైడిపల్లి సాయమ్మ--లాలయ్య దంపతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో తమ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయలేని పరిస్థితిని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కర్ , తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించారు. ఆయన అందించిన సహకారంతో ఈరోజు వారి ఇంటి స్లాబ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. పేద కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తూ, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తన వంతు

సహకారం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవే లక్ష్యంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తున్న నగేష్ కుమార్ షెట్కర్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వివేకానంద మహేందర్, లక్ష్మణ్, మాణిక్యం, కేశయ్య, రమేష్, కలరు తదితరులు పాల్గొన్నారు.

కొప్పునూర్ హాస్టల్ విద్యార్థులకు, మండల ప్రజలకు రవీందర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు!

- సర్వీసులో సహకరించిన ప్రతి ఒక్కరూ నా జీవితంలో మధుర జ్ఞాపకాలే -- రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి

చిన్నంబావి, ప్రజావాణి: అక్టోబర్ 19దసరా పండుగ సందర్భంగా చిన్నంబావి మండల పరిధిలోనికొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలోసుదీర్ఘకాలం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గాసేవలందించి పదవీ విరమణ పొందిన రవీందర్ రెడ్డి మండల ప్రజలకు, విద్యార్థులకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కొప్పునూర్ హాస్టల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుల సంఘాలప్రతినిధులు, చిన్నంబావి మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులతో పాటు, ముఖ్యంగా తాను విధుల్లో ఉన్న సమయంలోఎల్లవేళలాచేదోడువాదోడుగా నిలిచి సంపూర్ణ సహకారంఅందించిన పత్రికావిలేకరులు, మీడియా మిత్రులకు

ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

సహకరించిన వారిని జీవితంలో మరువలేను!

దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కొప్పునూర్‌లో పనిచేసిన కాలంలో ప్రతి ఒక్కరూ తనకు అన్ని విధాలుగా సహకరించారని, మరింతబాధ్యతతో, అంకితభావంతో విధులునిర్వర్తించేందుకు ప్రోత్సహించారనిగుర్తుచేసుకున్నారు. తన సేవా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ జీవితంలో ఎప్పటికీమరచిపోలేనని, వారితో ఉన్న అనుబంధం మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతుందని భావోద్వేగంగా తెలిపారు. దుర్గాదేవి ఆశీస్సులతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలి! దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాలు సుఖశాంతులు, ప్రశాంతత, అష్టైశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సుల

రామచంద్రనగర్‌లో ఘనంగా మహా అన్నదానం

చిలుకూరు,అక్టోబర్19 (ప్రజావాణి): దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా చిలుకూరు మండలం రామచంద్రనగర్‌లో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాయిలి నాగరాజు మాట్లాడుతూ.. కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంగరి కృష్ణకుమారి సోమయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సూర్యాపేట జిల్లా పెరిక సంఘం యూత్ అధ్యక్షుడు బుడిగెం కిరణ్ కుమార్ వర్మ, బుడిగెం కిషోర్, కనకదుర్గమ్మ విగ్రహ దాత సుందరి కృష్ణయ్య--అనసూయమ్మ, బుడిగెం కిషోర్--శైలజ, పల్లా నరేష్--విజయ, పాయిలి అశోక్--శ్రీలత, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - BLR

ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం అక్టోబర్ 19 మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ 2వ వార్డులో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –దీూ= పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భుపాల్ రెడ్డి

ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 19 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మంగళ్ పేట్ లోనీ దుర్గామాత ఆలయంలో మరియు వెంకటాపూర్ గ్రామంలోనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన శ్రీ దుర్గా మాత అమ్మవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభిషేక్ షెత్కార్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ బక్షిరామ్ మండల యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు కేశన్న, సత్యం సెట్ సాయిలు, మల్గొండ, అల్లమయ్య,జ్ఞానేశ్వర్ ముదిరాజు, పండరి, లింగయ్య, చింటూ, నాని, రాహుల్ తదితరులు ఉన్నారు.

రాయికల్ ప్రజావాణికి తగ్గిన ఆదరణ - ఒకే ఒక్క ఫిర్యాదు

రాయికల్: అక్టోబర్ 19 (ప్రజావాణి) రాయికల్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం మండల నోడల్ అధికారి ఎంపీడీవో బింగి చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య, విద్య, వ్యవసాయం, విద్యుత్, అటవీశాఖ, విబీ–జీ రామ్ జీ తదితర వివిధ శాఖలకు చెందిన 19 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజావాణిలో కేవలం ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్లు నోడల్ అధికారి తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా సత్వరమే పరిష్కరిస్తామని ఎంపీడీవో బింగి చిరంజీవి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రజావాణిని మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

వృద్ధాప్య సమస్యలతో జీవితంపై విరక్తితో ఘటన

- వెల్గటూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి అక్టోబర్ 19 (ప్రజావాణి):మండల పరిధిలోని గుల్లకోట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. వృద్ధాప్య సమస్యలు తట్టుకోలేక ఓ వృద్ధురాలు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుల్లకోట గ్రామానికి చెందిన బైరి వెంకటమ్మ (85) భర్త హనమయ్య గడిచిన ఏడాది కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతుంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె, గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో దూకి ప్రాణాలు విడిచింది. మృతురాలి కుమారుడు శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూర్ స్టేషన్ ఎస్ఐ ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ఆరుట్ల సాయిమేస్త్రి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

- అన్నప్రసాద దాతలుగా గౌరెకాపరుల సంఘం ఉపాధ్యక్షుడు చెరుకు శ్రీశైలం, లక్ష్మమ్మ దంపతులు

రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 19 (ప్రజావాణి):మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయిమేస్త్రి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరెకాపరుల సంఘం ఉపాధ్యక్షుడు చెరుకు శ్రీశైలం, లక్ష్మమ్మ దంపతులు అన్నప్రసాద కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీర్ల రమేష్, గోగిరెడ్డి అంజిరెడ్డి, కురుమ సంఘం అధ్యక్షుడు రావుల భాష, గ్రామ పెద్దలు గుడ్డిమల్ల చంద్రయ్య ముదిరాజ్, వైఎస్సార్ మాధగోని జంగయ్య గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజు గౌడ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కొండిగారి శ్రావణ్, మంకు మమతా వినోద్, మంద మాధవి మోహన్ రెడ్డి, పున్నం రాము, మాడుగుల బాలమణి కృష్ణ గౌడ్, మొర్రి పద్మ ఐలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్, బుట్టి కృష్ణ ముదిరాజ్, మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం, సాయిమేస్త్రి యూత్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు భరోసా.. నాణ్యమైన సేవల దిశగా 'హాకా' అడుగులు!

కేసముద్రం అక్టోబర్ 19,ప్రజావాణి.వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపించడమే లక్ష్యంగా, రైతన్నకు పెట్టుబడి భారాన్ని తగ్గించి నాణ్యమైన దిగుబడులను అందించేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్డీ మార్ట్ సమీపంలో నూతనంగా ఏర్పాటైన 'హాకా ఫార్మర్ ప్రొడ్యూస్ షాప్' శనివారం (అక్టోబర్ 19న) వైభవంగా ప్రారంభమైంది. స్థానిక యువ పారిశ్రామికవేత్త ధరంసోత్ రమేష్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ రిబ్బన్ కట్ చేసి పండగ వాతావరణంలో ప్రారంభించారు.

నాణ్యతే లక్ష్యం.. రైతు క్షేమమే ధ్యేయం!

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేశారు. రైతు పండించే ప్రతి గింజా దేశానికి ఆధారం. అలాంటి రైతన్న నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల బారిన పడి నష్టపోకూడదనే ఉద్దేశంతోనే మన ప్రభుత్వం 'హాకా' సెంటర్లను విస్తృతంగా అందుబాటులోకి తెస్తోంది. ఇక్కడ లభించే ప్రతి విత్తనం, ఎరువు, పురుగుల మందు వంద శాతం నాణ్యతతో, ప్రభుత్వ సర్టిఫికేషన్‌తో ఉంటాయి, అని ఆయన హామీ ఇచ్చారు. దళారుల చేతిలో మోసపోకుండా, ఈ సదవకాశాన్ని

కేసముద్రం పరిసర ప్రాంతాల రైతులందరూ పూర్తిగా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

కొండంత అండగా నిలిచిన నేతలు!

రైతు సంక్షేమమే పరమావధిగా సాగిన ఈ కార్యక్రమంలో ఎందరో ప్రముఖులు భాగస్వాములయ్యారు. కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డిలు పాల్గొని రైతన్నలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. అలాగే నిర్వాహకులు ధరంసోత్ రమేష్‌ను అభినందిస్తూ మూడ్ వీరన్న, మూడ్ రమేష్, మూడ్ సంతోష్, శ్రీహరి, వెంకన్న, గంధం నవీన్ తదితరులు ఈ

విజయవంతమైన ప్రారంభోత్సవంలో పాలుపంచుకున్నారు. నమ్మకమైన ఎరువులు, నాణ్యమైన విత్తనాలతో కేసముద్రం రైతాంగానికి ఈ 'హాకా' కేంద్రం ఒక కల్పవృక్షంలా మారుతుందని, అన్నదాతల ముఖాల్లో మరిన్ని నవ్వులు పూయిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాషింగ్టన్‌లో తెలంగాణ సంస్కృతి వైభవం

- గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దంపతులు

ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:అక్టోబర్ 19అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి, ఆయన సతీమణి దాసరి పుష్పలత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ కల్వల విశ్వేశ్వర్, కార్యవర్గ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను విదేశాల్లో సైతం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని ఈ

సందర్భంగా ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం సాగిన పోరాటంలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనేక త్యాగాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

విదేశాల్లోనూ తెలంగాణ సంప్రదాయాలకు పెద్దపీట

విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ మాతృభూమి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ బతుకమ్మ, దసరా వంటి పండుగలను ఘనంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ మూలాలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఇలాంటి వేడుకల ద్వారా భావితరాలకు తెలంగాణ

సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయవచ్చని పేర్కొన్నారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు దోహదపడతాయని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణవాసులు తమ పండుగలను ఒకచోట చేరి జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర్, కార్యవర్గ సభ్యులు, అమెరికాలో నివసిస్తున్న తెలంగాణవాసులు తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగ వేడుకల్లో పాల్గొని, MBBS సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన

- జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 19 సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్‌గిద్ద మండలం మెగా నాయక్ తండాలో ఘనంగా దసరా వేడుకలునాగల్‌గిద్ద మండలం మెగా నాయక్ తండాలో దీ=ూ పార్టీ సీనియర్ నాయకులు ప్రహ్లాద్ గారి నివాసంలో నిర్వహించిన దసరా పండుగ వేడుకల్లో జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, స్థానికులతో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం MBBS వైద్య విద్యలో సీట్లు సాధించి ఉన్నత లక్ష్యాన్ని చేరుకున్న రాథోడ్ బాలాజీ, జాదవ్ అంబదాస్ గార్లను జీ ఎం ఆర్ గుబ్బపు మచ్చేందర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు సేవలందించాలని

ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యలో రాణించడం ఎంతో సంతోషకరమని, విద్యార్థుల విజయాలు ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధిస్తూ కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సాగర సంగం

గౌరవ అధ్యక్షులు, కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయ్, BRS పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్, రాథోడ్ దిగంబర్, సుధాకర్ వాసుదేవ్, రఘు, సిరుపతి, తుకారాం, శివాజీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయమే సమాజానికి గర్వకారణం– ఉన్నత విద్య సాధించిన యువతకు అభినందనలు.

వర్షాల దెబ్బకు రైతుల ఆశలు ఆవిరి!

- పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని రైతుల వేడుకోలులి
- రైతే రాజు అంటున్న ప్రభుత్వం.. నష్టపోతున్న రైతులను ఆదుకునేదెప్పుడు?
- కాలే శ్రీశైలం అనే రైతు ఆవేదన.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అక్టోబర్ 19 (ప్రజావాణి):మంచాలలి : ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి, వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాలు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. మంచాల గ్రామంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరి పంట దెబ్బతినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు నష్టం కలిగించడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి.

పెట్టుబడి భారం.. రైతులకు కష్టాలే మిగులు!

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు, సాగునీటి కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటలు సాగు

చేస్తున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాలు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. పంట దిగుబడి తగ్గినా, పూర్తిగా దెబ్బతిన్నా పెట్టిన పెట్టుబడిని తిరిగి పొందలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఒకవైపు సాగు ఖర్చులు పెరుగుతుండగా, మరోవైపు పంట నష్టాలు రైతులను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి.

రైతే రాజు అంటున్న ప్రభుత్వం.. ఆదుకునే చర్యలేవి?

రైతే రాజు అని చెబుతున్న ప్రభుత్వాలు, పంట నష్టాలతో

ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు అధికారంలోకి వస్తున్నప్పటికీ, వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతుల సమస్యలు మాత్రం పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టపోయిన రైతులకు సకాలంలో పరిహారం అందకపోతే అప్పుల భారం మరింత పెరిగే ప్రమాదం ఉంది.

రైతుల ఆత్మహత్యలను నివారించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!

పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక, రైతు ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాడు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి....

- సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం చేగుంట పట్టణ కేంద్రంలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు సోమవారం నాడు స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా స్టేజి వేసి కళాకారులతో ఆటపాలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గొని అందరికీ సదుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.చేగుంట గ్రామాల్లో అన్ని వీధుల నుంచి ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి,రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,చేగుంట ఉపసర్పంచ్ రఫీ,వార్డు సభ్యులు వల్ప మౌనిక్ మహేష్, హరిఫ్,కట్ట శివలక్ష్మి శ్రీనివాస్,వంశీ,శశి గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జూకంటి రాజా గౌడ్, దుబ్బాక నియోజవర్గ దీూూ కో ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు స్టాలిన్ నర్సింలు, అన్నం ఆంజనేయులు, మొజామిల్,ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మహేష్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,పుర్ర ఆగం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తోటకూర వజ్రేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి

- మరింత రాజకీయ ఉన్నతిని సాధించాలని ఆకాంక్ష

మేడిపల్లి అక్టోబర్ 19(మన ప్రజావాణి) మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ దేవి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని,రాజకీయంగా మరింత ఉన్నతిని సాధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సీస వెంకటేష్ గౌడ్,చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి రాజిరెడ్డి,పార్టీ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ.. ఘనంగా మహా అన్నదానం

- విజయ గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం

గరిడేపల్లి, అక్టోబర్ 19 (ప్రజావాణి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని తుమ్మాయిగడ్డలో విజయ గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డితో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటల సమృద్ధి కోసం ప్రార్థించారు. అనంతరం 'అన్నదానం మహాదానం' అనే స్ఫూర్తితో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. విజయ గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిభావాన్ని, సేవా స్ఫూర్తిని, సామాజిక ఐక్యతను చాటుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో విజయ గణతి యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ యువతి మృతి..

కొమురంభీమ్ జిల్లా, (ప్రజావాణి):సద్దుల బతుకమ్మ సంబరాల్లో విషాదం చోటుచేసుకుంది.కొమురంభీం మండలం బూరుగుడ గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న సమయంలో చింతలమానేపల్లి మండలం బాబాసాగర్‌కు చెందిన శ్రీవాణి (25) అకస్మాత్తుగా స్పృహతప్పి కిందపడింది. వెంటనే ఆమెను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు స్థానికులు తెలిపారు. శ్రీవాణి చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

చేగుంట మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని చేగుంట మండల ప్రజలకు చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. చేగుంట మండల ప్రజలు దసరా పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు కలగాలని,రైతులు, కార్మికులు, యువత, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.దసరా పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యతను మరింత పెంపొందించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆకాంక్షించారు. చేగుంట మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

పరిగిలో నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి,అక్టోబర్ 19:పరిగి పట్టణంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ది ప్లాజా రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్)డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, సమృద్ధిగా సాగాలని ఆకాంక్షించారు.అనంతరం రెస్టారెంట్ యజమాన్యం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకం

- దసరా సందర్భంగా సిబ్బందికి పట్టు వస్త్రాలు బహూకరించిన సర్పంచ్ మానస వినయ్

రంగారెడ్డి జిల్లా మండలం అక్టోబర్ 19 (ప్రజావాణి) మంచాల: గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని మంచాల గ్రామ సర్పంచ్ మానస వినయ్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా మంచాల గ్రామపంచాయతీ సిబ్బందికి ఆమె పట్టు వస్త్రాలను బహూకరించి, వారి సేవలను అభినందించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధులను శుభ్రంగా ఉంచడం, చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అవసరమైన గ్రామపంచాయతీ సేవలను అందించడం వంటి అనేక బాధ్యతలను సిబ్బంది నిరంతరం నిర్వహిస్తుంటారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనాలన్నా, ప్రజారోగ్యం కాపాడాలన్నా పారిశుద్ధ్య సిబ్బంది కృషి ఎంతో అవసరం. వారు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తేనే గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంటుంది. సిబ్బంది సేవలు అందుబాటులో లేకుంటే చెత్త పేరుకుపోవడం, అపరిశుభ్రత పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సిబ్బందిని ప్రోత్సహించడం, వారి కష్టాన్ని గుర్తించడం కూడా నాయకత్వంలో ముఖ్యమైన భాగం. ఈ నేపథ్యంలో సర్పంచ్ మానస వినయ్ దసరా పండుగ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి పట్టు వస్త్రాలను బహూకరించి, వారిపట్ల తన గౌరవాన్ని చాటుకున్నారు. సిబ్బందిని ఆప్యాయంగా ఆదరిస్తూ, వారి సేవలను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మానస వినయ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పంచాయతీ సిబ్బంది సహకారం ఎంతో అవసరమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జనహృదయనేత మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

- మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్
- ఘనంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు!
- దేవి గార్డెన్‌లో కోలాహలం.. భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

మేడిపల్లి అక్టోబర్ 19 (మన ప్రజావాణి) జనహృదయనేత మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అని మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు.ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవి గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానుల తో కలిసి వజ్రేష్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ జన్మదిన వేడుకల్లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆయన కార్యక్రమంలో పాల్గొని తోటకూర వజ్రేష్ యాదవ్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మేయర్ హాజరుతో కార్యక్రమంలో సందడి నెలకొంది.పలువురు నాయకులు,కార్యకర్తలు ఆయనను కలుసుకుని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు ఈ వేడుకలకు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు,యువజన నాయకులు,మహిళా నాయకులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.వజ్రేష్ యాదవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురా రోగ్యాలతో,సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి.వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒకే వేదికపైకి చేరుకోవడంతో దేవి గార్డెన్‌లో సందడి నెలకొంది.నాయకుల పరస్పర కలయికలు, శుభాకాంక్షల మధ్య వేడుకలు ఘనంగా సాగాయి. భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

రాయికల్ పట్టణంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు - బాల బతుకమ్మల సందడి

రాయికల్: అక్టోబర్ 19 (ప్రజావాణి)రాయికల్ పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా సాగాయి. తొమ్మిది రోజుల పాటు వైభవంగా జరుపుకున్న బతుకమ్మ పండుగ ముగింపు వేడుక అయిన సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణంలో మహిళా లోకంతో పాటు చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళలు తెల్లవారుజాము నుండే గునుగు, తంగేడు, బంతి,చామంతి,కట్ల తదితర రంగురంగుల పూలతో త్రికోణాకారంలో అందంగా బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ పట్టు చీరలు, నగలతో ముస్తాబై ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ వలయంగా చేరి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో....." అంటూ చప్పట్లతో, డీజే పాటలతో హోరెత్తించారు. బతుకమ్మలతో పాటు గౌరమ్మను పూజించి పసుపు కుంకుమలు, సద్దులు సమర్పించి మహిళల మాంగల్యం పదిలంగా ఉండాలని, కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ వేడుకల్లో పెద్దలతో పాటు చిన్నారులు కూడా చిన్న చిన్న బతుకమ్మలను తయారుచేసి పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, చేతుల్లో రంగురంగుల చిన్న బతుకమ్మలను పట్టుకుని చిన్నారులు వేసిన ఆటపాటలు అందరినీ అలరించాయి. వేడుకలను మరింత ఆకర్షణీయంగా నిర్వహించేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో అందరికీ కనిపించేలా అంగడి బజార్ లో, చెరువు వద్ద ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయగా బతుకమ్మ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యక్షంగా ప్రజలకు కనువిందు చేశాయి. అనంతరం మహిళలు, చిన్నారులందరూ ఊరేగింపుగా బయలుదేరి స్థానిక పెద్ద చెరువు వద్దకు చేరుకుని బతుకమ్మలను నిమజ్జనం చేశారు.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అయిన ఈ వేడుకతో రాయికల్ పట్టణ కేంద్రం మొత్తం పూలమయంగా, ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది.

ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

బీసీ అలై బలై కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, రాజ్యాధికార సాధనే లక్ష్యం
- మంచిర్యాల జిల్లా బీసీలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- నరెడ్ల శ్రీనివాస్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు

మంచిర్యాల,మన ప్రధాని రిపోర్టర్ అక్టోబర్ 19:
మంచిర్యాల: బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, హక్కుల సాధన, రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ గురువారం ఉదయం 11:30 గంటలకు మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో బీసీ అలై బలై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను చాటడంతో పాటు, బీసీల హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల నేపథ్యంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, కులగణన, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో బీసీలకు న్యాయమైన వాటా, సామాజిక న్యాయం వంటి కీలక అంశాలపై బీసీలలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.

బీసీ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి ఉద్యోగులు, మేధావులు, మహిళా నాయకులు, యువతీ యువకులు, విద్యార్థులు, వృత్తి సంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బీసీ కుల సంఘం నాయకుడు, ప్రతి బీసీ ఉద్యోగి, ప్రతి బీసీ యువతీ యువకుడు, ప్రతి బీసీ విద్యార్థి ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై బీసీల ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు.

బీసీల హక్కుల సాధన కోసం బీసీలంతా సంఘటితంగా ముందుకు రావాలని, బీసీ రాజ్యాధికార సాధన దిశగా ఐక్యంగా ఉద్యమించాలని నరెడ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

"బీసీల ఐక్యతే మన బలం.. బీసీల ఆత్మగౌరవమే మన స్ఫూర్తి.. బీసీ రాజ్యాధికారమే మన లక్ష్యం!"

కావున మంచిర్యాల జిల్లా బీసీలందరూ తరలివచ్చి బీసీ అలై బలై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో
బీసీ సమాజ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ణకంటి రవీందర్.
బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మణ్.
బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి బియ్యాల సత్తయ్య.
బీసీ సమాజ్ మంచిర్యాల్ సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షఫీ.
బీసీ సమాజ్ మంచిర్యాల్ సిటీ ఉపాధ్యక్షుడు ఎండి హుస్సేన్
తదితరులు పాల్గొన్నారు

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

- రెండో విడత మంజూరు పత్రాల పంపిణీ ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి ప్రజావాణి రిపోర్టర్ RK , అక్టోబర్ 19:అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.దసరా పండుగను పురస్కరించుకుని సోమవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామని, చివరి అర్హుడికి న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణం

రాష్ట్రంలో మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టడంతో పాటు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వివరించారు.

మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్ల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ పేదరికాన్ని ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులను గుర్తిస్తున్నామని చెప్పారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం

సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ కార్యదర్శిగా దామెర నరేష్

- నియామక పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడిపల్లి అక్టోబర్ 19(మన ప్రజావాణి)బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా దామెర నరేష్ నియమితులయ్యారు.ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా

దామెర నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ అధ్యక్షుడు పొగుల నర్సింహ్మారెడ్డి,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించిన మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మిత్రులు,శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ బోడుప్పల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

పరిగి మార్కెట్ యార్డు అభివృద్ధి పనులను పరిశీలించిన

- పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి
- రూ.2 కోట్లతో రైతుల ధాన్యం నిల్వ కోసం మూడు కవర్ షెడ్ల నిర్మాణం

ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి,అక్టోబర్ 19:పరిగి మున్సిపల్ పరిధిలోని మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్(సర్)డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. మార్కెట్ యార్డులో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో రైతుల ధాన్యం నిల్వ, రక్షణ కోసం నిర్మిస్తున్న మూడు కవర్ షెడ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే,పనులు ఏ దశలో ఉన్నాయో పరిశీలించి,నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యాన్ని వర్షం,ఎండ వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల నుంచి రక్షించేందుకు కవర్ షెడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మార్కెట్ యార్డులో ధాన్యం నిల్వ, కొనుగోళ్ల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించవచ్చని తెలిపారు.మార్కెట్ యార్డుకు నిత్యం వచ్చే రైతులు, వ్యాపారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని,నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ పనులను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.మార్కెట్ యార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే రైతులకు ధాన్యం నిల్వ,రక్షణ విషయంలో మరింత సౌకర్యం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి డి ఏం ఓ స్వరణ్ సింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బి.పరశురాం రెడ్డి,మార్కెట్ కమిటీ సభ్యులు,మార్కెట్ కమిటీ అధికారులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పక్కింటి వారి మాటలు భరించలేక ఉరి వేసుకొని మహిళ మృతి

- చిట్టిగిద్ద గ్రామంలో వివాహిత మహిళ మృతి
- మృతురాలి తండ్రి.ఉంగరం నర్సింలు ఫిర్యాదు మేరకు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపిన ఎస్సై కె.గిరి.పోలీస్ సిబ్బంది

ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,అక్టోబర్ 19:నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామానికి చెందిన సుమలత భర్త అయ్యగల్ల ఆశీర్వాదం వయస్సు (27)అనే వివాహిత మహిళ మృతి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.పోలీసులకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమలతకు సుమారు 10 సంవత్సరాల క్రితం ఆయాగళ్ళ ఆశీర్వాదంతో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 16వ తేదీన ఉదయం సుమలత కుమార్తె అనన్యశ్రీ ఇంటి ముందు ఆడుకుంటుండగా,ఉదయాన్నే ఎందుకు ఆడుకుంటున్నావని ఆమెను మందలించినట్లు సమాచారం.ఈ సమయంలో ఆ మాటలు విన్న వారి పాలివారైనా ఇంటి పక్కనే వారు పెద్ద అనిత, చిన్న అనిత మరియు చిన్న అనిత భర్త ఆనందం కలిసి సుమలతను దూషించినట్లు సమాచారం.ఈ విషయాన్ని సుమలత తన భర్త ఆశీర్వాదానికి తెలియజేయగా,ఆయన కూడా ఆమెను మందలించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సుమలత తీవ్ర మనస్తాపానికి గురైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది అనంతరం, 18-10-2024న సాయంత్రం సమయంలో సుమలత ఉరివేసుకునగ అది చూసి తన భర్త ఉరి వేసుకున్న తాడును కోసి కొనఊపిరితో ఉన్న తన భార్యని దగ్గరలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వికారాబాద్ కి తీసుకువచ్చిన కొద్దిసేపటికి మృతి చెందినట్లు సమాచారం.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన,మృతికి గల కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులు మరియు సంబంధిత వ్యక్తుల పాత్రపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

దేశ సమైక్యత, సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- దేశభక్తితోనే బలమైన భారత నిర్మాణం
- నంగునూరులో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పథసంచలన్

ప్రజావాణి,నంగునూరు, అక్టోబర్ 19:దేశ సమైక్యత, రక్షణతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెదక్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. ప్రతి వ్యక్తిలో దేశభక్తి భావాన్ని పెంపొందించినప్పుడే బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నంగునూరు ఖండ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పథసంచలన్ నిర్వహించారు. స్వయం సేవకులు క్రమశిక్షణతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బండి వెంకటేశ్వర్లు మాట్లాడారు.ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ పునరుద్ధరణకు కృషి చేస్తోందని ఆయన అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ భరత మాతను గౌరవిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడ విపత్తులు సంభవించినా సేవా కార్యక్రమాల్లో ఆర్ఎస్ఎస్ ముందుంటుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నంగునూరు ఖండ కార్యవాహ రాగుల వీరారెడ్డితో పాటు పలువురు స్వయం సేవకులు పాల్గొన్నారు.

తిమ్మాయిపల్లిలో వైభవంగా శ్రీ సప్తశతి చండీయాగం

ప్రజావాణి,నంగునూరు, అక్టోబరు 19:నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం శ్రీ సప్తశతి చండీయాగాన్ని వైభవంగా నిర్వహించారు. ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రముఖ వేద పండితులు అజయ్ శర్మ, వారి శిష్య బృందం ఈ యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా అజయ్ శర్మ మాట్లాడుతూ, చండీ యాగం నిర్వహించడం వల్ల మానసిక ప్రశాంతత, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని తెలిపారు. భక్తితో అమ్మవారిని పూజించడం వల్ల ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని వివరించారు. యాగం అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. గ్రామ సర్పంచి చేర్యాల రాజు, రెడ్డి సంఘం సభ్యులు, ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు...

మేడిపల్లి అక్టోబర్ 19(మన ప్రజావాణి) మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని దేవి కన్వెన్షన్ హాల్ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పడతం లోకేష్, కార్యదర్శి ఉరాటి మహేష్ పార్టీ శ్రేణులతో కలిసి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలో అంబేద్కర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ఎస్ కె రహీం,నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చేగుంట మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బికొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి....

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని చేగుంట మండల ప్రజలకు చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. చేగుంట మండల ప్రజలు దసరా పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు కలగాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యతను మరింత పెంపొందించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి ఆకాంక్షించారు. చేగుంట మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

రెడ్డి కాలనీ దుర్గామాతకు మహిళల ప్రత్యేక కుంకుమ పూజలు

బెజ్జంకి, అక్టోబర్ 19 (ప్రజావాణి) సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుగ్గిళ్ల గ్రామంలోని రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పురోహితులు వంశీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజ చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద చల్లగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రపురి సాయిబాబా ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షల సాయం కోరిన ఆలయ కమిటీ

మంథని నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 19 ప్రజావాణి :పట్టణంలోని తమ్మిచెరువు కట్టపై ఉన్న మంత్రపురి శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పనకంటి మురళీధర్, అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు. గత 36 ఏళ్లుగా నీటి సమస్య ఉన్నందున బోరు మంజూరు చేయడంతో పాటు, ఒరిగిపోయిన ఆలయ గోడ నిర్మాణం, ఆలయం చుట్టూ దెబ్బతిన్న బండల మరమ్మతులు, ముఖద్వార నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పనులన్నింటికీ సుమారు రూ.10 లక్షలు అవసరమవుతాయని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మంత్రి అందిస్తున్న ప్రోత్సాహంపై మంథని ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.

NHM ఉద్యోగుల నిరవధిక సమ్మె ఏడవ రోజుకు చేరింది

- బతుకమ్మ ఆటపాటలతో ఆడపడుచుల వినూత్న నిరసన

ప్రజావాణి అక్టోబర్ 19 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాNHMపరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె నే టితో ఏడవ రోజుకు చేరుకుంది హనుమకొండ జిల్లా లో జరుగుతున్న నిరవధిక కార్యక్రమం ఈరోజు వినూత్నంగా గా సాగింది ఆడపడుచులు తమ నిర్వాదిక శిబిరాన్ని బతుకమ్మ పూలతో అందంగా అలంకరించి బతుకమ్మ ఆటపాటలతో నిరసన తెలిపారు బతుకమ్మ పండుగ వాతావరణంలోనే తమ ఉద్యోగ భద్రత కోసం నినాదించారు ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమానికి చీఎవీ వ్యవస్థాపకులు డాక్టర్ పుట్ట మహేందర్ రావు హాజరై ఉద్యోగులకు సంఘీభావం తెలిపి తమ సందేశాన్ని అందించారు ఉద్యోగ భద్రత ఆవశ్యకతను వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం గురించి వివరించారు రాష్ట్రవ్యాప్తంగా 78 క్యాడర్లలో సుమారు 17 వేల మంది NHM ఉద్యోగుల ప్రజా ఆరోగ్య సేవలో కీలకపాత్ర పోషిస్తున్నారు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన వీరికి శాశ్వత ఉద్యోగ భద్రత లేకపోవడం ఆవేదన కలిగిస్తుంది ప్రధాన డిమాండ్లు రాష్ట్రవ్యాప్తంగా 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17వేల మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ ఎటువంటి షరతులు లేకుండా రెగ్యులేషన్ చేయాలి నిరసనలో పాల్గొన్న వారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్కుద్దీన్ రాష్ట్ర కోశాధికారి నరేష్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ చంద్రమౌళి సురేందర్ కిరణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

సిద్దిపేటలో పశువుల దొంగల ముఠా పట్టివేత

- నలుగురు నిందితులు అరెస్ట్..
- 20 మేకలు, గొర్రెలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- సీసీటీవీ ఆధారాలతో కేసును ఛే దించిన పోలీసులు
- పోలీసులను అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్

ప్రజావాణి,నంగునూరు, అక్టోబరు 19: సిద్దిపేట పరిసర ప్రాంతాలలో పాటు రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా మేకలు, గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులను చిన్నకోడూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి తొమ్మిది మేకలు, 11 గొర్రెలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన దొంగతనాలు

చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన వరకొట్టు లింగం తనకు చెందిన ఆరు గొర్రెలు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నమ్మదగిన సమాచారం, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

పగలు రెక్కీ.. రాత్రి వేళల్లో చోరీలు

పోలీసుల విచారణలో మహమ్మద్ అబ్దుల్ రహమాన్ అలియాస్ ఎంసారపు శేఖర్, గొల్లెన రాజు, బొంతల రాజు, గండికోట వెంకటేశ్ అనే నలుగురు కలిసి పశువుల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. గ్రామాల శివార్లలోని మేకలు, గొర్రెల షెడ్లను లక్ష్యంగా చేసుకొని, పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో జీవాలను దొంగిలించే వారని పోలీసులు తెలిపారు. చోరీ చేసిన పశువులను కేశవపట్నం గ్రామంలోని ఓ షెడ్‌లో దాచే వారని సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి వెల్లడించారు.

నిందితుల రిమాండ్

నిందితుల నుంచి మొత్తం 20 జీవాలు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నలుగురు నిందితులను జ్యూడీషియల్ రిమాండ్ నిమిత్తం తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

పోలీసు బృందానికి సీపీ అభినందనలు

ఈ కేసును వేగంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ సీహెచ్. విద్యాసాగర్, చిన్నకోడూరు ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది తిరుపతి, పరశురాములు, సీసీఎస్ సిబ్బంది యాదగిరి, జగదీశ్ లను సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

జమ్మికుంట పట్టణంలో తోపుడు బండ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- పాడి శాలిని రెడ్డి జన్మదినం సందర్భంగా పేదలకు అండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సేవా కార్యక్రమం
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్ జావిద్ అలీ కౌన్సిలర్లు
- మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్

జమ్మికుంట అక్టోబర్ 19 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణంలో ఉపాధి కోసం తోపుడు బండ్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు అండగా నిలుస్తూ వారి జీవనోపాధికి తోడ్పడాలనే సదుద్దేశంతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సతీమణి పాడి శాలిని రెడ్డి జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమం ద్వారా నిరుపేదలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా

కల్పించేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పాడి శాలిని రెడ్డి కి జమ్మికుంట పట్టణ ప్రజల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ వైస్

చైర్మన్ జావిద్ అలీ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు ఇతర మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీల సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుప్రజాసేవే లక్ష్యం పేదల సంక్షేమమే ధ్యేయం

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.... !

- రాష్ట్ర రెవెన్యూ..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ఖమ్మం జిల్లా. కూసుమంచి క్యాంప్ ఆఫీస్ వద్ద కూసుమంచి మండల రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన మంత్రి ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నవరాత్రులలో అమ్మవారిని నిష్ఠతో పూజించి, మనసులోని కోరికలన్నీ విజయదసరి రోజున అమ్మవారు తీర్చాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానన్నారు. గతంలో ఎన్నికల సమయంలో బొమ్మలు చూపించి, సినిమాటిక్ గా ప్రకటనలు చేసి మోసం చేసిన ప్రభుత్వాలలా కాకుండా, అర్హులైన పేదవాడెవరూ నష్టపోకుండా ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనేదే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాదులో లక్ష ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా, హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించామని మంత్రి తెలిపారు. గ్రామీణ, తండా ప్రాంతాల్లో కూడా విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామన్నారు.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 30 వేల నుంచి 2 లక్షల 40 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇంకా ఎంత ఖర్చయినా మూడో, నాలుగో విడతల్లో

ఇళ్లు కట్టిస్తామని, అర్హులందరికీ అందజేస్తామని మంత్రి అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందని మంత్రి అన్నారు. ప్రతిపక్ష శాసనసభ్యుల నియోజకవర్గాల్లో కూడా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామన్నారు.

సన్నబియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ. 500 లు సన్నబియ్యానికి బోనస్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు భీమా అందిస్తున్నామని, మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, మరో 14,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో మరిన్ని ఇవ్వబోతున్నామని తెలిపారు.

గత 33 నెలల్లోనే కేవలం మహిళా సంఘాలకు రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించామన్నారు. పేదవాడి కష్టం తెలిసిన మన ప్రభుత్వం, పేదవాడి ముఖంలో ఆనందం

చూడటమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహశీల్దార్ సైదులు, హౌజింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అప్పు డబ్బుల వివాదం నేపథ్యంలో యువకుడిపై కత్తితో దాడి5 గురు నిందితులు అరెస్టు రిమాండ్ కు తరలింపు బటన్ కత్తి స్వాధీనం

- కఠిన చర్యలు తప్పవని నిందితులపై రౌడీ షీట్ ఓపెన్
- జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్ ఎస్ ఐ రవి

జమ్మికుంట అక్టోబర్ 19 (ప్రజావాణి)వల్భాపూర్ గ్రామానికి చెందిన ఎట్టపు మహేష్ (34) గత ఏడు సంవత్సరాలుగా జమ్మికుంట బస్టాండ్ సమీపంలో రిషి మొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. సుమారు ఐదు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన చిన్నాల రమేష్ వద్ద రూ.5 లక్షలు వడ్డీకి అప్పుగా తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి చెల్లించాలని పలుమార్లు అడిగినా చెల్లించలేదుఈ నేపథ్యంలో 17-10-2026న సాయంత్రం జమ్మికుంట బస్టాండ్ సమీపంలోని మొబైల్ షాప్ వద్ద చిన్నాల రమేష్, ఎట్టపు మహేష్ మధ్య అప్పు డబ్బుల విషయమై వాగ్వాదం జరిగింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన చిన్నాల రమేష్ తమ్ముడు చిన్నాల అనిల్ పై ఎట్టపు మహేష్, అతని బావమరిది మాకోటి శ్రీకాంత్ కోరపల్లి సాయి పల్లవేన రాజు నరెంగుల మహేష్ కలిసి దాడి చేసి బటన్ కత్తితో చిన్నాల అనిల్ మెడపై బలమైన గాయంచేసినట్లువిచారణలోవెల్లడైందినిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి బటన్ కత్తిని స్వాధీనం

చేసుకున్నట్లు పోలీసులు తెలిపారునిందితుల వివరాలుఎట్టపు మహేష్, తండ్రి రాజమల్లు, వయస్సు 34 సంవత్సరాలు నివాసం వల్భాపూర్ గ్రామం, వీణవంక మండలం మాకోటి శ్రీకాంత్, తండ్రి లక్ష్మయ్య, వయస్సు 28 సంవత్సరాలు స్వగ్రామం హరిపురం గ్రామం ఓదెల మండలంప్రస్తుత నివాసం జమ్మికుంటకోరపల్లి సాయి నాంపల్లి సాయి కుమార్, తండ్రి మొగిలి, వయస్సు 22 సంవత్సరాలు, నివాసం: కోరపల్లి గ్రామంజమ్మికుంటమండలం.పల్లవేన రాజు, తండ్రి ఐలయ్య, వయస్సు 21 సంవత్సరాలు నివాసం: వల్భాపూర్ గ్రామం వీణవంక మండలంనరెంగుల మహేష్ మహిపాల్, తండ్రి సదయ్య, వయస్సు 19 సంవత్సరాలునివాసం వల్భాపూర్ గ్రామం వీణవంక మండలంచట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నిందితులపై రౌడీ షీట్ ఓపెన్ చేస్తున్నట్లు జమ్మికుంట పోలీసులు హెచ్చరించారు

మంథని పట్టణాన్ని అభివృద్ధి చేసి

- గోదావరి పుష్కరాల న ందర్భంగా భారీ ఘాట్ల ఏర్పాటు.. పట్టణ రూపురేఖలు మారుస్తాం
- మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి పనులు: మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

మంథని నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 19, ప్రజావాణి: మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది మంథనిలో బతుకమ్మ పండుగను మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు.

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భారీ గోదావరి ఘాట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని, ఈ పనులతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లతో కలిసి రాత్రింబవళ్లు పనిచేస్తున్నామని తెలిపారు.

తమ్మచెరువు కట్ట వద్ద పగటిపూట చీకటి ఉంటోందని విమర్శించడం సరికాదని, రాత్రి సమయంలో అక్కడి పరిస్థితులను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. గత పదేళ్ల పాలనలో మంథని అభివృద్ధి ఎందుకు పూర్తిస్థాయిలో జరగలేదో ప్రతిపక్ష నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ్మచెరువు కట్ట పనులు 70 శాతం పూర్తయ్యాయని చెబుతున్న వారు, తమ పాలనలో వాటిని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. గతంలో కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తూ నాణ్యతలేని పనులు చేపట్టారని ఆరోపించారు.

చెరువుల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటాం

రావుల చెరువు ఆక్రమణకు గురైందన్న ఆరోపణలపై స్పందిస్తూ, ఆక్రమణలకు సంబంధించిన వివరాలను ఆధారాలతో సహా అందిస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెరువు భూమి ఒక్క అంగుళం ఆక్రమణకు గురైనా ఉపేక్షించబోమని పేర్కొన్నారు. గత పాలనలో ఉపాధి అవకాశాలు తగ్గడంతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంతోపాటు ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, టాస్క్ శిక్షణ కేంద్రం ఏర్పాటు వల్ల స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.

మంథని ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తమకు ఈ ప్రాంత అభివృద్ధిపై పూర్తి అవగాహన ఉందని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎల్లంకి వంశీ, మారుపాక నిహారిక, పెంటరి రాజు, కుర్ర లింగయ్య, జంబోజు శ్రీమతి సమ్మయ్య, ఎరుకల స్రవంతి రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి అరెల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా

- విలోచవరంలో మహా చండీయాగంలో పాల్గొన్న కేంద్ర జాయింట్ సెక్రటరీ నరహరి

మంథని నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 19 ప్రజావాణి : పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరం గ్రామంలో గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా చండీయాగంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పాల్గొన్నారు. గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీ కోదండ రామాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కావేటి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న నరహరికి గ్రామస్తులు, అమ్మవారి దీక్షలు స్వీకరించిన భవానీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన మహా చండీయాగంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవీ నవరాత్రుల సందర్భంగా భవానీ దీక్ష స్వీకరించిన నేపథ్యంలో గ్రామీణ వాతావరణంలో గ్రామస్తులతో కలిసి యాగంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటల దిగుబడిపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. మహా చండీయాగం ద్వారా రానున్న రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీగా తన పరిధిలో గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో గ్రామీణాభివృద్ధి పరిపూర్ణంగా జరగడానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నరహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రవీందర్, శ్రీ కోదండ రామాలయ కమిటీ అధ్యక్షుడు కావేటి రవికుమార్ యాదవ్, పోతారం మాజీ సర్పంచ్ జాగిరి సదానందం, ఆలయ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నంగునూరులో బెల్ట్ షాపుల దందా!

- పండుగ వేళ విచ్చలవిడిగా మద్యం విక్రయాలు..!
- కుటుంబాలను ఛిద్రం చేస్తున్న మద్యం మహమ్మారి
- యువత భవిష్యత్తుపై ఆందోళన
- వైన్ షాపుల నుంచి గ్రామాలకు మద్యం తరలింపు?
- అధికారుల నిఘా ఏదీ?
- అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

నంగునూరు, అక్టోబర్ 19 (ప్రజావాణి):

ఒకవైపు పండుగ సంబరాలు.. మరోవైపు మద్యం మత్తులో మునిగిపోతున్న కుటుంబాలు! పండుగ పూట సంతోషంగా గడపాల్సిన ఇళ్లలో మద్యం చిచ్చు రేపుతోంది. కష్టపడి సంపాదించిన సొమ్ము కుటుంబ అవసరాలకు ఖర్చు కావాల్సింది పోయి మద్యం కోసం ఖర్చవుతోంది. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు, కుటుంబ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇదంతా నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో మద్యం విక్రయాల తీరుపై స్థానికులు వ్యక్తం చేస్తున్న ఆందోళన.

దసరా పండుగ నేపథ్యంలో నంగునూరు మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు పెరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో టీ దుకాణాలు, కిరాణా షాపుల్లోనూ మద్యం విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా మద్యం సులభంగా అందుబాటులోకి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.

వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు?

మండల కేంద్రంలోని కొన్ని వైన్ షాపుల నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా గ్రామాలకు మద్యం తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనధికారికంగా మద్యం నిల్వలు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారా? అనుమతులున్న దుకాణాల నుంచి కొనుగోలు చేసిన మద్యాన్ని ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. వైన్ షాపుల నుంచి జరిగే సరఫరాపై నిఘా పెట్టాలని సూచిస్తున్నారు. అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.

మద్యం మత్తులో చితికిపోతున్న కుటుంబాలు

మద్యం తాగితే కాసేపు మత్తు.. ఆ తర్వాత కుటుంబమంతా వేదన. రోజువారీ కూలీ పనులు చేసి సంపాదించిన డబ్బులో కొంత మద్యానికి ఖర్చవుతోంది. ఇంటికి తీసుకెళ్లాల్సిన సరుకులు తగ్గిపోతున్నాయి. పిల్లల చదువుల కోసం దాచాల్సిన డబ్బు కరిగిపోతోంది. అప్పులు పెరుగుతున్నాయి. ఇంట్లో గొడవలు ఎక్కువవుతున్నాయి. కుటుంబ పోషణ కోసం శ్రమించే మహిళలకు మద్యం వ్యసనం పెను భారంగా మారుతోంది. భర్త సంపాదనలో ఎక్కువ భాగం మద్యానికే వెచ్చిస్తే ఇంటి ఖర్చులు ఎలా నడపాలన్న ప్రశ్న వారిని వేధిస్తోంది. పిల్లల అవసరాలు తీర్చలేక తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. మరికొందరు రోజువారీ అవసరాల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

మద్యం విక్రయాలు పెరిగితే ఆదాయం పెంచుకునే వారు కొందరే కావచ్చు. కానీ దాని ప్రభావాన్ని భరించేది మాత్రం కుటుంబాలే. ఈ పరిస్థితిని నియంత్రించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

యువత భవిష్యత్తుపై ఆందోళన

గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటం యువతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవాల్సిన వయసులో వ్యసనాలకు లోనైతే విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు. కుటుంబ పెద్దల అలవాట్లు పిల్లలపై ప్రభావం చూపే అవకాశం కూడా ఉందని పేర్కొంటున్నారు. మద్యం కారణంగా ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ సమస్యను కేవలం వ్యక్తిగత అలవాటుగా చూడకుండా కుటుంబ, సామాజిక సమస్యగా గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తున్నారు.

అధికారుల నిఘా ఏది?

అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉంది. అయినప్పటికీ మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులపై వస్తున్న ఆరోపణలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

మద్యం విక్రయాలు పెరిగే పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. వైన్ షాపుల నుంచి మద్యం సరఫరా, నిల్వలు, విక్రయాల తీరును పరిశీలించాలి. అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం విక్రయిస్తున్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

నంగునూరు మండలంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, మద్యం అక్రమంగా తరలిస్తున్నారా? అనుమతులు లేని చోట విక్రయిస్తున్నారా? అనే అంశాలను తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.

మద్యం వల్ల ఆర్థికంగా కుంగిపోతున్న కుటుంబాలను ఆదుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తున్నారు. యువతను వ్యసనాల నుంచి కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేసి, కుటుంబాల్లో మళ్లీ ప్రశాంతత నెలకొనేలా అధికారులు చొరవ చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నాలుగేళ్లుగా ఆసరా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- ఆసరా కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేసి ఇవ్వాలి...... సిపిఎం
- దండెంపల్లి సత్తయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి

నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి దసరా పండుగ నుంచి ఆసరా కొత్త పెన్షన్ ఇస్తామన్న ప్రకటనపై ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి ఇవ్వాలని సిపిఎం పార్టీ నల్లగొండ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా పెన్షన్ల కోసం అర్హులైన వారు ఎంతోమంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని ప్రకటనలో తెలిపారు. అర్హులందరికీ దసరా నుంచి ఆసరా కొత్త పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు నెల రోజులపాటు దరఖాస్తులు స్వీకరించి దసరా నుంచి పెన్షన్లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు వృద్ధాప్య పెన్షన్లకు దరఖాస్తులు ఆప్షన్ లేకపోవడంతో అర్హులైన వృద్ధులు అనేకమంది గ్రామీణ, పట్టణ, ప్రాంతాల్లో పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. నాలుగేళ్లలో 57 సంవత్సరాలు నిండిన పెన్షన్ రాకపోవడంతో నిరాశకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పెన్షన్ ఎప్పుడూ మంజూరు చేస్తారని దానిపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదన్నారు. 2022లో చివరిసారి చేయూత పెన్షన్ మంజూరు చేశారని అప్పటినుంచి నాలుగేళ్ల గడిచిన కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని తెలిపారు. ఈ ఏడాది దసరాకు ఆసరా కొత్త పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఫైలేరియా, బోదకాలు, చేనేత, గీత కార్మికులు, దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని, అర్హులైన వృద్ధులకు కూడా పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net

బతుకమ్మ పూలు నవ్వుతాయి.. బతుకులు ఏడుస్తాయి

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజావాణి) .బతుకమ్మ అంటేనే బతుకు.. బతుకమ్మ అంటేనే కన్నీళు ,,.తొమ్మిది రోజులు.. తొమ్మిది రకాల పూలు.. తొమ్మిది రకాల కష్టాలు..బతుకమ్మను పేర్చడం అంటే.. ఆడబిడ్డ తన బతుకును పేర్చుకోవడమే..పొద్దున లేచిన దగ్గర నుంచి.. పూల కోసం అడవంతా తిరగడం.. తంగేడు, గునుగు, బంతి, చామంతి ఏరుకోవడం..అత్తింటి కష్టాలు, పుట్టింటి జ్ఞాపకాలు.. అన్నీ కలిపి బతుకమ్మలో దాచి..బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..” అని పాడుతుంటే.. ఆ పాటలో కన్నీళ్లు కూడా ఉంటాయి సార్..ఎందుకంటే.. ప్రతి బతుకమ్మ వెనక ఒక ఆడబిడ్డ కథ ఉంటుంది.. ఒక తల్లి ఆరాటం ఉంటుంది..చివరి రోజు సద్దుల బతుకమ్మ రోజు.. చెరువులో బతుకమ్మను వదిలేటప్పుడు.. ఆడబిడ్డలు ఏడవని వారు ఉండరు..తమ కష్టాలన్నీ ఆ నీళ్లలో వదిలేసి వస్తున్నామని.. మళ్ళీ ఏడాది వరకు బతుకు పోరాటం చేయాలని..

దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై ప్రమోద్ కుమార్

- ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

పెద్దవంగర, అక్టోబర్ 19 (ప్రజావాణి):.దసరా పండుగను పురస్కరించుకుని మండల ప్రజలకు ఎస్సై సీహెచ్. ప్రమోద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ పండుగను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.పండుగ సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పండుగకు ఊర్లకు వెళ్లేవారు ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంటికి తాళాలు వేసి వెళ్లాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. యువత ఎలాంటి గొడవలకు పాల్పడకుండా శాంతిభద్రతలకు సహకరించాలని సూచించారు.ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ సురక్షితంగా దసరా పండుగ జరుపుకోవాలని ఎస్సై ప్రమోద్ కుమార్ కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట గొప్ప వరం..

- సర్పంచి కుమార్

ప్రజావాణి,ఇనుగుర్తి: సీఎం రిలీఫ్ ఫండ్ బాధిత పేదల పాలిట గొప్ప వరమని సర్పంచి తమ్మడపల్లి కుమార్ అన్నారు.మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన 12 మందికి రూ.3 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా.మురళి నాయక్ నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి తో కలిసి సర్పంచి కుమార్ సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కార్యక్రమం లో వార్డు సభ్యులు గుజ్జునూరి శ్రీకాంత్,మహంకాళి అనూష సలీం,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,నాయకులు దేవులపల్లి వెంకన్న,కొలిపాక నారాయణ,గుజ్జునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

పూలతో గుమ్మమైపోయిన పస్రా రాంపూర్.. ఘనంగా బతుకమ్మ వేడుకలు

గోవిందరావుపేట (ప్రజావాణి):-గోవిందరావుపేట మండలం పస్రా రాంపూర్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఆడబిడ్డలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మలు పేర్చారు.రంగు రంగుల పూలతో బతుకమ్మలు కనువిందు చేశాయి.బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో హోరెత్తించారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు జరిగాయి.మహిళల ఉత్సాహం చూసి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ సంబరాల్లో పాల్గొన్నారు.బతుకమ్మ పండుగతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.ఆడబిడ్డల ఆనందం చూసి తీరాల్సిందే అంటూ స్థానికులు చెబుతున్నారు.పస్రా రాంపూర్ లో బతుకమ్మ అంటేనే ఓ బ్రాండ్ అని నిరూపించారు.వేడుకలు ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.మొత్తంగా పస్రా రాంపూర్ బతుకమ్మ వేడుకలు చరిత్రలో నిలిచిపోతాయని అంటున్నారు.

అందోల్ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి: మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

మన సమగ్ర ప్రజావాణి। అక్టోబర్ 19। అందోల్: జిల్లా ప్రతినిధిఅందోల్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. దసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.విజయదశమి పర్వదినం ప్రతి కుటుంబంలో సంతోషాలను నింపాలని, ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని ఆకాంక్షిస్తూ అందోల్ నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

వచ్చే ఏడాది విజయదశమి నాటికి జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాలి

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- టన్నెల్‌తో పాటు, పాలేరు లింక్ కాలువ పనులు పూర్తి చేయాలి.
- కాలువల నిర్మాణానికి రైతులు సహకరించాలి.
- ప్రతి నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం.

భద్రాద్రి జిల్లా బ్యూరో, అక్టోబర్ 19 (మన ప్రజావాణి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామ పరిధిలోని భోజ్య తండా అటవీ ప్రాంతంలో, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పథకంలో ప్యాకేజీ నంబర్ 8 కింద నిర్మిస్తున్న జూలూరుపాడు టన్నెల్ పనులను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టన్నెల్ నిర్మాణం, పాలేరు లింక్ కాలువ పనులు, ప్రాజెక్టు అనుసంధానంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టులో కీలకమైన జూలూరుపాడు టన్నెల్ పనులను వేగవంతం చేసి వచ్చే విజయదశమి నాటికి పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. టన్నెల్ పనులతో పాటు పాలేరు లింక్ కాలువ నిర్మాణాన్ని సమాంతరంగా చేపట్టి, టన్నెల్ పూర్తయ్యేలోగా కాలువ పనులు కూడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థ సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గతంలో భారీ మట్టి కట్టల నిర్మాణంపై నిపుణుల కమిటీ సాంకేతిక అభ్యంతరాలు వ్యక్తం చేయడం తో , టన్నెల్ నిర్మాణంపై సమగ్ర సమీక్ష నిర్వహించిన అనంతరం ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. నిపుణుల కమిటీ సూచనల మేరకు టన్నెల్ నిర్మాణం సురక్షితమైనదిగా, పనులను వేగంగా పూర్తి చేసేందుకు అనుకూలమైనదిగా నిర్ధారించినట్లు తెలిపారు. టన్నెల్ నిర్మాణం పూర్తయితే గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్‌కు తరలించేందుకు మార్గం సుగమమవుతుందని తెలిపారు .

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ముఖ్యమంత్రి 4 వేల కోట్లు ఆమోదం తెలిపారని వెల్లడించారు. ఆయా నియోజకవర్గాల్లో కాలువల నిర్మాణానికి అవసరమైన భూముల విషయంలో రైతులను ఒప్పించి, పనులు ముందుకు సాగేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని, భూముల సర్వే ఆధారంగా అర్హులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గోదావరి జలాలను వినియోగించుకుని జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, రిజర్వాయర్లను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. సింగభూపాలెం, అన్నదైవం, వెంగళరాయసాగర్, వైరా, లంకాసాగర్ తదితర ప్రాజెక్టులకు నీటిని అందించడం ద్వారా రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మారెళ్ళపాడు లిఫ్ట్ ద్వారా పినపాక ప్రాంతంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు.

జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే, పాలేరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కూడా సాగునీటి సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి రైతులకు సూచించారు. సాగునీటితో పాటు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా నీరు, విద్యుత్‌ను జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో చేతికొచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. పంటలు ఎండిపోయి రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జూలూరుపాడు--వినోబానగర్ గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం కాలువలో నీటి ప్రవాహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు.

జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు కరువు పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు గోదావరి జలాల వినియోగం కీలకమని మంత్రి అన్నారు. జూలూరుపాడు టన్నెల్, అనుసంధాన కాలువల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాహిత్య రంగంలో మలిచేట్టి కుమార్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

- 2026 విజయదశమి పురస్కారానికి ఎంపిక హైదరాబాద్‌లో ఘన సత్కారం
- స్వర్ణ కంకణం పురస్కార పత్రం మెమెంటోశాలువాతో సన్మానం సాహిత్య సేవలకు దక్కిన అరుదైన గౌరవం

జమ్మికుంట అక్టోబర్ 19 (ప్రజావాణి)జాతీయ స్థాయిలో మెరిసిన సాహితీ ప్రతిభప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మలిచేట్టి కుమార్‌కు అరుదైన గౌరవంసాహిత్య రంగంలో తనదైన ముద్ర వేస్తూ సాహితీ సేవలతో గుర్తింపు పొందుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మలిచేట్టి కుమార్‌కు జాతీయ స్థాయిలో విశేష గౌరవం లభించింది. సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ 2026 జాతీయ స్థాయి విజయదశమి పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు విద్యారంగంలో తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే సాహిత్యంపై మక్కువతో ముందుకు సాగుతున్న కుమార్‌కు ఈ గుర్తింపు లభించడం సాహితీ వర్గాల్లో ఆనందాన్నికలిగించిందిత్యాగరాయ గానసభ వేదికగా పురస్కార ప్రదానోత్సవంహైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభ సంగీత నాట్య కళా వేదికపై ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మలిచేట్టి కుమార్‌కు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ ఆరో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం సాహితీ వాతావరణంలో ఘనంగా జరిగింది. సాహిత్యం కళలు సాంస్కృతిక రంగాలకు సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ వేడుకలో భాగంగా కుమార్‌ను ప్రత్యేకంగా సన్మానించారుస్వర్ణ కంకణంతో ఘన సన్మానంఈ సందర్భంగా మలిచేట్టి కుమార్‌కు స్వర్ణ కంకణం ధరింపజేసి, పురస్కార పత్రం, మెమెంటో అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి ఆయన సాహిత్య సేవలను కొనియాడారు గౌరవ అతిథుల సమక్షంలో నిర్వహించిన ఈ ఆత్మీయ సన్మానం ఆయనకు లభించిన గౌరవానికి ప్రతీకగా నిలిచింది. జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం ఆయన సాహిత్య ప్రస్థానంలో ఒక ముఖ్యమైనఘట్టంగానిలిచిందిసాహితీ సేవలకు గుర్తింపు మరింతకృషికిప్రోత్సాహంసాహిత్యం అనేది సమాజానికి ఆలోచనలను అందించే శక్తివంతమైన మాధ్యమమని, సాహితీ రంగంలో కృషి చేస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మంది సృజనాత్మక రంగాల వైపు అడుగులు వేయడానికి అవకాశం కలుగుతుందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. సాహిత్య రంగంలో మలిచేట్టి కుమార్ చేస్తున్న కృషిని గుర్తించి జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక చేయడం అభినందనీయమని పేర్కొన్నారువిద్యార్థులకు విద్యాబోధన చేస్తూ విద్యారంగంలో తనదైన బాధ్యతలను నిర్వర్తించడంతో పాటు సాహితీ రంగంలోనూ గుర్తింపు పొందడం విశేషమని పలువురు కొనియాడారు. ఈ తరహా పురస్కారాలు సాహితీవేత్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు వారి సేవలకు తగిన గుర్తింపును అందిస్తాయనిపేర్కొన్నారుపురస్కారం అందించిన సంస్థకు కృతజ్ఞతలుతన సాహిత్య సేవలను గుర్తించి జాతీయ స్థాయి విజయదశమి పురస్కారానికి ఎంపిక చేయడంతో పాటు స్వర్ణ కంకణం పురస్కార పత్రం మెమెంటో శాలువాతో ఘనంగా సత్కరించిన శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ అధ్యక్షుడు దూడపాక శ్రీధర్‌కు మలిచేట్టి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుతన కృషిని గుర్తించి అందించిన ఈ గౌరవం సంతోషాన్ని కలిగించిందని, సాహిత్య రంగంలో మరింత బాధ్యతతో ముందుకు సాగేందుకు ఈ పురస్కారం ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. సాహిత్యానికి, కళా సేవలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతిభావంతులను గౌరవిస్తున్న శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థకు ఆయన అభినందనలు తెలిపారుజాతీయ స్థాయి విజయదశమి పురస్కారంతో మలిచేట్టి కుమార్‌కు లభించిన ఈ గౌరవం సాహిత్య రంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా నిలవడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని సాహితీ సేవలు అందించేందుకు స్ఫూర్తినిస్తుందని పలువురు ఆకాంక్షించారు.

టేకుమట్ల మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

- జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్

టేకుమట్ల/అక్టోబర్19:విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని టేకుమట్ల మండల ప్రజలకు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, మేధావులు, పాత్రికేయులు మరియు అన్ని వర్గాల ప్రజలకు దొంతుల శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషించిన మాజీ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయదశమి ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. టేకుమట్ల మండల ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నెల్లికుదురు ప్రజావాణి కి ఒకే దరఖాస్తు..

ప్రజావాణి,నెల్లికుదురు:ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వారం వారం మండల స్థాయిలో ప్రవేశపెట్టిన ప్రజావాణి కొనసాగుతోంది. మండల కేంద్రం నెల్లికుదురు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో సింగారపు కుమార్ తోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.కాగా మంగళవారం దసరా పండుగ ఉన్నందున అందరూ పండగ బిజీలో ఉండడంతో ప్రజా సమస్యలపై వినతులు గతంలో తరహాలో రాలేదు.ప్రజావాణి కి ఒకే దరఖాస్తు:ఎంపీడీవో ప్రజావాణి కి మండల వ్యాప్తంగా ఒక (01)దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. సంబంధిత దరఖాస్తు ట్రైబల్ వెల్ఫేర్ కు చెందినదని చెప్పారు.ప్రజావాణిలో పలు శాఖలకు చెందిన అధికారులు హాజరవుతున్న దృష్ట్యా సమస్యలు పరిష్కరించడానికి ఇది ఒక చక్కని వేదికని,మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంథని నియోజకవర్గానికి రూ.14.76 కోట్ల నిధులు

- గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ,మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి మంజూరు.
- ఐదు మండలాల్లో అభివృ ద్ధి పనులకు నిధుల కేటాయింపు.
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రజాప్రతి నిధులు,కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు.

మంథని,మన సమగ్ర ప్రజావాణి,అక్టోబరు 19మంథని నియోజకవర్గం లోని పెద్దపల్లి జిల్లాకు చెందిన ఐదు మండలాల్లో గ్రామ పంచాయతీ,అంగన్‌వాడీ కేంద్రాలు, స్వయం సహాయక మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి రూ.14.76 కోట్ల నిధులు మంజూరయ్యాయి.మంథని,ముత్తారం, రామగిరి,కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల్లో నూతన భవనాల నిర్మాణానికి ఈ నిధులను కేటాయించారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతోపాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం, మహిళా సంఘాల కార్యకలాపాలకు అనువైన వసతులు కల్పించడం ఈ నిర్మాణాల ప్రధాన ఉద్దేశం.

మూడు విభాగాల్లో నిధుల కేటాయింపు...

నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.80 లక్షలు కేటాయించారు.మంథని మండలంలోని గుంజపడుగు,లక్కేపూర్ గ్రామాలతోపాటు రామగిరి మండలంలోని రాజాపూర్, కమాన్‌పూర్ మండలంలోని గొల్లపల్లిలో ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.16 కోట్లు కేటాయించారు. ఐదు మండలాల్లోని వివిధ గ్రామాల్లో కొత్త భవనాలను నిర్మించనున్నారు.ఒక్కో అంగన్‌వాడీ భవనానికి రూ.12 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఈ నిర్మాణాలు దోహదపడనున్నాయి.

మహిళా స్వయం సహాయక సంఘాల గ్రామ సంస్థల వీఓ భవనాల నిర్మాణానికి రూ.8.80 కోట్లు కేటాయించారు.ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశాలు, సమూహ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ భవనాలు ఉపయోగపడనున్నాయి.

రామగిరి మండలానికి ప్రత్యేక కేటాయింపులు...

రామగిరి మండలంలోని బేగంపేట,రత్నాపూర్, కల్వచెర్ల, లద్నాపూర్, నాగేపల్లి,సింగిరెడ్డిపల్లి, ఉప్పర్ల కేసారం, చందనాపూర్,సుందిళ్ల తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించారు.అలాగే ఆదివారంపేట ,నవాబ్‌పేట, పన్నూర్,బుధవారంపేట, జల్లారం,ముస్త్యాల, పెద్దంపేట,రాజాపూర్, వెంకట్రావుపల్లి, లోంకకేసారం,రత్నాపూర్, సుందిళ్ల గ్రామాల్లో మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు...

నియోజకవర్గంలోని ఐదు మండలాలకు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, సర్పంచులు,గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతోపాటు మహిళా సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన భవనాలు అందుబాటులోకి వస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

చెడుపై మంచి విజయం సాధించాలి.. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి!

- కుప్పానగర్ గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన జి. శివకుమార్

కుప్పానగర్, అక్టోబర్ 19 (ప్రజావాణి:)సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామ ప్రజలందరికీ దసరా పండుగ సందర్భంగా జి. శివకుమార్ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.దసరా పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ధర్మం, న్యాయం, సత్యం ఎల్లప్పుడూ విజయం సాధిస్తాయనే గొప్ప సందేశాన్ని అందిస్తుందని జి. శివకుమార్ పేర్కొన్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, ఐకమత్యంతో కలిసిమెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, రైతులు, కార్మికులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. కుప్పానగర్ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరి జీవితాల్లో విజయదశమి వెలుగులు నింపాలని జి. శివకుమార్ కోరుకుంటూ మరోసారి గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ,వాహన పూజలు

- జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరుపున విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణివిజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజలు, ఎం.టి. విభాగంలో వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు విద్య, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విజయపథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ నిర్వహించి, విధి నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆయుధాలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. శక్తికి, ధైర్యానికి, విజయానికి ప్రతీకగా నిలిచే దుర్గామాతను ప్రార్థిస్తూ, పోలీస్ సిబ్బంది ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా ఎం.టి. విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అత్యవసర సమయాల్లో సత్వర సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. విజయదశమి పండుగ పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కూడా సుఖసంతోషాలు, ఆరోగ్యం, విజయాలను అందించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో నల్లగొండ జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ నాగరాజు, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్, నల్లగొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, నరసింహ, సురప్ప నాయుడు, హరిబాబు, కళ్యాణ్ రాజ్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి జన్మదిన వేడుకలు

హుజూరాబాద్ ప్రజావాణి అక్టోబర్ :19 హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి జన్మదిన వేడుకలను హుజూరాబాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంగరంగ వైభవంగా నిర్వహించారుఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి, బాణసంచా వెలుగుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారుచిన్న వ్యాపారులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమంశాలిని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని, హుజూరాబాద్ పట్టణంలోని చిన్న వ్యాపారులకు తోపుడు బండ్లను అందజేసి వారి జీవనోపాధికి అండగా నిలిచారు. చిన్న వ్యాపారులు ఆర్థికంగా ఎదిగి, తమ కుటుంబాలను సంతోషంగా పోషించుకోవాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారుఈ సందర్భంగా పాడి శాలిని రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారుసేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు జరుపుకోవడం అభినందనీయం

ఆకట్టుకున్న పుట్టపహాడ్ ప్రీమియర్ లీగ్ (PPL--7)

- యువతను ప్రోత్సహించిన దాతలు సంజంగారి నర్సింహ రెడ్డి, చిల్ల వినయ్ కుమార్

పరిగి / కులకచర్ల అక్టోబర్ 19 (ప్రజావాణి) :గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన పుట్టపహాడ్ ప్రీమియర్ లీగ్ (PPL) సీజన్--7 క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసింది. స్థానిక యువత క్రీడాస్ఫూర్తితో తలపడిన ఈ పోటీలకు గ్రామ ప్రముఖులు, దాతల నుంచి విశేష స్పందన లభించింది.యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు సంజంగారి నర్సింహ రెడ్డి ముందుకొచ్చి టోర్నమెంట్ ప్రైజ్ మనీ నిమిత్తం రూ.15,000 ఆర్థిక విరాళాన్ని అందించారు. ఈ మొత్తంలో విజేతగా నిలిచిన జట్టుకు రూ.10,000, రన్నరప్ జట్టుకు రూ.5,000 అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, క్రీడాకారుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసేందుకు విజేతలకు అందించే ఆకర్షణీయమైన ట్రోఫీలను చిల్ల వినయ్ కుమార్ స్పాన్సర్ చేశారు.గ్రామాల్లో యువత శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని, అలాంటి టోర్నమెంట్లకు దాతలు అండగా నిలవడం హర్షణీయమని గ్రామస్తులు కొనియాడారు. క్రీడలను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందించిన సంజంగారి నర్సింహ రెడ్డి, చిల్ల వినయ్ కుమార్‌లకు టోర్నమెంట్ నిర్వాహకులు, గ్రామ యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముగిసిన బతుకమ్మ సంబరాలు.... నేటి దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు

మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి అక్టోబర్:19 జగ్గారెడ్డి, నిర్మల ఆధ్వర్యం లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగ, నేటి దసరా వేడుకలకు సిద్ధమైన అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డిలో దసరా వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి వేదిక, సౌండ్, సీటింగ్ ఏర్పాట్లపై నిర్వాహకులకు పలు సూచనలు రావణ దహనం, బాణాసంచా కాల్చే సమయంలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం సంగారెడ్డి లో సద్దుల బతుకమ్మ సంబురాలు ముగిశాయి.. ఇక దసరా ఉత్సవాల సందడి మొదలైంది. బతుకమ్మ వేడుకలతో పూల పరిమళాలు వెదజల్లిన సంగారెడ్డి పట్టణం ఇప్పుడు విజయదశమి వేడుకలకు ముస్తాబవుతోంది. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా ముగియగా అంబేద్కర్ స్టేడియంలో దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కింది బజార్ చెరువు కట్టపై ఎనిమిది టన్నుల పూలతో ఏర్పాటు చేసిన 32 అడుగుల మహా బతుకమ్మ, ఆరు వేదికలపై మహిళల ఆటపాటలు, కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది మహిళల సందడితో బతుకమ్మ సంబురాలు ముగిశాయి.దసరా ఏర్పాట్లపై జగ్గారెడ్డి ప్రత్యేక దృష్టి సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న దసరా వేడుకల ఏర్పాట్లను సోమవారం రాత్రి జగ్గారెడ్డి స్వయంగా పరిశీలించారు. స్టేడియం అంతటా కలియతిరుగుతూ వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, ప్రేక్షకుల సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన వేదిక ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు వివరించారు. సామాన్య ప్రజలు సైతం కార్యక్రమాలను సౌకర్యవంతంగా వీక్షించేలా సీటింగ్ ఉండాలని సూచించారు చివరి వరుసకూ స్పష్టంగా వినిపించేలా సౌండ్ దసరా ఉత్సవాల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల ప్రదర్శనలు స్టేడియంలోని ప్రతి ఒక్కరినీ అలరించేలా ఏర్పాట్లు ఉండాలని జగ్గారెడ్డి సూచించారు. ముఖ్యంగా వేదికపై నుంచి వచ్చే శబ్దం స్టేడియం చివరి వరుసలో కూర్చున్న వ్యక్తికి సైతం స్పష్టంగా వినిపించేలా అత్యాధునిక సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన భారీ రావణాసురుడి ప్రతిమను జగ్గారెడ్డి పరిశీలించారు. రావణ దహనం నిర్వహించే సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై నిర్వాహకులతో చర్చించారు. రావణ దహనాన్ని తిలకించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం దసరా వేడుకల్లో భాగంగా కాల్చేందుకు సిద్ధం చేసిన బాణాసంచాను పరిశీలించారు. బాణాసంచా కాల్చే సమయంలో భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వీక్షకులకు సురక్షిత దూరంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.గత మూడు దశాబ్దాలుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి ప్రతిమ దహనం, ఆకట్టుకునే బాణాసంచా ప్రదర్శనలు, ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి.బతుకమ్మ సంబురాలతో ఇప్పటికే పండుగ శోభను సంతరించుకున్న సంగారెడ్డి పట్టణంలో దసరా వేడుకలను సైతం అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బతుకమ్మ పాటల సందడి ముగిసిన వెంటనే విజయదశమి వేడుకల హడావుడి మొదలవడంతో పట్టణంలో పండుగ వాతావరణం కొనసాగుతోంది.ఈ కార్యక్రమం లో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు జార్జ్, బొంగుల రవి,కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీహరి, బెస్త నగేష్ తదితరులు పాల్గొన్నారు

దసరా పర్వదినం.. ప్రజల జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలి!

- కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు బీజేపీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు విజయదశమి శుభాకాంక్షలు

కూకట్‌పల్లి, అక్టోబర్ 19 (ప్రజావాణి) చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పర్వదినం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హృదయపూర్వక దసరా శు భాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతనోత్సాహాన్ని నింపాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ విజయం, శాంతి, సమృద్ధి కలగాలని కోరుకున్నారు.ధర్మం, న్యాయం, సత్యం ఎల్లప్పుడూ విజయం సాధిస్తాయనే సందేశాన్ని విజయదశమి పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని, సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు.పండుగను ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఈ విజయదశమి సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

మంగళవారం,
అక్టోబర్ 20, 2026
మన సమస్యల ప్రజావాణి తెలుగు డైలీ

అశ్వారావుపేట ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ రమేష్ బాబు

- అభివృద్ధి, ప్రజా ఆరోగ్యం, సంతోషమే ధ్యేయంగా మున్సిపాలిటీ అడుగులు

అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్,అక్టోబర్ 19: విజయదశమి (దసరా) పవిత్ర పండుగను పురస్కరించుకుని అశ్వారావుపేట మండల మరియు మున్సిపల్ ప్రజలందరికీ మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ మరియు వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ప్రజారోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత:అశ్వారావుపేటను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచి అభివృద్ధి పథంలో నిలపడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంట్లో ఆయురారోగ్యాలు, వర్ధిల్లే సమృద్ధి ఉండాలని, నిత్యం సంతోషం, ప్రశాంతత, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి:దుర్గాదేవి దివ్య ఆశీస్సులతో అశ్వారావుపేట ప్రాంతం ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా మరింత పురోగతి సాధించాలని వారు అభిలాషించారు. పండుగ వేడుకలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులు మరియు మిత్రులతో కలిసి ఆనందోత్సవాలు, సంతోషాల మధ్య సురక్షితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఉద్దాన గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయ ఎన్నికల వేడి సందడి.

- గెలుపు ధీమా గణాంకాలతో అధికార పార్టీ
- కూటమి సర్కారు వైఫల్యాలు తమను గె లిపిస్తేసియాని ప్రతిపక్ష పార్టీ అంచనా
- గతములో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ వైసిపి పార్టీ దక్కించుకుంది.

పలాస ప్రజావాణి ప్రతినిధి ప్రశాంత ఉద్దానం గ్రామాల్లో స్టానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత ఇక్కడ ఎన్నికల వాతావరణము వేడెక్కుతుంది.రెండో విడత ఎన్నికలకు సంబంధించి ఈ నెల 23న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు.. దీంతో ఎంపీటీసీ, అలాగే జెడ్పీ టీసీ అభ్యర్ధులు కోసము నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో ఉద్దాన ప్రాంత గ్రామాల్లో ఎన్నికల వేడి నడుస్తుంది.ఈ అదికార పార్టీ గెలుపు కోసం సరైనా అభ్యర్థులను నిలబెట్టేందుకు రంగము సిద్ధము చేస్తున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలైంది.సర్పంచ్, ఎంపీటీసీ, ఎన్నికలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పలాస నియోజకవర్గంలోని మూడు మండలాల్లో పోటీ అభ్యర్థుల కోసం ఆయా పార్టీలు నాయకులు పరుగులు పెడుతున్నారు. పల్లె గ్రామాల్లో రాజకీయాలపై, రచ్చబండ రాజకీయాలు జరుగుతున్నాయి.ఐదేళ్ల భవిష్యత్తుకు ప్రజల ఓటు తో నిర్ణయం జరగనుంది. అభివృద్ధి చేసే వ్యక్తుల గూర్చి ప్రజలు ఆలోచిస్తున్నారు. కొందరు ఓటర్లు అభ్యర్థులు ఎవరని వేచి చూస్తున్నారు.నియోజకవర్గ పరిధిలో వైఎస్ఆర్సిపి, కూటమి ప్రభుత్వం, అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యతలను ఆయా పార్టీల నాయకులు చేపడుతున్నారు.

కాశీబుగ్గ ఎస్ బి ఎస్ హైస్కూల్లో ఘనంగా దుర్గా పూజ ఉత్సవము..

- పాల్గొన్న విద్యార్డులు వారి తల్లి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు.
- దుర్గా దేవి ఆశీస్సులు అందరికి అందాలి
- చెడుపై మంచి విజయం సాధించడమే విజ యదశమి లక్ష్యము నిర్వాహకులు..

పలాస ప్రజావాణి ప్రతినిధి పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ ఎస్ బీఎస్ హైస్కూల్లో ఘనంగా దుర్గా పూజ ఉత్సవము జరిగింది.ఈ సందర్భంగా హైస్కూల్ నిరాహులు బి వెంకటరావు మాస్టర్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పాఠశాలలో ప్రతీ ఏటా దుర్గాదేవి ఉత్సవం చూస్తుంటామని తెలిపారు.ఈ ఏడాది కూడ ఆదివారము దుర్గాదేవి ఉత్సవం నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గానికి అవకాశం కల్పిస్తాం

- మంత్రి సవిత

అనంత పురం బ్యూరో అక్టోబర్ 19 ప్రజా వాణి పెనుకొండ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల మండలానికి చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు మంత్రి సవితను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు మంత్రిని కోరారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ వడ్డెర సామాజిక వర్గానికి ఇప్పటికే తగిన ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పదవితో పాటు గోరంట్లలో సింగిల్ విండో అధ్యక్ష పదవిని కూడా వడ్డెర సామాజిక వర్గానికి కల్పించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వడ్డెర సామాజిక వర్గానికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు కూటమి నాయకులు కార్యకర్తలు వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు...

సద్దుల బతుకమ్మ రోజు పూల పరిమళానికి పల్లె పరవశం...

- రేగళ్ల పెద్దతండాలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబురాలు..
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన వేడుకలు
- సర్పంచ్ లావుడ్యా పూర్ణ ఆధ్వర్యంలో మహిళల ఆటపాటలతో మార్మోగిన గ్రామ పంచాయతీ ఆవరణ..

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 19 (మన ప్రజావాణి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రేగళ్ల పెద్దతండాలో పూల పరిమళాలు, మహిళల ఆటపాటల మధ్య అంబరాన్నంటింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల పెద్దతండా గ్రామంలో సర్పంచ్ లావుడ్యా పూర్ణ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామ పంచాయతీ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో పంచాయతీ ఆవరణ పండుగ కళను సంతరించుకుంది.

పూల పండుగలో తెలంగాణ సంప్రదాయాల సందడి

ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను అందంగా పేర్చి బతుకమ్మలను సిద్ధం చేయడం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బతుకమ్మల చుట్టూ చేరిన మహిళలు సంప్రదాయ గీతాలను ఆలపిస్తూ సందడి చేశారు. మహిళల ఉత్సాహం, పూల అందాలు, పండుగ వాతావరణం గ్రామంలో ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, తరతరాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక వారసత్వానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి: సర్పంచ్ లావుడ్యా పూర్ణ

ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర్ణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప పండుగను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి సామూహిక వేడుకలు మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు గ్రామ ప్రజల మధ్య ఆత్మీయతను బలోపేతం చేస్తాయని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐక్యతను చాటిన బతుకమ్మ సంబురాలు..

పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తూ నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు గ్రామ మహిళల్లో ఆనందోత్సాహాలను నింపాయి. పూలతో పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, సామూహిక ఆటపాటలతో రేగళ్ల పెద్దతండాలో పండుగ సందడి నెలకొంది. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పిన ఈ వేడుకలు గ్రామ ఐక్యతకు, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి. బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, ప్రకృతిపై ప్రేమ, మన సంస్కృతికి జీవం పోసే అపురూపమైన సంప్రదాయం.

మహిళాభివృద్ధి కోసమే కుట్టు మిషన్ల పంపిణీ

- జాతీయ ఎస్టి కమిషన్ హుస్సేన్ నాయక్
- నెల్లికుదురు ఇనుగుర్తి మండలాలకు 224 మిషన్లు పంపిణీ

ప్రజావాణి,నెల్లికుదురు/ ఇనుగుర్తి: మహిళాభివృద్ధి కోసమే కుట్టు మిషన్ల పంపిణీ చేస్తున్నట్లు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.మండల కేంద్రం నెల్లికుదురు ప్రభుత్వ విద్యాసంస్థల సముదాయ ఆవరణంలో నెల్లికుదురు ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 224 మంది మహిళలకు సామాజిక బాధ్యతలో భాగంగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కార్పొరేట్ సహకారంతో సోమవారం హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ వివిధ సంస్థల సహకారంతో ఉన్నత విద్య విద్యార్థులకు లాప్టాప్ లు,రైతులకు స్ప్రే పంపులు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే బాలికలకు సైకిళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా తనకు ప్రజలు అవకాశం కల్పించినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి సిఫారసు చేయడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా తనను నియమించారన్నారు. దీంతో దేశవ్యాప్తంగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని వివరించారు. దేశవ్యాప్తంగా ఎంతోమంది ఎస్టీల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు ఒద్దిరాజు రామచంద్ర రావు,ఎడ్ల అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మదన్ లాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లాని పాపారావు, గుగులోతు నవీన్ నాయక్,బాదావత్ సురేష్,రాస యాకిరెడ్డి,బీర వెల్లి యాదగిరి రెడ్డి,పర్నె ప్రభాకర్ రెడ్డి, తోట రమేష్,సురేష్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

- అట్టహాసంగా - రావణ దహనం కన్నుల పండుగ -
- విగ్రహ దాత భూషణం ముదిరాజ్ కు ఘన సత్కారం

పెద్దశంకరంపేట, అక్టోబర్ 18 ప్రజావాణి ప్రతినిధి బాలరాజు): పెద్దశంకరంపేట మండల కేంద్రం భక్తి పారవశ్యంతో పులకించింది. గంగపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు రాత్రి ఘనంగా ముగిశాయి. ఉత్సవాల చివరి రోజున నిర్వహించిన రావణ కష్టం రావణ దహనం కార్యక్రమం మండలంలోనే హైలెట్ గా నిలిచింది.

విగ్రహ దాతగా కే. భూషణం ముదిరాజ్ సేవలు:

ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాన్ని ప్రముఖ దాత, సామాజిక సేవకుడు కే. భూషణం ముదిరాజ్ తన సొంత ఖర్చులతో అందించారు. అమ్మవారి విగ్రహ దాతగా ముందుకు వచ్చిన భూషణం ముదిరాజ్ గారిని గంగపుత్ర యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

తొమ్మిది రోజులు అమ్మవారికి విశేష పూజలు:

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, సాయంత్రం లలితా సహస్రనామ పారాయణ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ, కోలాటం ఆడుతూ అమ్మవారిని కొలిచారు.

రావణ కష్టం – చెడుపై మంచి విజయం:

ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రావణ దహనం నిన్న రాత్రి కన్నుల పండుగగా జరిగింది. దాదాపు 15 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారీ రావణ విగ్రహాన్ని యూత్ సభ్యులు దహనం చేశారు. రావణుడు చేసిన కష్టాలు, అతని అహంకారం నశించి, రాముడు విజయం సాధించినట్టుగా, మనలోని చెడు కూడా నశించాలనే సందేశంతో ఈ రావణ కష్టాన్ని నిర్వహించారు. రావణ విగ్రహం భగ్గున మండుతుండగా, చుట్టూ ఉన్న వందలాది మంది భక్తులు "జై శ్రీరామ్, జై దుర్గా భవానీ" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆ దృశ్యం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా గంగపుత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, "ఉత్సవాలు నిర్వహించడం అంటే సులభం కాదు. ఈరోజు రావాలి, కష్టాలను కూడా ఎదుర్కోవాలి. ఎన్నో ఆటంకాలు, కష్టనష్టాలు వచ్చినా, అందరం ఐక్యంగా ఉండి ఈ నవరాత్రి ఉత్సవాలను, రావణ దహనాన్ని విజయవంతం చేశాం. మా యూత్ సభ్యుల కృషి, గ్రామ పెద్దల సహకారం, విగ్రహ దాత భూషణం ముదిరాజ్ గారి చేయూతతోనే ఇది సాధ్యమైంది. రావణ దహనం ద్వారా చెడుపై మంచి గెలుస్తుందని, ఎన్ని కష్టాలు వచ్చినా ధర్మమే గెలుస్తుందని చాటిచెప్పాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు,మహిళా సంఘాలసభ్యులు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు

ప్రశాంతతకు నిలయమైన అనంతపురం లో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు

- కూటమి నేతల్లో ఓటమి భయం
- పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని సామాన్యుల ఆస్తులపై కన్ను
- రేషన్ బియ్యంను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్న ఎమ్మెల్యే అనుచరులు
- కూటమి అరాచక పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు
- అనంతపురం లో ఏ డివిజన్ కు వెళ్లినా వైయస్సార్ సీపీ అభ్యర్థులకు బ్రహ్మరథం
- వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ తోపాటు, 62 మంది కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం
- నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రి తో పాటు పలుకుటుంబాలు వైయస్సార్ సీపీ లో చేరిక

అనంతపురం బ్యూరో అక్టోబర్19 ప్రజా వాణి రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే ఓటమి భయంతో కూటమి నేతలు ఎక్కడ చూసినా వైయస్సార్ సీపీ అభ్యర్థులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సోమవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రి తో పాటు 27,29 డివిజన్ లకు చెందిన పలు కుటుంబాలు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ ల సమక్షంలో వైయస్సార్ సీపీ లోకి చేరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంతతకు నిలయమైన అనంతపురం లో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు ఎక్కువైపోయాయన్నారు. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని సామాన్యుల ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదల ఇల్లు, స్థలాలను లాక్కుంటున్నా పోలీస్ వ్యవస్థ ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వాపోయాడు. పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యంను ఎమ్మెల్యే అనుచరులు బ్లాక్ మార్కెట్ లో,అమ్ముకుంటుంన్నారన్నారు. కూటమి ప్రజాప్రతినిధులు తీరుకు అనంతపురం నగర ప్రజలు విసిగిపోయారని, నగరంలోని ప్రతి డివిజన్లోనూ వైయస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తో పాటు 62 డివిజన్ లలో పోటీ చేస్తున్న వైయస్సార్ సీపీ కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు వున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ సంక్షేమం అందిస్తామంటూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమం పథకాలను అమలు చేయకపోగా నిత్యవసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోతున్నా ప్రభుత్వం నుండి సహాయక చర్యలు శూన్యమని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామంజీనేయులు, నాయకులు చిరంజీవి, గుజ్జల నారాయణ, సంపంగి రవి కుమార్, సర్దార్, తిరుపాలు, శశిధర్ రెడ్డి,విజయ్, మధు,శ్రీరాములు,హుస్సేన్,సాకే రామంజి నేయులు,నాగరాజు,ప్రభాకర్,దివాంజీ రావు, శివ శంకర, నారాయణ స్వామి,వెంకీ,ఆధామ్ తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళదాం..

- బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- గత వైసీపీ ప్రభుత్వంలో నగరంలో చేసిన అభివృద్ధి అందరికీ తెలిసిందే..
- కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం..
- నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

అనంతపురం బ్యూరో అక్టోబర్ 19 మన ప్రజా వాణి అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైయసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ రమేష్ గౌడ్, నగర అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. నగరంలోని సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలు వైసీపీకి పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీ బిడ్డగా ప్రజల ముందుకు : తాను బీసీ బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నానని, మీ ఆశీర్వాదం, విశ్వాసం తనకు అత్యంత ముఖ్యమని రమేష్ గౌడ్ అన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై నిర్ణయించిన నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపి, మేయర్‌గా ఎన్నికైతే అందరి కోసం పనిచేస్తానని ప్రకటించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు :లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే నగర అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని 62 డివిజన్లలో వైసీపీ విజయం సాధించడమే తమ లక్ష్యమని, దీని ద్వారా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అభివృద్ధిని గుర్తుచేస్తూ : గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసిందేనని రమేష్ గౌడ్ అన్నారు. ఆ అనుభవంతోనే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే నగరానికి మరింత సమగ్రమైన అభివృద్ధి అందుతుందని ఆయన విశ్వసిస్తున్నారు. పలువురి మద్దతు :లి రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి మద్దతుగా పలువురు నేతలు, కార్యకర్తలు ముందుకు వచ్చారు. అలాగే విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కూడా ఆయన విజయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. మేయర్ స్థానానికి ఈసారి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నిక జరుగుతుండగా, వైసీపీ తరపున బీసీ రమేష్ గౌడ్ పోటీ చేస్తున్నారు. అనంతపురం నగర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్ భారతీయ జనతా పార్టీ నేత డాక్టర్ విక్రమ్‌ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆత్మీయ చర్చలు జరిగాయి. ఈ భేటీలో అనంతపురం నగరాభివృద్ధి, ప్రజల సమస్యలు, పరిపాలనా అవసరాలపై విస్తృతంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి డాక్టర్ విక్రమ్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర సమస్యలను పరిష్కరించడానికి ప్రజల సహకారం అవసరమని రమేష్ గౌడ్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ప్రజలకు అండగా నిలిచి, నగరాభివృద్ధికి కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. రమేష్ గౌడ్‌కు ఎర్రిస్వామి రెడ్డి ఆత్మీయ సందడి..అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ పీఠానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్లూరు (బీసీ) రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఆలూరు ఎర్రి స్వామి రెడ్డిని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో నీటి సమస్యలు, రోడ్ల నాణ్యత, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, యువత, మహిళల సంక్షేమం వంటి ప్రజా సమస్యలపై రమేష్ గౌడ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. మేయర్‌గా ఎన్నికైతే అనంతపురం నగరాన్ని అందమైన, పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎర్రిస్వామి రెడ్డి రమేష్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని స్వాగతించి, ప్రజల కోసం నిస్వార్థ సేవ చేయాలని సూచించారు. నగర ప్రజల అవసరాలను దగ్గరగా గమనించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆయన సలహా ఇచ్చారు.

మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు ఆదరణలిఅనంతపురం నగర పాలక సంస్థ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మేయర్ అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తామని, పార్టీ విజయం కోసం సమష్టిగా పనిచేస్తామని ప్రకటించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్‌కు లభించిన అవకాశం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం సాధించేలా అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించడం, నగరాభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన లక్ష్యమని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మేయర్ అభ్యర్థికి అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ప్రజలకు పార్టీ అభిప్రాయాలను విశ్వసనీయంగా చేర్చాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకత్వం ఆదేశాల మేరకు అందరూ ఐక్యంగా నిలిచి పనిచేస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, ప్రసన్నాయనపల్లి మాజీ సర్పంచ్ మహానంద రెడ్డి, ఇండియన్ డ్రైవింగ్ స్కూల్ బాబు, వారి మిత్రబృందాన్ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు.

మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. నగరాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారం, స్థానిక నాయకుల మద్దతు అవసరమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈనవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరికలినగరంలోని 27, 29 డివిజన్ల పరిధిలోని నవోదయ కాలనీకి చెందిన ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి నేతృత్వంలో మొత్తం 50 కుటుంబాలు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వారు పార్టీ కంచంలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి తోపాటు పార్టీ నేతలు పాల్గొని కొత్తగా చేరిన వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు వైసీపీ విధానాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి తోడ్పడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయరే అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్, పార్టీ నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు అందజేసి ఘనంగా స్వాగతించారు.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ పదవి అధికార పార్టీ కే దక్కుతుంది ?

- ప్రతిపక్ష అభ్యర్థి పై అదికార పార్టీ గెలుపుకు కొత్త సన్నాహాలు జరుగుతున్నాయి
- రెబల్ అభ్యర్థి దువ్వాడ శ్రీకాంత కుమార్తె ను చైర్మన్ గా నిలబెట్టడం పై అధికార పార్టీ అసలు పట్టించుకోవడమే లేదని ప్రచారము ఉంది?..
- సుదీర్ఘ రాజకీయ అనుభవము ఉ న్న వజ్జ బాబురావు భార్య గంగాభవాని ను కూటమి అభ్యర్థిగా నిలబెట్టడం వల్ల గెలుపు తధ్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పలాస ప్రజావాణి ప్రతినిధి ఎంతో పేరున్న పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లో ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి మున్సిపాలిటీ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వజ్జ బాబురావు గెలుపొందారు. వజ్జ గెలుపుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత స్వర్గీయ ఆర్థిక మంత్రి కొణిజేటి రోశయ్య పలాస లో ఆనాడు ప్రచారము చేశారు దీంతో వజ్జ బాబురావు గెలిచారు. అనంతరము తెలుగుదేశము నుంచి కోత పూర్ణచంద్రరావు గెలిచారు. స్వర్గీయ అప్పయ్య దొర మద్దతు తో తొలిసారిగా వైశ్యులు గా కోట్నీ దుర్గా ప్రసాద్ చైర్మన్ పదవి దక్కింది. అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నుంచి బల్ల గిరి బాబు చైర్మన్గా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి కొత పూర్ణ చంద్రరావు గెలిచారు. నాలుగు సార్లు పలాస మున్సిపాలిటీ లో జరిగిన ఎన్నికల్లో రెండు సార్లు కాంగ్రెస్, వైసిపి పార్టీ కు చెందిన వారు మున్సిపాలిటీ చైర్మన్లు ఎన్నిక అయ్యరు.

ప్రస్తుతం జరుగుతున్న పలాస మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మున్సిపాలిటీ చైర్మన్ గెలుపు కోసము ఐక్యమంగా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుము జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల కు సంబంధించి 36 వార్డుల్లో అధికార పార్టీ గెలుపుకు అన్ని రకాలు గా సన్నాహాలు జరుగుతున్నాయి అని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పలాస మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ పదవి కోసం అదికార పార్టీ నుంచి రెబల్ అభ్యర్థిగా దువ్వాడ శ్రీకాంత కుమార్తె ను చైర్మన్ పదవి కోసం పోటీ కు నిలబెట్టారు. అయితే దువ్వాడ శ్రీకాంత కుమార్తె పోటీ చేయడాన్ని అధికార పార్టీ అసలు పట్టించుకోవడమే లేదని ప్రచారము ఉంది. అధికారం అటు రాజాజీయ అనుభవము ఉన్న వజ్జ బాబురావు గెలుపు తప్పదని ఇక్కడ చర్చ జరుగుతుంది

పలాస మున్సిపాలిటీ లో సుదీర్ఘ రాజకీయ అనుభవము ఉన్న వజ్జ బాబురావు భార్య గంగాభవాని గెలుపు తధ్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పలాస మున్సిపాలిటీ లో మొదటి చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చరిత్ర వజ్జ బాబురావు కు ఉంది. అలాగే మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ పై టెక్కలిలో ఆనాటి నందమూరి తారక రామారావు గారి పై కాంగ్రెస్ పార్టీ నుంచి వజ్జ బాబురావు పోటీ చేసిన రాజకీయ చరిత్ర ఉంది అని లెక్కలు చెబుతున్నాయి..

ప్రస్తుతం తెలుగు దేశము పార్టీ అధిష్టానం మేరకు ఆంధ్రా ప్రదేశ్ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కించుకొని కూటమి సర్కారు లో మంచి పేరు తెచ్చుకున్న వజ్జ బాబురావు కు అధిష్టానం గుర్తించి పలాస మున్సిపాలిటీ చైర్మన్ పదవికి ఇచ్చారు.

ఇన్ని రాజకీయ మంచి లక్షణాలు ఉన్న వజ్జ బాబురావు భార్య గంగాభవాని ను కూటమి సర్కారు అవకాశము ఇచ్చారని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ పదవికి దక్కించుకునేందుకు వీలుగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అష్ట కష్టాలు పడుతున్నారని ఇక్కడ చర్చ జరుగుతుంది..

కాశీబుగ్గ పోలీస్ అధికారుల ఆదేశాలు మేరకు ముందుస్తు చర్యలు

పలాస ప్రజావాణి ప్రతినిధి పలాస మున్సిపాలిటీ లోని ఎన్నికలకు సంబంధించి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాశీబుగ్గ మూడు రోడ్లు నుంచి పలాస జీడి పిక్క బొమ్మవరకు పోలీస్ ఊరేగింపులు జరిగాయి. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎవరు ఏలాంటి ఆంజనేయ సంఘటనలు జరగ కుండా ఉండేందుకు పోలీస్ అధికారులు శాంతి భద్రత కోసం చర్యలు తీసుకున్నారం

రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమన్వయ సమావేశం

- నేడు ఉదయం 10.30 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం

తవణంపల్లి, అక్టోబర్ 19 ప్రజావాణి: మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో రిటర్నింగ్ అధికారి వెంకటరమణ సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు తవణంపల్లి ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు అక్టోబర్ 20 న మంగళవారం ఉదయం 10.30 గంటలకు తవణంపల్లి ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలని ఆయన సూచించారు. అనంతరం ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల మధ్య సమన్వయం, అవసరమైన అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు నిర్ణీత సమయానికి సమావేశానికి హాజరై సహకరించాలని ఎంపీడీవో కోరారు.

చినబాబు రెడ్ బుక్ అనడం చంద్రబాబుఅమలు చేయడం..

- బెదిరింపులు... దాడులు... హత్యాయత్నాలు...
- వైసిపి రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి ఆరే శ్యామల

అనంత పురం బ్యూరో అక్టోబర్ 19 ప్రజా వాణి చిన బాబు రెడ్ బుక్ అనడం చంద్రబాబు దాన్ని వెంటనే అమలు చేయడం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దౌర్జన్యాలు దాడులు పెరిగిపోయాయని హింసకు ప్రాధాన్యత ఇస్తున్నారని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆరే శ్యామల మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడంలేదని రెడ్ బుక్ రాజ్యాంగం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా వైసిపి అభ్యర్థులపై టిడిపి వారు దాడులు చేస్తున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు పై అక్రమ కేసులు పెడుతున్నారని ఆమె కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎంపీ మిథున్ రెడ్డి పై దాడులు చేయడం జరిగిందన్నారు. ఆఖరికి పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టడం జరిగిందన్నారు అసలు మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా? అని ప్రశ్నించారు. పోటీ చేస్తే ఓడిపోతాం అని దాడులకు దిగితే ఈ మాత్రం దానికి ఎలక్షన్స్ పెట్టడం ఎందుకు అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో గెలవాల్సింది ప్రజల తీర్పు దాడులు కాదు. ఫ్యాక్షనిజాన్ని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు. భవిష్యత్తులో వైసిపి అధికారం లోకి వచ్చిన వెంటనే వైసిపి వారిపై దాడులు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్నీ తిరిగి ఇచ్చేస్తాం అని కూటమి ప్రభుత్వాన్నివైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి- ఆరె . శ్యామల హెచ్చరించారు.

చిలుకూరు ప్రెస్ క్లబ్ లో నమస్తే తెలంగాణ రిపోర్టర్ లక్ష్మణ్ చేరిక

చిలుకూరు, అక్టోబర్ 19 (ప్రజావాణి):ధ చిలుకూరు ప్రెస్ క్లబ్‌లో నమస్తే తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ లక్ష్మణ్ చేరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మీరాసాహెబ్ (ప్రజావాణి), ఉపాధ్యక్షుడు నూకపంగు వీరబాబు (నినాదం) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు లక్ష్మణ్‌కు స్వాగతం పలికారు. మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్న కృషి పట్ల సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టుల ఐక్యతతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి వంశీకృష్ణ (జనంసాక్షి), గౌరవ సలహాదారు గవిని ఆంజనేయులు (మన దీపం), మహమ్మద్ ఐనుద్దీన్ (జనం న్యూస్), వేముల వెంకటేష్(ఎన్24) తదితరులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై పడిన ప్రాణం.. ఆ కన్నీటి కుటుంబానికి 'కానా' కొండంత అండ!

- గీత కార్మికుడు ఊటుకూరి శ్రీనివాస్ కుటుంబానికి ?20,000 ఆర్థిక సాయం.
- సముద్రాలు దాటిన మానవత్వం.. కదిలివచ్చిన కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కన.
- కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధితులకు నగదు అందజేత!

కేసముద్రం, అక్టోబర్ 19, ప్రజావాణి. ఆ ఇల్లు నిన్నటివరకు ఒక పచ్చని సంసారం.. ఆ కుటుంబానికి అతనే సర్వస్వం. వృత్తిధర్మంలో భాగంగా ప్రతిరోజూ లాగే ఆరోజు కూడా తాటిచెట్టు ఎక్కాడు. కానీ, విధి ఆడిన వింత నాటకంలో ప్రమాదవశాత్తు పైనుంచి కిందపడి ఆ గీత కార్మికుడు అక్కడికక్కడే అనంత లోకాలకు వెళ్లిపోయాడు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం సభ్యుడు ఊటుకూరి శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా వీధిన పడింది. దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరవుతున్న ఆ నిరుపేద కుటుంబానికి 'మేమున్నా' అంటూ సముద్రాలు దాటిన మానవత్వం అండగా నిలిచింది.

కదిలించిన గాథ.. తక్షణమే స్పందన!

శ్రీనివాస్ మరణంతో కట్టుబట్టలతో మిగిలిన ఆ కుటుంబ పరిస్థితిని కల్లుగీత కార్మిక సంఘం (కేజీ కేస్) ప్రతినిధులు అమెరికాలోని 'కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా' (కన) సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. సుదూర తీరాల్లో ఉన్నప్పటికీ, స్వగ్రామంలోని ఒక కార్మికుడి కుటుంబం పడుతున్న రోదన ఆ సంస్థ ప్రతినిధులను కదిలించింది. వెంటనే స్పందించిన 'కానా' ప్రతినిధులు నాతి శ్రీనివాస్, స్థానిక ప్రతినిధి నాతి గణేష్ గార్ల సహకారంతో తక్షణ సహాయంగా ?20,000 ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. సోమవారం కేసముద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ ?20,000 నగదును వారికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. విపత్కర పరిస్థితుల్లో ఒక గీత కార్మికుడి కుటుంబానికి ఇంత వేగంగా అండగా నిలిచిన కన సంస్థకు, నాతి శ్రీనివాస్, నాతి గణేష్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబం అధైర్యపడొద్దని, సంఘం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఉదారతకు కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎంవీ.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మరియు రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ లు అభినందనలు తెలియజేశారు. ఈ మానవతా కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని వెంకన్న, యమగాని వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ యాకన్న, కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు బబ్బూరు ఉప్పలయ్య, మోడం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు మేడి ఉప్పలయ్య, మేడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రాడం పెద్ద ఎంకన్న, కదిర సోమన్న, రడం నారాయణ, పెద్దగోని సురేందర్ తదితరులు హాజరై, శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

నామమాత్రంగా కొత్త ఓట్ల దరఖాస్తులు - ములుగులో 751 మాత్రమే

హైదరాబాద్: తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. 'సర్?'లో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటన చేసింది. అయితే ఇవన్నీ అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కావని తెలుస్తోంది. అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపారు. రాష్ట్రంలో 'సర్?' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే, వారిని తొలగించారని రాజకీయ పార్టీలు ఆరోపించాయి. ఏఎస్?డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అయితే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయనేది గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు అందాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్?డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే. ఏడాది ప్రారంభం నుంచి 10.45 లక్షల దరఖాస్తులుఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులు తిరస్కరించారు. మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారిని నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. సర్?లో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా 39,101 దరఖాస్తులు హైదరాబాద్‌లో అందగా, అత్యల్పంగా 751 దరఖాస్తులు ములుగులో అందాయి.

మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణ చేపట్టండి..

హైదరాబాద్ : మాక్స్‌బియన్ ఫార్మా కానీ, మైండ్‌వాల్ట్ కార్పొరేట్ స్కూల్స్ కానీ, మెడికవర్ ఆస్పత్రుల మీద వస్తున్న ఆరోపణలపై అక్కడున్న మీడియా వాళ్లు అడిగినపుడు రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్‌లో మొదలేమో తనను పెయిడ్ క్వశ్చన్స్ అడగకండి అన్నరు.. తర్వాతేమో ఒక్క ఆధారమన్నా చూపించండి అన్నరు. ఇవన్నీ అంశాలల్లో కూడా కొన్ని నెలల నుంచి ఆధారాలు బయటపెడుతూనే ఉన్నామని బీఆర్ ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. . ఎట్లా ఒక ఆస్పత్రిని రూ.13200కు అమ్మేస్తరు.. ఆ ఆస్పత్రిలో ఉన్న డైరెక్టర్లలో అల్లుడు మాక్స్‌బియన్ ఫార్మాలో ఉంటరు.. అమ్మాయి నిర్మాణాలు చేస్తున్న కార్పోరేట్ స్కూల్స్ అయిన మైండ్‌వాల్ట్స్‌లో ఉంటరు.. ఇవాళ ఇవన్నింటి మీద ప్రశ్నలు అడిగినప్పుడు రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదు.. ఎదురేమో రకరకాల దుష్ప్రచారం చేస్తరని మన్నె క్రిశాంక్ ఆరోపి ంచారు. వారికి, వారి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఛానళ్లు, పత్రికల్లో కేటీఆర్, కేసీఆర్‌మీద దుష్ప్రచారాలు చేయడం..వాళ్లు నేరుగా వచ్చి సమాధానాలు కూడా చెప్పడం,, కేటీఆర్, హరీశ్ రావు సమాధానాలు చెప్పడం, కేసీఆర్ లీగల్ గా ఎదుర్కోవడం, కమిషన్‌కు సమాధానాలు చెప్పడం.. అవును రేవంత్ రెడ్డి మీకు సంబంధం లేకపోతే విచారణ చేపట్టండి. సులభంగా అయిపోతది.. ఇవేమిట్లో కూడా మీ పాత్ర లేకపోతే సీబీఐ విచారణకు ఆదేశించండి అయిపోతది. ఆ సీబీఐ ముందు మేం పోయి డాక్యుమెంట్స్ పెడతం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో సీబీఐ రావాలంటే రేవంత్ రెడ్డి అనుమతి ఉండాలి. మరి రేవంత్ రెడ్డి ఇందులో ఏం లేదు ఒక్క ఆధారం కూడా లేదన్నప్పుడు .. మీరు అంత క్లీన్‌గా ఉన్నపుడు ఇక్కడ పెట్టిన ఈ అంశాల మీద సీబీఐ విచారణ పెట్టండి.. మేమే ఈ డాక్యుమెంట్స్ , డైరెక్టర్స్, షేర్ హోల్డర్స్ అన్నీ పెడతమన్నారు మన్నె క్రిశాంక్ .

హైదరాబాద్‌లో నకిలీ నంబర్ ప్లేట్లపై పోలీసుల ఉక్కుపాదం.. 100 మందిపై కేసులు

హైదరాబాద్, అక్టోబర్ 19: నకిలీ నంబర్ ప్లేట్ల వాహనాలపై నగర ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యే క తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా వాహనాలు సీజ్ చేశారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వాహనాలు వినియో గిస్తున్న 100 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. గత 8 నెలల్లో 88 ద్విచక్ర వాహనాలతోపాటు12 కార్లను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. నకిలీ, మార్చిన, అనధికారిక నంబర్ ప్లేట్లు చట్ట రీత్యా నిషేధమని నగర ప్రజలకు ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. హెచ్ఎస్ఆర్‌పీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద నంబర్ ప్లేట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారికి ట్రాఫిక్ పోలీసులు సూచించారు. నకిలీ నంబర్ ప్లేట్లను వినియోగించడం వల్ల వాహనాలు గుర్తించడం కష్టమవుతుందని పోలీసులు పేర్కొన్నారు. ఇది నేరాల దర్యాప్తు, ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సవాలుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక వాహనదారులు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేస్న?న్నారు. నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లనే అమర్చుకోవాలని సూచిస్తున్ను. రిజిస్ట్రేషన్ నంబరులో ఎలాంటి మార్పులు చేయవద్దని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి.. వాహనాలు సీజ్ చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు.. భారీగా ఎస్ఐల బదిలీ

హైదరాబాద్ :

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీ పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పాలనాపరమైన మార్పులు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సజ్జనార్ ఆదేశం

ఒకేచోట ఎక్కువకాలం పనిచేస్తున్న వారిని బదిలీ చేసినట్లు వెల్లడి హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది. బదిలీ అయిన అధికారులు తక్షణమే

తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

రేవంత్ అసమర్థతో హరిగోస పడుతున్నరైతాంగం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మహబూబ్ నగర్ : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్) శ్రేణులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు. ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చు తున్నారని విమర్శింఆచరు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్న ర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, ని వారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిం దని పేర్కొన్నారు. రైతులు అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందని వెల్లడించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం పాల్గొన్నారు.

తెల్ల 'బంగారం'.. జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్ రూ.9,200

జమ్మికుంట(కరీంనగర్): పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండ డంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి. సెప్టెంబరు23 నుంచి కొత్త పత్తి మార్కెట్‌కు రావడం ప్రారంభమైంది. తొలి రోజుల్లో క్వింటాల్‌కు రూ.8600 వరకు ధర పలకగా.. రోజులు గడుస్తున్న కొద్దీ పత్తి నాణ్యత పెరగడం, వ్యాపారుల మధ్య పోటీ నెలకొనడంతో ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ సీజన్‌లో మార్కెట్‌కు ఇప్పటివరకు 2,500 క్వింటాళ్ల పత్తి వ చ్చింది. మంగళవారం జమ్మికుంట వ్యవ సాయ మార్కెట్‌కు సుమారు 150 వాహ నాల్లో 690 క్వింటాళ్ల పత్తి రాగా, గరిష్ఠ ధర 9,200, మోడల్ ధర 8,900, కనిష్ట ధర ఎనిమిది వేల రూపాయలు లభించింది.

ఉపాధి కల్పనే ధ్యేయంగా అడుగులు - 5,341 సంస్థల స్థాపనకు ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగానే పారిశ్రామిక విస్తరణపై దృష్టిసారించింది. రాజధానిలోనే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలకు సైతం పరిశ్రమలు విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. గడిచిన 26 నెలల సమయంలోనే రాష్ట్రంలో 5,341 సూక్ష్మ మధ్య, భారీ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.38,341.93 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసింది. దీంతో తెలంగాణలో 1,31,083 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పెట్టుబడుల విస్తరణపై దృష్టిరా ష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులు మారుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువ పెట్టుబడులు అవసరమయ్యే రంగాల్లో కార్యకలాపాలు విస్తరించడం, పరిశ్రమల సంఖ్య కంటే వాటిలో పెట్టుబడుల విలువ అధికంగా ఉండేలా చూడటం వంటివి రాష్ట్ర పారిశ్రామిక రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంకేతంగా ప్రభుత్వం భావిస్తోంది. పెట్టుబడుల అభివృద్ధి విధానాలపై పరిశ్రమల శాఖ తాజాగా ప్రభుత్వానికి నివేదించింది.

జేఎన్‌టీయూలో అద్భుతం రివర్స్ బోర్లతో పెరుగుతున్న భూగర్భ జలాలు

హైదరాబాద్: సాధారణంగా హైదరాబాద్ నగరంలో ఎక్కడ చూసినా భూగర్భ జలాలు అడుగంటిపోతుంటాయి. వేసవి వచ్చిందంటే చాలు ట్యాంకర్ల కోసం ఎదురుచూపులు తప్పవు. కానీ జేఎన్‌టీయూ క్యాంపస్‌లో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ఎంత ఉన్నా భూగర్భ జలాలు మాత్రం సమృద్ధిగా ఉంటున్నాయి. ఇందుకు కారణం ఆ వర్సిటీ అనుసరిస్తున్న వినూత్న వర్షపు నీటి సంరక్షణ విధానమే. వర్షపు నీటి నిల్వకు రివర్స్? బోర్ల ఏర్పాటుప్రకృతి ప్రసాదించిన ప్రతి చుక్కనూ ఒడిసిపట్టి భూమిలోకి పంపాలనే ఉద్దేశంతో జేఎన్‌టీయూ జలవనరుల శాఖ ఈ బృహత్తర ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా క్యాంపస్ ప్రాంగణంలో వినూత్న రీతిలో రివర్స్ బోర్లను ఏర్పాటు చేశారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి ఏకంగా 11 ప్రాంతాల్లో 15 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు ఉండే భారీ నీటి తొట్టెలను నిర్మించారు. ఈ తొట్టెలలోకి చేరిన వర్షపు నీరు ఎలాంటి వృథా లేకుండా, కేవలం క్షణాల

వ్యవధిలో భూమి 200 అడుగుల లోతుకు వెళ్లేలా పకడ్బందీ సాంకేతిక ఏర్పాట్లు చేశారు. గురుత్వాకర్షణ శక్తి కారణంగా ఈ బావుల్లోకి ప్రవేశించిన నీరు వేగంగా భూమిలోకి ఇంకుతుంది. అలా రూ. 40 లక్షల వ్యయంతో మొత్తం 24 చోట్ల ఈ బోర్?వెల్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది సుమారు 8 కోట్ల లీటర్ల నీరు భూమిలోకిఈ అద్భుతమైన విధానం ద్వారా జేఎన్‌టీయూ క్యాంపస్‌లో ప్రతి సంవత్సరం సుమారు 8 కోట్ల లీటర్ల వర్షపు నీరు భూగర్భంలోకి చేరుతోంది. ఫలితంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో నీటి మట్టాలు పడిపోతున్నా, క్యాంపస్‌లో మాత్రం జలకళ తప్పకుండా ఉంది. ఇక్కడ వేసవిలో సైతం భూగర్భ జలమట్టం కేవలం 15 నుంచి 20 మీటర్ల లోతులోనే ఉంటోందని, శీతాకాలంలో ఇది 10 మీటర్ల కంటే తక్కువగా నమోదవుతోందని జలవనరుల శాఖ ప్రొఫెసర్ ఎం.వి.ఎస్. గిరిధర్ తెలిపారు. దీనివల్ల క్యాంపస్‌కు బయటి నుంచి తాగునీటి ట్యాంకర్లను తెప్పించుకోవాల్సిన అవసరమే లేకుండా పోయిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రకృతిని రక్షించుకుంటూ, నీటిని వృథా చేయకుండా జేఎన్‌టీయూ చూపుతున్న ఈ చొరవ హైదరాబాద్?లోని ప్రతీ ఒక్కరికీ, ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోంది.

రూ.256.75 కోట్ల పనుల బిల్లుల అప్‌లోడ్‌లో నిర్లక్ష్యం.. గోదావరి డెల్టా సీఈకి మెమో

అమరావతి, అక్టోబర్ 19: గోదావరి డెల్టా చీఫ్ ఇంజినీర్ (సీఈ) చినబాబుకు మెమో జారీ చేస్తూ ఏపీ ఇరిగేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాగు నీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు 2025లో మంజూరు చేసిన రూ.256.75 కోట్ల పనులకు సంబంధించిన బిల్లులను నేటికీ అప్‌లోడ్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఇరిగేషన్ శాఖ తీవ్రంగా స్పందించింది. నీటి సంఘాల ఓఅండ్ఎం పనులకు సంబంధించిన బిల్లులను రికార్డు చేసే పర్యవేక్షణలో అలసత్వం వహించినట్లు ఆ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో బిల్లలు అప్‌లోడ్‌లో జాప్యానికి గల కారణాలపై వివరణ ఇవ్వాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇరిగేషన్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) ఇచ్చిన ఆదేశాలు పాటించకుండా నిర్లక్ష్యం వహించినందుకు గోదావరి డెల్టా సీఈ చినబాబుకుకి ఈఎన్సీ మెమో జారీ చేసింది. ఎస్వీఎస్ఎన్ వర్మ

నారా లోకేశ్‌తో మిజోరం సీఎం భేటీ.. మున్సిపల్ ఎన్నికలపై విపక్షాలకు లోకేశ్ చురకలు

ఉండవల్లి: ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లాల్‌దుహోమాను శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. రాష్ట్రం లోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలు మూలల నుంచి అభ్యర్థులు ముందుకు రావడం ప్రజాస్వామ్యం వర్ధిల్లుతో ందన దానికి నిదర్శనమని అన్నారు. ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగా యని ఆరోపించే వారు ఒక విషయం గుర్తుంచుకోవాలని లోకేశ్ హితవు పలికారు. "ఎన్నికల్లో గెలుపు క్షేత్రస్థాం యిలో ఉంటుంది కానీ, పత్రికా సమావే శాల్లో కాదు. ప్రజలను ఎదుర్కోండి, ప్రజలే ఫలితాలను నిర్ణయి స్తారు" అని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం తెలిసిందే.

ఏపీలో ప్రాదేశిక పోరుకు మోగిన నగారా - ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి: ఏపీలో స్థానిక సమరంలో భాగంగా ప్రాదేశిక పోరుకు నగారా మోగింది. ఇవాళ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈనెల 21 నుంచి 23 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ మేరకు మండల కేంద్రాల్లో ఎంపీటీసీ స్థానాలకు, జడ్పీ కార్యాలయంలో జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈనెల 24న నామినేషన్ల పరిశీలన, 27న ఉపసంహరణకు అవకాశం ఉంది. నవంబర్ 3న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 5న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వెలువడనుంది. జడ్పీ డిప్యూటీ సీఈవోను ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమించనున్నారు. సరికొత్త సిస్టం తీసుకొచ్చి : రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మూస పద్ధతులకు స్వస్తి చెప్పి పూర్తిగా సాంకేతిక అంశాలను జోడించి ఎన్నికలను నిర్వహించనున్నారు. దీనికోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ 'ఎన్నికల మేనేజ్‌మెంట్ సిస్టం'(ఈఎంఎస్)ను తీసుకొచ్చింది. నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు ఈఎంఎస్‌లో లాగిన్, పాస్‌వర్డ్, ఓటీపీ కోసం సాఫ్ట్‌వేర్ అందిస్తారు. ఇందులో లాగిన్ అయితే ఓటరు జాబితా, మండలాల్లో ఎన్ని ఎంపీటీసీ స్థానాలున్నాయి? ఎన్నికల విధానం ఏంటి? వంటి అంశాలన్నీ ఉంటాయి. ఎన్నికల అధికారులకు ఏ స్థాయిలో ఏ సమాచారాన్ని పంపించాలి ఏ నమూనాలో పంపించాలి? అనేవి ఇందులో పొందుపరిచి ఉంటాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి విడత, 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత జరగనున్నాయి. తొలి విడతలో భాగంగా నవంబర్ 13న నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. నామినేషన్లకు నవంబర్ 17 వరకు గడువు విధించారు. ఉపసంహరణ గడువు నవంబరు 21 కాగా నవంబర్ 26న ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 16న రెండో విడత నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. నామినేషన్లకు నవంబర్ 20 వరకు గడువు విధించారు. ఉపసంహరణ గడువు నవంబరు 24 కాగా నవంబర్ 29న ఎన్నికలు నిర్వహించనున్నారు. మూడో విడత కోసం నవంబర్ 19న నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్లకు నవంబర్ 23 వరకు గడువు విధించారు. ఉపసంహరణ గడువు నవంబరు 27 కాగా డిసెంబర్? 2 ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుంది.

రాయచోటిలో 44 వార్డులు ఏకగ్రీవం.. చరిత్రాత్మక విజయమన్న మంత్రి మండిపల్లి

అమరావతి, అక్టోబర్ 19: రాయచోటి మున్సిపల్ ఎన్నికల్లో 44కు 44 వార్డులూ ఏకగ్రీవం అయ్యాయని.. ఇది చరిత్రాత్మక విజయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. (సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. రాయచోటిలో వైసీపీ ప్రజా దరణ కోల్పోయిందని.. పోటీ చేసేందుకు ఆ పార్టీ నాయ కులే ముందుకు రాలేదని తెలి పారు. రెండున్నరేళ్లుగా ప్రజలకు దూరంగా ఉండి.. ఇప్పుడు ఎన్నికల సమయంలో అభ్యర్థులను పోటీకి ప్రోత్సహించడం విడ్డూరమని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని అన్నారు. వైసీపీ పోటీ చేయని వార్డుల్లోనూ ప్రజలకు అండగా ఉంటామని చెప్పారు. రాయచోటి అభివృద్ధిపై వైసీపీ నేతలతో బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనలో రాయచోటిలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయన్నారు. పట్టణ తాగునీటి సమస్య పరిష్కారానికి వెలిగల్లు జలాశయం నుంచి రెండో పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో పార్కులు, ఇండోర్ స్టేడియం, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. మాదకద్రవ్యాల ఆరోపణ

ఏపీ హైకోర్టులో వైసీపీకి ఎదురుదెబ్బ.. పారామిలిటరీ బలగాల పిటిషన్ కొట్టివేత

అమరావతి, అక్టోబర్ 19: స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతల కోసం పారామిలిటరీ బలగాలను కేటాయించాలని వైసీపీ వేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. అంతకుముందు, స్థానిక ఎన్నికలకు పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించాలంటూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సింగిల్ జడ్జి.. ఆ పిటిషన్‌ను కొట్టివేశారు. పశ్చిమబెంగాల్‌లో పరిస్థితులు, ఏపీ పరిస్థితులను పోల్చిచూడలేమని.. పారామిలిటరీ బలగాల అవసరం లేదని ఏపీ ప్రభుత్వం వాదించింది. ఇదే విషయాన్ని హైకోర్టు కూడా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ డివిజనల్ బెంచ్‌లో వైసీపీ అప్పీల్ చేసింది. ఈ పిటిషన్‌పై వెకేషన్ బెంచ్ ఎదుట విచారణ జరిగింది. పారామిలిటరీ బలగాలు కావాలని కోరడంపై హైకోర్టులో వాదనలు జరిగాయి. వాదనల అనంతరం వైసీపీ వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది.

అహోబిలంలో అగ్నిప్రమాదం - 5 బొమ్మల దుకాణాలు, కూల్‌డ్రింక్స్ షాపు, 2 హోటళ్లు దగ్ధం

నంద్యాల జిల్లా: నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆరు దుకాణాలు పూర్తిగా బూడిదయ్యాయి. బాధితులు లబోదిబోమంటూ ఏడుస్తున్నారు. ఈ ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రధాన ఆలయ మార్గంలో ప్రమాదం: దిగువ అహోబిలం ప్రధాన ఆలయానికి ఎదురుగా ఉన్న బీగల ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అర్ధరాత్రి వేళ మంటలు వేగంగా వ్యాపించడంతో మూడు బొమ్మల దుకాణాలు, ఒక కూల్‌డ్రింక్స్ షాపు, రెండు హోటళ్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. లక్షల ఆస్తి నష్టం --లబోదిబోమంటున్న బాధితులు: ఈ ప్రమాదంలో సుమారు రూ.20 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు అంచనా వేస్తున్నారు. దసరా ఉత్సవాల వేళ వ్యాపారాల కోసం తెచ్చిపెట్టుకున్న సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతి కావడంతో వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీరుమున్నీరవుతున్నారు. సకాలంలో స్పందించడంతో తప్పిన పెను ప్రమాదం: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కొన్ని బొమ్మల దుకాణాలలో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వ్యాపించి, చివరికి ఒక కూల్?డ్రింక్స్? దుకాణం, రెండు బొమ్మల దుకాణాలు, రెండు హోటళ్లను పూర్తిగా దహించివేశాయి. అటుగా వెళుతున్న స్థానికులు, సమీపంలోని అవుట్‌పోస్ట్‌కు చెందిన పోలీసు సిబ్బంది మంటలను గమనించారు. వారు భోజనశాలల్లో ఒకదానిలో నిద్రిస్తున్న ఐదుగురిని అప్రమత్తం చేసి, గ్యాస్ సిలిండర్లను సురక్షిత ప్రాంతానికి తరలించగలిగారు, తద్వారా ఒక పెద్ద పెను ప్రమాదాన్ని నివారించారు. లేదంటే నష్టం మరింత తీవ్రంగా ఉండేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, పూర్తి నష్టం వివరాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఏపీకి భారీగా పెట్టుబడులు.. త్వరలో మూడు ప్రాంతాల్లో సదస్సులు

అమరావతి, అక్టోబరు 14: విశాఖపట్టణంలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు నవంబరులో జరగనుంది. ఈ సదస్సు సన్నాహకంగా ఏపీ వ్యాప్తంగా 5 ప్రాంతీయ సదస్సుల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే అక్టోబరు 7వ తేదీన విశాఖపట్నంలో, 12న కాకినాడలో రెండు సదస్సులు విజయవంతంగా పూర్తయ్యాయి. మిగిలిన 3 ప్రాంతీయ సదస్సులను అక్టోబరు 16వ తేదీన అమరావతిలో, అక్టోబరు 23వ తేదీన అనంతపురంలో, అక్టోబరు 26వ తేదీన తిరుపతిలో ఏపీ సర్కార్ నిర్వహించనుంది. ఈ మూడు సదస్సుల్లో మొత్తం 115 ఎంవోయూలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ సదస్సుల ద్వారా రాష్ట్రానికి రూ.79,628.04 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడులు రానున్నాయి. దీని ద్వారా సుమారు 1,8,038 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖ అధికారులు వెల్లడించారు. ప్రధాన రంగాలివే..పరిపాలన, రాజధాని అభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాలు, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఏరోస్పేస్-డిఫెన్స్, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం, టూరిజం, ఆతిథ్యరంగం, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి, సెమీకండక్టర్లు, ఆధునిక మెటీరియల్స్, స్పేస్, పాదరక్షల రంగంలో పెట్టుబడులు రాబోతున్నాయి. ఇప్పటికే ముగిసిన రెండు ప్రాంతీయ సదస్సుల్లో 46 అవగాహన ఒప్పందాలు నమోదు కాగా, వాటి వివరాలు, తదుపరి సదస్సుల్లో ఒప్పందాలు చేసుకోబోయే కంపెనీల తాత్కాలిక జాబితా, పెట్టుబడుల వివరాలను ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

అమలాపురంలో ఉద్రిక్తత.. చలాన్ల వివాదంతో టీడీపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట

కోనసీమ, అక్టోబర్ 19: అమలాపురం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్క్రుటినీ సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. చలాన్ల పెండింగ్ పేరుతో మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ నేతలపై వైసీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ?15వ వార్డు నామినేషన్ల పరిశీలనలో టీడీపీ-వైసీపీ నాయకుల మధ్య తీవ్ర గందరగోళం నెలకొంది. ?బైక్ చలాన్ రూ.1000 పెండింగ్ ఉందంటూ టీడీపీ అభ్యర్థి నామినేషన్‌ను రద్దు చేయాలని వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ?మున్సిపాలిటీకి రూ. 61 వేలు బకాయి ఉన్న వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్ నామినేషన్ రిజెక్ట్ చేయాలని టీడీపీ నేతలు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. అయితే మున్సిపాలిటీకి తప్ప బయటి చలాన్లతో సంబంధం లేదని మున్సిపల్ సిబ్బంది తేల్చిచెప్పారు. అయినప్పటికీ నామినేషన్ కేంద్రంలో ఒకరిపై ఒకరు కేకలు, అరుపులతో ఇరుపార్టీ నేతలు రెచ్చిపోయారు. ?టీడీపీ నాయకులపై వైసీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో మున్సిపల్ ఆఫీసులో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపుచేసేందుకు యత్నించారు.

టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా!

బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. భారత పురుషుల క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న అజిత్ అగార్కర్ స్థానంలో ఓజా వ్యవహరించనున్నారు. మరోవైపు, మాజీ స్పిన్నర్ రమేష్ పవార్‌కు కూడా సెలక్షన్ కమిటీలో చోటు దక్కింది. మరి ఓజా నేతృత్వంలోని కమిటీ టీమిండియా ఎంపికలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

పారా ఆసియా క్రీడల్లో భారత్ విజయకేతనం

రెండు స్వర్ణాలు.. ఒక రజతం కైవసం

షూటింగ్‌లో మోనా అగర్వాల్‌కు పసిడి..

అవనీ లేఖరాకు వెండి పతకం

లాంగ్‌జంప్‌లో నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శన

ఐచీ, అక్టోబర్ 19: పారా ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ దేశానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొస్తున్నారు. సోమవారం జరిగిన పోటీల్లో భారత క్రీడాకారులు రెండు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకాన్ని సాధించి విజయభేరి మోగించారు. మహిళల షూటింగ్‌లో మోనా అగర్వాల్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, అవనీ లేఖరా రజత పతకంతో మెరిశారు. మరోవైపు పురుషుల లాంగ్‌జంప్‌లో నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. **షూటింగ్‌లో భారత క్రీడాకారిణుల ఆధిపత్యం** మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్-1 విభాగంలో భారత షూటర్లు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఫైనల్ పోటీలో మోనా అగర్వాల్ 250 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. మరో భారత క్రీడాకారిణి అవనీ లేఖరా 249.6 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించారు. ఒకే విభాగంలో భారత క్రీడాకారిణులు తొలి రెండు స్థానాలను దక్కించుకోవడం విశేషంగా నిలిచింది. దక్షిణ కొరియాకు చెందిన లీ యున్రీ కాంస్య పతకాన్ని సాధించారు. మోనా అగర్వాల్ తన అసాధారణ ప్రతిభతో గత పారా ఆసియా క్రీడల రికార్డును అధిగమించడం విశేషం. గతంలో చైనాలోని హాంగ్‌జౌలో జరిగిన పారా ఆసియా క్రీడల్లో అవనీ లేఖరా నమోదు చేసిన స్కోరును అధిగమిస్తూ మోనా అగ్రస్థానంలో నిలిచారు. ఈ విజయంతో భారత షూటింగ్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో తన సామర్థ్యాన్ని మరోసారి చాటుకుంది. **లాంగ్‌జంప్‌లో నిషాద్ కుమార్‌కు పసిడి** అథ్లెటిక్స్ విభాగంలోనూ భారత్‌కు మరో స్వర్ణ పతకం లభించింది. పురుషుల టీ47 లాంగ్‌జంప్ పోటీలో రెండుసార్లు పారాలింపిక్స్ రజత పతక విజేత నిషాద్ కుమార్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాన్ని సాధించాడు. ఈ విభాగంలో తొలిసారిగా పోటీపడుతున్నప్పటికీ ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా తన సత్తాను చాటుకున్నాడు. తన అత్యుత్తమ ప్రదర్శనగా 7.11 మీటర్ల దూరం దూకి ప్రత్యర్థులను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను నిరూపించుకున్న నిషాద్ కుమార్, కొత్త విభాగంలోనూ పతకాన్ని సాధించడం భారత క్రీడారంగానికి గర్వకారణంగా నిలిచింది. విభిన్న క్రీడా విభాగాల్లో పోటీపడుతూ పతకాలు సాధిస్తున్న భారత పారా క్రీడాకారులు తమ పట్టుదల, కఠోర శ్రమతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. **భారత క్రీడాకారులకు అభినందనలు** వైకల్యాలను అధిగమించి ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొంటూ అత్యుత్తమ ప్రదర్శనలు చేయడం పారా క్రీడాకారుల అంకితభావానికి నిదర్శనం. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ లక్ష్య సాధన కోసం వారు చేస్తున్న కృషి ఎంతోమందికి స్ఫూర్తినిస్తోంది. షూటింగ్, అథ్లెటిక్స్ విభాగాల్లో భారత క్రీడాకారులు సాధించిన విజయాలు దేశ క్రీడాభిమానుల్లో ఆనందాన్ని నింపాయి. రానున్న పోటీల్లోనూ భారత క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించి దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

జింబాబ్వేపై భారత మహిళల ఘనవిజయం

• 2-0తో సిరీస్ కైవసం

రాయ్‌పూర్: జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత మహిళల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో షఫాలీ వర్మ 25 బంతుల్లో 55 పరుగులతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడగా, కెప్టెన్ స్మృతి మంధాన 25 బంతుల్లో 47 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో భారత్ కేవలం 8.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. చివరి టీ20లోనూ గెలిచి సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భారత జట్టు భావిస్తోంది.

విమానంలోనూ నిరాడంబరత చాటిన రాహుల్ ద్రవిడ్

- అభిమానిని ఆప్యాయంగా పలకరించి ఆటోగ్రాఫ్.. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన వీడియో

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తన నిరాడంబరతతో మరోసారి అభిమానుల మనసులు గెలుచుకున్నారు. క్రికెట్ మైదానంలో ప్రశాంతతకు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఆయన.. మైదానం బయట కూడా అదే హుందాతనాన్ని ప్రదర్శించారు. సాధారణ ప్రయాణికుడిలా విమానంలో ప్రయాణిస్తూ ఓ అభిమాని అడిగిన ఆటోగ్రాఫ్‌ను చిరునవ్వుతో అందించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. **విమానంలో ఊహించని ఆనందం** ముగ్గురు తోబుట్టువులు ఇండిగో విమానంలో ప్రయాణిస్తుండగా, అదే విమానంలో రాహుల్ ద్రవిడ్ ఉండటాన్ని గుర్తించారు. దీంతో వారు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వారిలో ఒకరు ధైర్యం చేసి ద్రవిడ్ వద్దకు వెళ్లి ఆటోగ్రాఫ్ కోరగా, ఆయన ఏమాత్రం అసహనం వ్యక్తం చేయకుండా సంతకం చేసి ఇచ్చారు. ఈ అరుదైన సందర్భాన్ని మరో వ్యక్తి తన కెమెరాలో చిత్రీకరించాడు. విమాన ప్రయాణంలో జరిగిన ఈ చిన్న సంఘటన అభిమానులకు మధుర జ్ఞాపకంగా మిగిలింది. **విమానాశ్రయ బస్సులోనూ అదే నిరాడంబరత** విమాన ప్రయాణం ముగిసిన తర్వాత విమానాశ్రయంలోని బస్సులో కూడా ద్రవిడ్‌ను ఆ అభిమానులు మరోసారి చూశారు. ఆ సందర్భాన్ని సైతం వీడియోగా చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ వీడియోను చూసిన క్రికెట్ అభిమానులు ద్రవిడ్ సాదాసీదా ప్రవర్తనను ప్రశంసిస్తున్నారు. ప్రముఖ క్రికెటర్ అయినప్పటికీ అభిమానుల పట్ల ఆయన చూపిన ఆదరణ అందరినీ ఆకట్టుకుంటోంది. **'ఇందిరానగర్ కా గూండా.. నిజ జీవితంలో చాలా మంచివారు'** ఈ వీడియోకు అభిమానులు పెట్టిన వ్యాఖ్య మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో ఓ ప్రకటనలో ద్రవిడ్ కోపంగా నటిస్తూ చెప్పిన 'ఇందిరానగర్ కా గూండా' అనే సంభాషణ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రాచు ర్యం పొందింది. సాధారణంగా ప్రశాంతంగా కనిపించే ద్రవిడ్ ఆ ప్రకటనలో భిన్నమైన పాత్రలో కనిపిం చడంతో ఆ సంభాషణ అభిమానులకు గుర్తుండి పోయింది. తాజాగా విమానంలో ఆయన అభిమానితో ఆప్యాయంగా వ్యవహరించిన వీడియోకు అదే విషయా న్ని ప్రస్తావిస్తూ వ్యాఖ్యను జోడించారు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న తర్వాత పెద్ద సంఖ్యలో వీక్షణలు వచ్చాయి. ద్రవిడ్ ఆటోగ్రాఫ్ ఇచ్చిన తీరు, అభిమానులతో మాట్లాడిన విధానం నెటిజన్లను ఆకట్టు కున్నాయి. మైదానంలోనే కాకుండా సాధారణ జీవిత ంలోనూ తన వ్యక్తిత్వంతో అభిమానుల ప్రేమను పొం దుతున్న రాహుల్ ద్రవిడ్ మరోసారి వార్తల్లో నిలిచారు.

భువీ రాకతో బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలి

- మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 19: భారత క్రికెట్ జట్టు పేస్ బౌలింగ్ విభాగంపై మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశారు. సీనియర్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ జట్టులోకి తిరిగి రావడంతో జస్‌ప్రీత్ బుమ్రాపై పనిభారాన్ని తగ్గించాలని సూచించారు. వచ్చే ఏడాది జరగనున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని బుమ్రాను మూడు ఫార్మాట్లలోనూ నిరంతరం ఆడించకూడదని అభిప్రాయపడ్డారు. **భువీ అనుభవం జట్టుకు బలం** సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి తిరిగి వచ్చిన భువనేశ్వర్ కుమార్ అనుభవం జట్టుకు ఎంతో ఉపయోగపడుతుందని రవిశాస్త్రి పేర్కొన్నారు. ఐపీఎల్‌లో అతడు చూపిన ప్రదర్శన, బంతిని స్వింగ్ చేయగల సామర్థ్యం న్యూజిలాండ్ పరిస్థితులకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌తో పాటు టెస్టుల్లోనూ అతడికి అవకాశాలు కల్పించాలని సూచించారు. **బుమ్రా పనిభారంపై దృష్టి** బుమ్రా గాయాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రవిశాస్త్రి అన్నారు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యమిస్తూ, వన్డేలు, టీ20ల్లో అవసరాన్ని బట్టి మాత్రమే ఆడించాలని సూచించారు. న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌లో బుమ్రా సేవలు కీలకమని పేర్కొన్నారు. **ప్రపంచకప్ సన్నాహకాలకు కీలకం** న్యూజిలాండ్ పర్యటన భారత జట్టుకు ఎంతో ముఖ్యమైనదని రవిశాస్త్రి అభిప్రాయపడ్డారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌తో పాటు 2027 వన్డే ప్రపంచకప్ సన్నాహకాలకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని తెలిపారు. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా పిచ్‌ల పరిస్థితుల్లో కొన్ని పోలికలు ఉండే అవకాశం ఉందని, అందువల్ల ఈ పర్యటనలో ఆటగాళ్ల ప్రదర్శన భవిష్యత్ ప్రణాళికలకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఘనంగా ముగిసిన గుర్రపు స్వారీ పోటీలు

• రాష్ట్ర స్థాయి అశ్వక్రీడల్లో యువ క్రీడాకారుల ప్రతిభాపాటవాలు

హైదరాబాద్, అక్టోబర్ 19: హైదరాబాద్‌లోని గండిపేట హైదరాబాద్ పోలో అండ్ రైడింగ్ క్లబ్ వేదికగా నిర్వహించిన రెండో తెలంగాణ రాష్ట్ర స్థాయి గుర్రపు స్వారీ పోటీలు ఘనంగా ముగిశాయి. అక్టోబర్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో వివిధ వయో విభాగాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ అశ్వక్రీడల సంఘం సహకారంతో నిర్వహించిన ఈ పోటీల్లో గుర్రపు స్వారీ, గుర్రాలతో అడ్డంకులను అధిగమించే పోటీలు సహా పలు విభాగాల్లో క్రీడాకారులు పోటీపడ్డారు. **విభిన్న విభాగాల్లో పోటీలు** పోటీల్లో భాగంగా డ్రెస్సాజ్, షో జంపింగ్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పిల్లలు, జూనియర్లు, యువ క్రీడాకారులు, ఓపెన్ విభాగాల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ముఖ్యంగా తక్కువ ఎత్తులోని అడ్డంకులను దాటే పోటీలను ప్రారంభస్థాయి క్రీడాకారులకు అందుబాటులో ఉంచడంతో కొత్తగా ఈ క్రీడలోకి అడుగుపెట్టిన వారికి తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించింది. **యువ అశ్వక్రీడాకారుల సత్తా** పోటీల్లో భాగంగా నిర్వహించిన డ్రెస్సాజ్ విభాగంలో సిద్ధార్థ్ దత్తా, గౌతమ్ సంజయ్ సుజనాని తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. పిల్లల విభాగంలో సిద్ధార్థ్ దత్తా విజేతగా నిలవగా, జూనియర్ విభాగంలో గౌతమ్ సంజయ్ సుజనాని అగ్రస్థానాన్ని సాధించారు. షో జంపింగ్ విభాగంలోనూ పలువురు క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. అబ్దుల్ మానన్ ఓపెన్ విభాగంలో విజయం సాధించగా, ఇతర విభాగాల్లోనూ యువ క్రీడాకారులు పతకాలు, బహుమతులు దక్కించుకున్నారు. **జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన క్రీడాకారులు** రాష్ట్ర స్థాయి పోటీలకు ముందు అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఇదే వేదికపై నిర్వహించిన జాతీయ అర్హత పోటీల్లో 18 మంది క్రీడాకారులు జూనియర్ జాతీయ అశ్వక్రీడల పోటీలకు అర్హత సాధించారు. రెండు రోజుల పాటు జరిగిన ఆ పోటీల్లో మొత్తం 58 ప్రదర్శనలు నమోదయ్యాయి. డ్రెస్సాజ్ విభాగంలో అనెట్ సలోమీ కాస్టిలినో 71.61 శాతం స్కోరుతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. తెలంగాణలో అశ్వక్రీడలను ప్రోత్సహించడం, యువ క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఇటువంటి పోటీలు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

వారసుడి సినిమాలో సింహం ఓ మెరుపులా!

యంగ్ డైరెక్టర్ మల్లిడి వశిష్ట దర్శకత్వంలో నందమూరి వారసుడు మోక్షజ్ఞ టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. ఎంతో మంది దర్శకుల పేర్లు పరిశీలనలోకి వచ్చినా? చివరికి -బింబిసార- ఫేం వశిష్ట వైపు నందమూరి బాలకృష్ణ మొగ్గు చూపారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌పై నందమూరి అభిమానుల్లో.. సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మోక్షజ్ఞ తొలి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు వశిష్ట ప్రత్యేక కసరత్తులు చేస్తున్నారు. కథా చర్చల దగ్గరి నుంచి ప్రతీ విషయంలోనూ బాలయ్య స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అయితే మోక్షజ్ఞ లాంచ్ పర్ఫెక్ట్‌గా ఉండాలనే ఉద్దేశంతో సినిమాలో బాలకృష్ణ గెస్ట్ అప్పీయరెన్స్ ఇవ్వబోతున్నారనే వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ గెస్ట్ రోల్ కేవలం సినిమాకు ఒక పవర్ ప్యాక్డ్ టేకాఫ్ లాగా మాత్రమే ఉంటుందని తెలుస్తోంది. 100 సార్లు అడిగితే గానీ.. సాధారణంగా స్టార్ హీరో వారసుడి లాంచ్ సినిమాలో కనిపిస్తే ఆ క్రేజ్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. అయితే స్క్రీన్ మీద బాలకృష్ణే ఎక్కువ సేపు కనిపిస్తే? అది డెబ్యూ హీరో అయిన మోక్షజ్ఞకు మైనస్‌గా మారుతుందనే జాగ్రత్తను వశిష్ట ముందుగానే ప్లాన్ చేసినట్లు సమాచారం. సీనియర్ హీరో స్థాయికి తగినట్లుగా సినిమా మొత్తం ఉంటే? కొత్త హీరో ఎలివేషన్ తగ్గే ప్రమాదం ఉందని భావించిన దర్శకుడు బాలయ్య పాత్రను కేవలం ఒక మెరుపులా.. సరిగ్గా ఇంట్రడక్షన్ కీలకమైన టేకాఫ్ సన్నివేశాలకే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారట. ఈ గెస్ట్ రోల్ ద్వారా సినిమాకు కావాల్సినంత హైప్ రావడం ఖాయమని.. అదే సమయంలో మోక్షజ్ఞకు పూర్తి స్థాయి హీరోగా ప్రతిభను ప్రదర్శించడానికి తగినంత స్పేస్ దొరుకుతుందని తెలుస్తోంది. నందమూరి అభిమానుల అంచనాలను నిలబెడుతూనే మోక్షజ్ఞ సోలో హీరోగా టాలెంట్‌ను నిరూపించుకోవడానికి ఈ ప్లానింగ్ ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారుట. నందమూరి నట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మోక్షజ్ఞ మీద ఉండటంతో ఆయన మేకోవర్, డ్యాన్సులు, యాక్షన్ సీక్వెన్స్‌ల విషయంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు తెలుస్తోంది. సినిమా ప్రారంభం నుండి ఎంతో పకడ్బందీగా స్క్రిప్ట్ వర్క్ జరుపుకున్న ప్రాజెక్ట్ పై అంచనాలు అంతకంతకు పెరుగుతున్నాయి. బాలయ్య ఇచ్చే ఆ చిన్న మెరుపు సినిమాకు బిగ్గెస్ట్ ఓపెనింగ్స్‌ను తెచ్చిపెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని..ఆ తర్వాత సినిమాను పూర్తిగా మోక్షజ్ఞ తన భుజాలపై మోస్తారని తెలుస్తోంది.

నాలుగు రోజుల్లోనే రూ.400 కోట్ల క్లబ్‌లోకి రజనీ..

ఓవర్సీస్‌లో 'ధురంధర్ 2' రికార్డు బద్దలు!

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.424.25 కోట్ల వసూళ్లు సాధించింది. దీంతో రూ.400 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. మరోవైపు 2026లో భారతీయ సినిమాల్లో ఓవర్సీస్ తొలి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ క్రమంలో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్ 2'ను వెనక్కి నెట్టింది.

ఆదివారం ఒక్కరోజే 'జైలర్ 2' భారత్‌లో రూ.55.85 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. శనివారం వచ్చిన రూ.47.25 కోట్లతో పోలిస్తే ఆదివారం వసూళ్లు 18.2 శాతం పెరిగాయి. విడుదలైన తొలి రోజు రూ.59.70 కోట్లు రాబట్టిన ఈ చిత్రం.. రెండో రోజు రూ.37.10 కోట్లకు పరిమితమైంది. ఆ తర్వాత వారాంతంలో మళ్లీ పుంజుకుంది.ఇప్పటివరకు భారత్‌లో ఈ సినిమా నెట్ వసూళ్లు రూ.199.90 కోట్లకు చేరాయి. పన్నులతో కలిపిన దేశీయ వసూళ్లు రూ.234.25 కోట్లు కాగా.. విదేశాల్లో రూ.190 కోట్లు రాబట్టింది. దీంతో ప్రపంచవ్యాప్త వసూళ్లు రూ.424.25 కోట్లకు చేరినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి.విదేశీ మార్కెట్లో తొలి రోజు వసూళ్లలో 'జైలర్ 2' సుమారు రూ.57 కోట్లు సాధించింది. 'ధురంధర్ 2' తొలి రోజు రాబట్టిన రూ.52 కోట్లను అధిగమించింది. ఈ జాబితాలో రామ్‌చరణ్ నటించిన 'పెద్ది' రూ.28 కోట్లతో మూడో స్థానంలో ఉంది. విజయ్ 'జన నాయగన్' రూ.27.50 కోట్లు, మలయాళ చిత్రం 'దృశ్యం 3' రూ.25 కోట్లతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

ఆదివారం వసూళ్లలో తమిళ వెర్షన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ భాషలో రూ.39.95 కోట్ల నెట్ వసూళు వచ్చాయి. తెలుగు వెర్షన్ రూ.9.50 కోట్లు, హిందీ వెర్షన్ రూ.5.75 కోట్లు, కన్నడ వెర్షన్ రూ.65 లక్షలు రాబట్టాయి. అన్ని భాషల్లో కలిపి 15,473 ప్రదర్శనలకు సగటున 62 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. నాలుగు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన 'జైలర్ 2'కు ఇప్పుడు అసలు పరీక్ష మొదలుకానుంది. వారాంతపు జోరును వారం మధ్యలోనూ కొనసాగిస్తుందా? అనేది ఆసక్తికరంగా మారింది.



పండుగ కళ ఉట్టిపడేలా శ్రీలీల వైబ్స్ దసరా వైబ్స్

దసరా వైబ్స్ ఒక రోజు ముందే వచ్చేసాయి. శ్రీలీల తన తాజా ట్రెడిషనల్ లుక్‌తో దసరా వైబ్స్ ని క్రియేట్ చేసింది. సోషల్ మీడియాలో మరోసారి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. సంప్రదాయబద్ధమైన దుస్తులలో మెరిసిపోతూ.. పండుగ శోభను.. దసరా నవరాత్రుల కళను పర్ఫెక్ట్‌గా ప్రతి బింబించింది. నదిటిన బొట్టు.. క్లాసిక్ ఆభరణాలు.. రాజసం ఉట్టిపడే స్టైలింగ్‌తో డివైన్ బ్యూటీలా అలరించింది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే కామెంట్ సెక్షన్ అభిమానుల ప్రేమతో, హార్ట్ ఎమోజీలతో నిండిపోయింది. తోటి సినీ ప్రముఖులతో పాటు లక్షలాది మంది ఫ్యాన్స్ -అందాల దేవత-, -ఎథీరియల్ క్వీన్- అంటూ ప్రశంసలు కురిపించారు. నెటిజన్లు తన అందమైన నవ్వుకి, ఆకర్షణీయమైన చూపులకు ఫిదా అవుతూ కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. వెస్ట్రన్ వేర్ అయినా.. ట్రెడిషనల్ వేర్ అయినా తనదైన శైలిలో క్యారీ చేయడంలో శ్రీలీల దిట్ట. ఇండియన్ సినీ పరిశ్రమలో అత్యంత వర్సటైల్ ఫ్యాషన్ ఐకాన్లలో ఒకరిగా నిలిచిన ఈ భామ ఈ కొత్త ఫోటోషూట్‌లో ఎంతో సహజమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో అలరించింది. క్లాసిక్ డిజైన్స్, మోడర్న్ టచ్‌ను సమన్వయం చేస్తూ ఈ అవుట్‌ఫిట్ ట్రెండింగ్‌గా మారింది. ఈ పండుగ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే కాకుండా శ్రీలీలకున్న స్టార్ పవర్‌ను మరోసారి నిరూపించింది. తన గ్లామర్, ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో టాలీవుడ్ - సౌత్‌లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతున్న ఈ బ్యూటీ తన ప్రతి లుక్‌తోనూ...వరుస సినిమాలతోనూ ఫ్యాన్స్ అంచనాలను మరింత పెంచేస్తోంది.

స్టోరీ రివీల్ చేసిన విశ్వక్ సేన్!

సాధారణంగా ఒక సినిమా తెరకెక్కుతోంది అంటే కచ్చితంగా సినిమా అందరూ చూడాలి. అప్పుడే నిర్మాతకు డబ్బులు వస్తాయి.. అయితే కొంతమంది ఫ్యామిలీ ఆడియన్స్ ను టార్గెట్ గా చేసుకొని సినిమాలు చేస్తూ కోట్లు కొల్లగొడుతుంటే.. మరి కొంతమంది మాస్ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకొని సినిమాలు చేస్తూ సక్సెస్ అవుతున్నారు. అయితే ఇక్కడ తాను కూడా ఇందుకు అతీతం కాదు అని, తాను ప్రత్యేకించి జెన్జీ యువతను టార్గెట్ గా చేసుకొని సినిమా చేశాను అంటూ స్పష్టంగా వివరణ ఇచ్చారు విశ్వక్ సేన్ .. అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం ఫలక్నుమా దాస్ సినిమా తర్వాత అంతే కసితో కోపంతో తీస్తున్న చిత్రం కల్ట్ అని చెప్పిన విశ్వక్ సేన్.. అసలు ఈ సినిమా ఎవరిని టార్గెట్ గా చేసుకొని చేస్తున్నారు అనే విషయంపై కూడా క్లారిటీ ఇచ్చారు. అసలు విషయంలోకి వెళ్తే.. కథ, స్క్రీన్ ప్లే, డైరెక్టర్, నటుడిగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం కల్ట్. ఈ సినిమా ట్రైలర్ ను రీసెంట్ గా విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. "జెన్ జీ ను టార్గెట్ గా చేసుకొని తీసిన సినిమా కల్ట్. ఇది ప్రతి ఒక్కరి కోసం తీసిన సినిమా కాదు.. ఈ విషయం నాకు స్పష్టంగా తెలుసుప్రతి ఒక్కరిని క్యాటగరైజ్ చేసుకుని తీసిన సినిమా కాదు. నాకు క్లియర్ విజన్ ఉంది . నేను కచ్చితంగా యువతను, జెన్ జీ ను టార్గెట్ గా చేసుకొని ఈ కల్ట్ సినిమా తెరకెక్కిస్తున్నాను. ముఖ్యంగా ప్రాజెక్టు ఎక్స్, స్క్విడ్ గేమ్ కలిస్తే కల్ట్. ఈ రెండు నా ఫేవరెట్ చిత్రాలు.. ఈ రెండు చిత్రాలను కలిపి తీసిన సినిమానే కల్ట్. గోవాలో ఒక ఇన్సిడెంట్ జరిగినప్పుడు.. నేను చాలా బాధపడ్డాను.. అక్కడ ఇద్దరు తెలుగు వాళ్ళను కొట్టి చంపేశారు. ముఖ్యంగా ఆ అంశం నన్ను మరింతగా ఆలోచింపజేసింది. ఆ తర్వాత కూడా గోవాలో నాన్ లోకల్ వాళ్లను ఎలా ట్రీట్ చేస్తారో చాలామందికి తెలుసు. నేను ఈ క్యారెక్టర్ రాస్తున్నప్పుడు మధ్యలో నాకు ఈ సంఘటన మరింత కలిచి వేసింది.ఈ సినిమాలో నేనొక పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నాను. హైదరాబాదులో ఒక పోలీసు ఉంటాడు. మధ్యలో ఈ ఇన్సిడెంట్ వచ్చినప్పుడు ఆట మరో లెవెల్ కి వెళ్తుంది. ఈ డిఎస్పి సంకల్ప నాయక్ (విశ్వక్ సేన్) అనే వ్యక్తి హైదరాబాదు నుండి కావాలని గోవా కి పోస్టింగ్ తీసుకొని వెళ్తాడు. నాన్ లోకల్ ను ఎవరైనా కొడితే.. ఈ డిఎస్పి వాళ్ళని కొడుతూ ఉంటాడు. స్టెరాయిడ్స్ తీసుకున్న వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో అలా.. ఇదే ఈ సినిమా.. అంటూ స్టోరీ కూడా రివీల్ చేశారు విశ్వక్ సేన్. చాలా క్లియర్ గా యువత, జెన్ జీ కోసమే ఈ మూవీ చేశానని, ఆయన క్లారిటీ ఇవ్వడం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇకపోతే ఇంతకు ముందు విడుదల చేసిన టీజర్ లో స్టోరీ గురించి చెబితే.. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ లో చూపించిన రక్తపాతం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ముఖ్యంగా సెన్సార్ హద్దులను మీరుతూ ఆర్.రేటెడ్ మూవీగా టాలీవుడ్ లో తెరకెక్కుతోందంటూ చెబుతున్న ఈ సినిమా అసలు జెన్ జీను ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి.

తెలంగాణ కోడలిని అంటూ

నేషనల్ క్రష్ సగర్వంగా!

పాన్ ఇండియా లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న మరోసారి వినయంతో అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. ప్రస్తుతం వరుసగా సినిమాలతో బిజీగా ఉండే కథానాయికల్లో ఒకరిగా ఉన్నా? సాంప్రదాయాలకు, స్థానిక సంస్కృతికి రష్మిక ఇచ్చే గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకల్లో రష్మిక పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక తెలంగాణ మహిళలతో కలసి రష్మిక ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడటం అక్కడ ఉన్న వారందరినీ ఆశ్చర్యానికి.. ఆనందానికి గురిచేసింది. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సామాన్య మహిళలతో కలిసి పాటలు పాడుతూ అడుగులు వేస్తూ వేడుకలను జరుపుకున్నారు. దేశవ్యాప్తంగా క్రేజ్ ఉన్న ఒక స్టార్ హీరోయిన్ ఇలా వీధిలో అందరితో కలిసిపోవడం, స్థానిక పండుగలో పాలుపంచుకోవడం ఆమెలోని ఎంతో సింపుల్ స్వభావాన్ని ఆవిష్కరించింది. -నేను తెలంగాణ కోడలిని. తెలంగాణ ఇంటి ఆడపడుచునని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడుతున్నాను- అని సంతోషంగా ప్రకటించారు. ఇక్కడి ప్రజలు చూపించే ఆప్యాయత, ప్రేమ తనకు ఎంతో ప్రత్యేకమైనవని, ఈ నేలతో తనకున్న అనుబంధం మాటల్లో చెప్పలేనిదని భావోద్వేగంతో వెల్లడించారు. ఈ మాటలు విన్న తెలంగాణ ప్రజలు, అభిమానులు ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. సంస్కారవంతంగా ఉండటం చూసి విజయ్ దేవరకొండ నిజంగా ఎంతో లక్కీ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. విజయ్ దేవరకొండ కుటుంబంతో.. ఆయన మూలాలతో రష్మికకు ఉన్న అనుబంధం గురించి ఇండస్ట్రీలో ఎప్పటినుంచో ఆసక్తికరమైన చర్చలు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్మిక తెలంగాణ సంస్కృతిని తన సొంత సంస్కృతిగా భావించి ఇంత గౌరవంగా బతుకమ్మ ఆడటం వారి బంధానికి మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ప్రస్తుతం గ్లామర్ ప్రపంచంలో చాలామంది స్టార్లు తమ చుట్టూ ఒక ప్రత్యేకమైన సరిహద్దులను ఏర్పరచుకుని సామాన్యులకు దూరంగా ఉంటారు. కానీ రష్మిక మాత్రం తన వద్దకు వచ్చే అభిమానులతో, సామాన్య ప్రజలతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ ఉంటారు. పాన్ ఇండియా రేంజ్‌లో భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్నా? భారతీయ మూలాలను మర్చిపోకుండా ఇలా సాంప్రదాయ వేడుకలకు ప్రాధాన్యత ఇవ్వడం రష్మిక ప్రత్యేకతను చాటిచెబుతోంది. మొత్తానికి బతుకమ్మ పండుగ సందర్భంగా రష్మిక చూపించిన ఆప్యాయత, సింప్లిసిటీ తెలంగాణ మహిళల మనసులను దోచుకున్నాయి. తెలంగాణ సాంప్రదాయాన్ని ఇంత గొప్పగా గౌరవిస్తూ తెలంగాణ కోడలిని అని గర్వంగా ప్రకటించిన రష్మికకు స్థానిక ప్రజలు... అభిమానుల నుంచి మద్దతు లభిస్తోంది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net